జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం


## ఒలింపిక్స్ ఆతిథ్యానికి భారత్ సన్నద్ధం

### 2036 ఒలింపిక్స్ నిర్వహణపై ప్రధాని మోదీ

2026 ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు భారతదేశం పూర్తిగా సన్నద్ధమవుతోంది. ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం నాడు ఈ విషయాన్ని ప్రకటించారు. గత పదకొండున్నర ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం దేశంలో క్రీడా

మిగతా1 2లో..

## రేషన్‌కార్డుదారుల ఖాతాలో రూ.3000 నగదు జమ

### తమిళనాడు ప్రభుత్వం బంఫర్ ఆఫర్

పొంగల్ కానుకగా తమిళనాడు ప్రభుత్వం బంఫర్ ఆఫర్‌ను ప్రకటించింది. రేషన్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.3000 నగదు జమచేయనున్నట్లు వెల్లడించింది. ప్రభుత్వం ప్రకటించిన ఈ కానుకతో దాదాపు 2.22 కోట్ల మంది రేషన్‌కార్డు లబ్ధిదారులకు

మిగతా 2లో..


ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 5 జనవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 301 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:07 PM. దిన ఆనందాది యోగము : ధాత్రి యోగము, ఫలితము: కార్యజయం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## వెనిజులా అధ్యక్షురాలిగా డెల్సీ రోడ్రిగ్జ్

- పాలనా బాధ్యతలు నిర్వహించనున్న డెల్సీ
- లాటిన్ అమెరికా దేశాలకు కీలక విజ్ఞప్తి
- అమెరికా చట్టాన్ని ఉల్లంఘిస్తోందని వెల్లడి
- సంకెళ్లతో న్యూయార్క్‌కు మదురో తరలింపు



అమెరికా సైన్యం తమ దేశ రాజధాని కారకాస్‌లోకి గగనతలం ద్వారా ప్రవేశించి కొన్ని నిమిషాల వ్యవధిలో వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్యను బంధీలుగా తీసుకెళ్లారు. దాంతో దేశంలో తలెత్తిన రాజకీయ సంక్షభం సమయంలో వెనెజులా సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. వెనిజులాకి తాత్కాలిక అధ్యక్షురాలిగా డెల్సీ రోడ్రిగ్జ్‌ను నియమించాలని ఆదేశించింది. సుప్రీంకోర్టు రాజ్యాంగ విభాగం, దేశ ఉపాధ్యక్షురాలైన డెల్సీ రోడ్రిగ్జ్, మదురో లేని సమయంలో దేశానికి తాత్కాలిక అధ్యక్షురాలిగా సేవలు అందించాలని ఆదేశించింది. నికోలస్ మదురోను శనివారం (జనవరి 3) ఉదయం అమెరికా సైన్యం ఒక ఆపరేషన్‌లో భాగంగా కారకస్ లో అదుపులోకి తీసుకుంది.

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం, పరిపాలనా కొనసాంచడంతో పాటు దేశ సమగ్ర రక్షణకు హామీ ఇవ్వడానికి రోడ్రిగ్జ్ బొలివరియన్ రిపబ్లిక్ ఆఫ్ వెనెజులా అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరిస్తారు. అధ్యక్షుడి గైర్హాజరీలో దేశ పాలన నిర్వహణకు, ప్రభుత్వ కార్యకలాపాల కొనసాగింపు, దేశ సార్వభౌమాధికారాన్ని రక్షంచడానికి చట్టపరమైన విధివిధానాలు

మిగతా 12లో..



## ఏపీ అక్రమ ప్రాజెక్టులపై
# నిలదీయండి

- అన్ని ఆధారాలను సిద్ధం చేయండి
- వాదనలు గట్టిగా వినిపించాలి
- బనకచర్లను తక్షణమే నిలిపివేయాలి
- మార్గదర్శకాలకు విరుద్ధంగా ఏపీ డీపీఆర్‌లు
- సింఘ్వీతో భేటీలో సీఎం రేవంత్ రెడ్డి
- నేడు నల్లమల సాగర్‌పై సుప్రీంకోర్టులో విచారణ..
- కేంద్ర సంస్థలకు తెలంగాణ విన్నపం
- పర్యావరణ అనుమతులు ఇవ్వకూడదని వెల్లడి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 ఏళ్లు పూర్తయినా ఇంకా కృష్ణా, గోదావరి నదీ జలాల అంశంపై వివాదాలు పరిష్కారం కాలేదు. ఓవైపు కృష్ణా జలాలపై ఇటీవల వివాదం మళ్లీ మొదటికి రాగా, మరోవైపు గోదావరి జలాల అంశంపై సైతం తెలుగు రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతోంది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి నదిపై చేపట్టిన పోలవరం – నల్లమల సాగర్ అనుసంధాన ప్రాజెక్టును సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం న్యాయ పోరాటానికి సిద్ధమైంది. ఈ వివాదానికి సంబంధించిన విషయాలు ఇలా ఉన్నాయి.పోలవరం ప్రాజెక్టు విస్తరణ పనులను అడ్డుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్ నేడు విచారణకు రానున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముంబైలో సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీని కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సమర్థవంతమైన వాదనలు వినిపించాలని, ఏపీ

మిగతా 2లో..


### గజగజా వణుకుతున్న
# జనం

- ఏజెన్సీలో పెరిగిన చలి తీవ్రత
- క్రమంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు

తెలుగు రాష్ట్రాల్లో రాత్రిపూట చలి వణికిస్తోంది. ఇటీవల చాలా జిల్లాల్లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.. అయితే.. రెండు రోజుల నుంచి చలి తీవ్రత కొంత మేర తగ్గింది. జనవరి నెల ప్రారంభంలో సాధారణ శీతాకాలం ఉన్నా, సంక్రాంతికి మళ్లీ చలి పెరిగి, చివరి వారం నుంచి తగ్గుముఖం పడుతుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు.సాధారణంగా ఎండ ప్రభావం ఉండే మధ్యాహ్న సమయాల్లో కూడా ఉష్ణోగ్రతలు కేవలం 25-26 డిగ్రీలకే పరిమితం కావచ్చు. ఉదయం పూట దట్టమైన పొగమంచు కమ్మేయనుంది. దీనివల్ల రహదారులపై విజిబిలిటీ తగ్గి వాహనదారులకు ఇబ్బందులు కలగవచ్చు. ఆకాశం పూర్తిగా మబ్బులతో నిండి ఉంటుంది. దీనివల్ల సూర్యరశ్మి తక్కువగా ఉండి రోజంతా చలి వాతావరణం కొనసాగుతుందని బాలాజీ తెలిపారు. ఈ క్రమంలో ప్రజలు అలర్ట్‌గా ఉండాలని సూచించారు.

తెల్లవారుజామున, రాత్రి సమయాల్లో ప్రయాణించే వారు తప్పనిసరిగా ఉన్ని దుస్తులు ధరించాలి. శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు, చిన్న పిల్లలు, వృద్ధులు పొగమంచు సమయంలో బయటకు రాకపోవడమే మంచిది. పొగమంచు ఎక్కువగా ఉన్నప్పుడు వాహనదారులు ఫాగ్ లైట్లు వాడుతూ, తక్కువ వేగంతో ప్రయాణించాలి. ఇలాంటి జాగ్రత్తలు తీసుకుని చలి నుంచి సేఫ్‌గా ఉండండి. తెలంగాణ రాష్ట్రంలో క్రింది స్థాయి గాలులు ప్రధానముగా తూర్పు,

మిగతా 12లో..



నదీ జలాలు- కాంగ్రెస్ ద్రోహాలు అంశంపై తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి హరీశ్ రావు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మోసాలు, కాంగ్రెస్ పార్టీ ద్రోహం కళ్లకు కట్టినట్లు వివరించారు. వాళ్లు చేస్తున్న మోసాలను సాక్ష్యలతో సహా బయటపెట్టారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి తీరుపై మండిపడ్డారు. ఉత్తమ్ కట్టుకథలు, రేవంత్ పిట్ట కథలు చెప్పారని ఎద్దేవా చేశారు. ఆది నుంచి కేసీఆర్ చెబుతున్న మాటలు నేడు అక్షర సత్యం అని హరీశ్ రావు స్పష్టం చేశారు. రేవంత్ రెండేళ్లలోనే కృష్ణా ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి అప్పచెబుదామంటారని.. కృష్ణానదీ జలాల్లో అతి తక్కువ వినియోగం చేస్తారని తెలిపారు. ః గోదావరి బనకచర్ల ప్రాజెక్టుకు లోపాయికారి ఒప్పందం. తెలంగాణ ప్రాజెక్టులను కుట్రపూరితంగా నిర్లక్ష్యం చేస్తున్నారు. కాళేశ్వరంపై కక్షగట్టారు.. పాలమూరుపై పగబట్టారుః అని రేవంత్ రెడ్డి తీరుపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నదీ జలాలపై ఉత్తమ్
# కట్టుకథలు

- రేవంత్ పిట్ట కథలు చెబుతున్నారు
- మరో జలపోరాటానికి శ్రీకారం చుడుతాం
- ప్రజాక్షేత్రంలో సాక్ష్యలతో సహా ఎండగడతాం
- ప్రాజెక్టులపై తెలంగాణకు కాంగ్రెస్ అన్యాయం
- 11వ షెడ్యూల్‌లో చేర్చకుండా చేసింది
- గతంలో కాంగ్రెస్ అనేక చారిత్రక తప్పిదాలు
- వాటాపై కనీస అవగాహన లేని వారు మాటలా?
- పవర్ పాయింట్ ప్రజంటేషన్ లో హరీష్ రావు

తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహం వర్ణనాతీతమని సిద్దిపేట ఎమ్మెల్యే, రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. గతంలో తెలంగాణను ఆంధ్రాతో కలిపి సమస్యలకు బీజం వేసింది, ఉద్యమ సమయంలో విద్యార్థులను పొట్టనపెట్టుకుంది, చివరకు ఈ ప్రాంతానికి మేలు చేసే కీలక ప్రాజెక్టులను రద్దు చేసింది కాంగ్రెస్ పార్టీయేనని మండిపడ్డారు. రాష్ట్ర విభజన సమయంలో కూడా 11వ షెడ్యూల్‌లో పాలమూరు-రంగారెడ్డి, దిండి ఎత్తిపోతల పథకాలను చేర్చకుండా దక్షణ తెలంగాణ జిల్లాలకు తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. సోనియా గాంధీ తెలంగాణకు రక్షణలు కల్పించారన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటల్లో వాస్తవం లేదని, ప్రాజెక్టులను షెడ్యూల్‌లో పెట్టకపోవడమే రక్షణనా అని హరీష్ రావు ప్రశ్నించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల తెలంగాణకు నాడైనా, నేడైనా కాంగ్రెస్సే నెంబర్ వన్ విలన్ అని మరోసారి రుజువైందని హరీష్ రావు ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే కృష్ణా నదీ ప్రాజెక్టులను కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకి అప్పగించేందుకు సిద్ధపడుతున్నారని ఆరోపించారు. కృష్ణా జలాల

మిగతా 2లో..





## రేవంత్ రెడ్డి వ్యాఖ్యల్లో నిజం లేదు

- రాయలసీమ ఎత్తిపోతలపై పచ్చి అబద్ధాలు
- సిఎం వ్యాఖ్యలపై ఏపీ ప్రభుత్వం క్లారిటీ

తెలంగాణ శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు వేడెక్కాయి. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కౌంటర్ ఇస్తూ వివరణ ఇచ్చింది. రేవంత్ రెడ్డి ఒత్తిడి

మిగతా 2లో..

## ప్రపంచంలోనే అతిపెద్ద వరి ఉత్పత్తిదారుగా భారత్

### చైనాను దాటేసి వరల్డ్ నెంబర్ వన్‌గా ఇండియా

భారతదేశం వ్యవసాయంలో మరో చారిత్రాత్మక మైలురాయిని సాధించింది. జనవరి 4న భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద వరి ఉత్పత్తిదారుగా అవతరించిందని కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆదివారం ప్రకటించారు. ఈ విషయంలో భారతదేశం చైనాను అధిగమించింది. దేశం మొత్తం వరి ఉత్పత్తి 150.18 మిలియన్ టన్నులకు చేరుకోగా, చైనా ఉత్పత్తి 145.28 మిలియన్ టన్నులుగా

మిగతా 12లో..

## హరీష్ రావు గుంట నక్క..

### పార్టీని నాశనం చేస్తున్నారు హరీశ్ వల్లే ప్రాజెక్టులకు నష్టం కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు

ప్రాజెక్టులపై ప్రభుత్వ చిత్తశుద్ధి ఏది? కృష్ణా జలాల వంటి కీలక అంశంపై చర్చ జరుగుతున్నప్పుడు ప్రతిపక్షం అసెంబ్లీలో లేకపోవడం సరికాదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఆదివారం సూర్యాపేటలో విలేకర్లతో మాట్లాడిన ఆమె.. అటు కాంగ్రెస్ ప్రభుత్వంపైన, ఇటు బీఆర్ఎస్ పార్టీ నేత హరీశ్ రావుపై తీవ్ర విమర్శలు

మిగతా 12లో..

### డివైజ్‌లతో ఫోన్ ట్యాపింగ్ చేశానన్నది
# అవాస్తవం

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావు వాగ్మూలం
- ఫోన్ ట్యాపింగ్ కేసులో నవీన్ రావుపై ప్రశ్నల వర్షం
- 8 గంటల పాటు సుదీర్ఘంగా విచారించిన సిట్



తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు నిన్న రెండోసారి విచారించారు. ఈ సందర్భంగా సిట్ అధికారులు ఆయనను ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేశారు. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఉదయం నుంచి సాయంత్రం వరకు సిట్ అధికారులు ఆయనను ప్రశ్నించారు. గతంలో 2024 సెప్టెంబర్‌లో మూడు గంటల పాటు విచారించిన సిట్, ఈసారి దాదాపు ఎనిమిది గంటల పాటు నిరంతరంగా ప్రశ్నలు అడిగింది. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన వ్యక్తులతో నవీన్ రావుకు ఉన్న పరిచయాలు, సంబంధాలపైనే ప్రధానంగా విచారణ కొనసాగింది. విచారణ అనంతరం నవీన్ రావు మీడియాతో మాట్లాడుతూ.. గత విచారణలో అడిగిన ప్రశ్నలనే మళ్లీ అడిగారని, తాను అన్ని విధాలా విచారణకు సహకరించానని తెలిపారు. మళ్లీ విచారణకు రావాలని చెప్పలేదని, అయితే అవసరమైతే ఎప్పుడైనా విచారణకు రావడానికి సిద్ధమేనని ఆయన స్పష్టం చేశారు. డివైజ్‌ల ద్వారా ఫోన్ ట్యాపింగ్ చేశానన్న ఆరోపణలను ఆయన ఖండించారు. ఈ అంశంపై కూకట్‌పల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పందిస్తూ, ఎలాంటి ఆధారాలు లేకుండా విచారణలు జరుపుతున్నారని ఆరోపించారు. ఇది పూర్తిగా రాజకీయ కుట్రలో భాగమని, ఫోన్ ట్యాపింగ్, కార్ రేసు కేసుల పేరుతో బీఆర్ఎస్ పార్టీపై దాడి జరుగుతోందని ఆయన విమర్శించారు.

# సంపాదకీయం

## దొడ్డిదారిలో ఏపీ నీటి తరలింపు

గురువారం 2వ తేదీనుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కేవలం నీటి జలాలలపై మళల్ఈ పంచాయితీకి బిఆర్ఎస్ సిద్దం అవుతోంది. కృష్ణా,గోదావరి జలాల విషయంలో ఎపి ప్రభుత్వం, కేంద్రం అనుసరిస్తున్న తీరును ప్రధానంగా ప్రస్తావించడం ద్వారా రేవంత్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని నిర్ణయించుకున్నట్లు స్పష్టం అవుతోంది. రేవంత్ సర్కార్ కూడా నదీజలాల వాటా విషయంలో పదేళ్లుగా కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రానికి ద్రోహం చేసిందని నిలదీసేందుకు వ్యూహాలను సిద్దం చేసింది. మొత్తంగా మరోమారు అసెంబ్లీ వేదికగా నీటిమంటలు చూడబోతున్నాం. విభజన తరవాత రెండు రాష్ట్రాల్లో కలిసి పురోగించాలని అనుకున్నా..నీటి కయ్యాలతో రెండు రాష్ట్రాల మధ్య రాజకీయ నేతలు మంటలు పెట్టాలని చూస్తున్నారు. నదీ జలాలలను ఉపయోగించడంలో ఉమ్మడి ఎపిలో కాని, విడివడ్డాక కానీ పాలకులకు దూరదృష్టి లేకపోవడంతో రాజకీయాలు ముసురుకుంటున్నారు. వృధా జలాలలను కాపాడుకునే బదులు, ఇరు రాష్ట్రాల్లోనూ పాలకులు రాజకీయాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. పోలవరం పదేళ్లయినా పూర్తి కాలేదు. దీనిని ఇంకా సాగతీస్తున్నారు. జగన్ హయాంలో బటన్ నొక్కుడు, ప్యాలెల్‌లు కట్టడం, ఇసుక, మద్యం మాఫియాలతో గడిపారు. రాజధాని, పోలవరంలను పూర్తిగా విస్మరించారు. ఇప్పుడు చంద్రబాబు కూడా అదే పద్దతిలో పోలవరం ఇతర ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల తదితర ప్రాజెక్టులతో ప్రజల్లో విభేదాలు సృష్టించే ప్రయత్నాల్లో ఉన్నారు. తెలంగాణలో కెసిఆర్ హయాంలో కట్టిన కాళేశ్వరం కూలిపోవడం ఒక ఎత్తయితే దానిని నిర్వహించే స్థోమత లేకుండా లక్షల కోట్లు వృధా చేశారు. ఇతర ప్రాజెక్టులను పూర్తి చేయలేదు. ఇలా దూరదృష్టి లేని పాలకుల వల్ల నీటి సమస్యలు వస్తున్నాయి. పోలవరం-నల్లమల లింక్ ప్రాజెక్టు లక్ష్యం గోదావరి జలాలనే కాదు కృష్ణా జలాలను సైతం కొల్లగొట్టడమే అని ఇప్పుడు బిఆర్ఎస్ వాదిస్తోంది. అయితే గతంలో జగన్ సిఎంగా ఉండగా రాయలసీమను రతనాల సీమ చేస్తామని కెసిఆర్ అన్న మాటలను మరచిపోరాదు. ఇప్పుడు ఆ దిశగానే ఏపీ సర్కారు ప్రణాళికలను రూపొందించుకుని ముందుకు సాగుతున్నది. పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టులో చేసిన ప్రతిపాదనల్లో స్వల్ప మార్పులతో యథాతథంగా కొనసాగించడమే అందుకు నిదర్శనంగా నిలుస్తున్నదని బిఆర్ఎస్ వాదనగా ఉంది. ఇప్పటికే శ్రీశైలం నుంచి బనకచర్లకు దొడ్డిదారిలో నీటిని తరలించుకుపోతున్న ఏపీ.. అదే శ్రీశైలం బ్యాక్‌వాటర్ ఆధారంగా నిర్మించిన వెలిగొండ ప్రాజెక్ట్‌లోని ఓ భాగమైన నల్లమల సాగర్‌కు పోలవరం నుంచి నీటిని తరలించాలని పఎ÷-లాన్‌చేసిందన్నది బిఆర్ఎస్ నేతల ఆరోపణగా ఉంది. అంతేకాదు భవిష్యత్తులో బనకచర్ల లింక్‌ను కూడా పూర్తి చేస్తామని చెప్పకనే చెబుతున్నది. ఇందులో భాగంగా 200 టీఎంసీలు తరలించాలనుకున్న ఏపీ.. ఇప్పుడు పీఎన్ లింక్‌లోనూ అంతే మొత్తంలో నీటిని తరలించుకు పోనున్నది. పీఎన్ లింక్ ప్రాజెక్టు డీపీఆర్ తయారీకి ఇప్పటికే టెండర్లను పిలిచింది. లింక్‌లో భాగంగా పోలవరం కుడికాలువ నుంచి మొదటిదశలో ప్రకాశం బరాజ్‌కు, రెండో దశలో ప్రకాశం బరాజ్ నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు జలాలను తరలించాల్సి ఉంటుంది. ప్రకాశం బరాజ్ నుంచి జలాలను ఈ రిజర్వాయర్‌కు తరలించే కాలువ నాగార్జునసాగర్ కుడికాలువను దాటుకొని వెళ్లాల్సి ఉంటుంది. నాగార్జునసాగర్ కుడికాలువ దాదాపు 202 కి.మీ పైగా ఉంటుంది. అందులో 80 కి.మీ పాయింట్ వద్ద పీఎన్ లింక్ కెనాల్, సాగర్ కుడికాలువలు కలుస్తాయి. ఏపీ సర్కారు గతంలోనే కుడికాలువను ఆ పాయింట్ నుంచి మరింత విస్తరించి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు అనుసంధానిస్తామని వెల్లడించిందన్నది బిఆర్ఎస్ వర్గాలు చేస్తునన వాదన. నిజానికి ఇదంతా వృధా జలాల ఉపయోగమే అని ఎపి వాదిస్తోంది. ప్రస్తుతం మాత్రం పీఎన్ లింక్ కెనాల్‌ను సాగర్ కుడికాలువతో కలుపబోమని, అక్విడెక్ట్ ద్వారా జలాలను తరలిస్తామని చెబుతున్నది. పరిమితులకు మించి పోలవరం కుడి కాలువ, పోతిరెడ్డిపాడు కాలువల తదితర నిర్మాణాలు, వివిధ ప్రాజెక్టులతో చేసిన అనుసంధానాల వల్ల ఎపి జలదోపిడీ చేస్తున్నా అధికార కాంగ్రెస్ పట్టించుకోవడం లేదన్నది ఆరోపణ. భవిష్యత్‌లో గోదావరి జలాలనే కాదు సాగర్ నుంచి కృష్ణా జలాలను కూడా బొల్లాపల్లి రిజర్వాయర్‌కు తరలించే అవకాశమున్నది. ప్రస్తుతం బొల్లాపల్లి రిజర్వాయర్‌ను 173 టీఎంసీలతో చేపడుతున్నా, భవిష్యత్‌లో 400 టీఎంసీలకు పెంచుకునే వెసులుబాటు ఉందని అంటోంది. బొల్లాపల్లితో అనుసంధానిస్తే కృష్ణాకు సంబంధించి అతిపెద్ద రిజర్వాయర్ ఏపీకి అందుబాటులోకి వస్తుంది. ఈ నేపథ్యంలోనే పీఎన్ లింకుతో అనుసంధానించేందుకు ఏపీ లోపాయికారీగా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నది. సూటిగా చెప్పాలంటే కృష్ణా జలాలకు సాగర్ నుంచి కూడా గండికొట్టే అవకాశం ఏపీకి దక్కుతుందని బిఆర్ఎస్ వాదనగా ఉంది. ఇదే అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించడం ద్వారా ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడమే గాకుండా నిలదీయాలన్నది బిఆర్ఎస్ వ్యూహంగా ఉంది. ఇప్పటికే పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ ద్వారా ఏపీ ఏటా కేటాయింపులకు మించి కృష్ణా జలాల దోపిడీకి పాల్పడుతున్నది. చెన్నైవాసుల దాహం తీర్చేందుకు మానవతా దృక్పథంతో కృష్ణా బేసిన్‌లోని నాటి కర్నాటక, మహారాష్ట్ర, ఉమ్మడి ఏపీ రాష్ట్రం 5 టీఎంసీల చొప్పున 15 టీఎంసీల నీటిని అందివ్వాలని ఒప్పందం కుదిరింది. ఆ నీటి సరఫరా బాధ్యతను కృష్ణా బేసిన్‌లో దిగువన ఉన్న ఉమ్మడి ఏపీ ప్రభుత్వానికి కట్టబెట్టాయి. మిగుల జలాల నుంచి ఏటా ఒప్పందం మేరకు నీటిని చెన్నైకి ఇవ్వాల్సి ఉంది. అంతవరకు బాగానే ఉన్నా ఆచరణలో మాత్రం పెద్దన్నపాత్ర ముసుగులో చెన్నైకి తీరని ద్రోహాన్ని తలపెట్టడం మొదలుపెట్టింది. ఉమ్మడి పాలకులు కృష్ణా జలాలను జలదోపిడీకి తెరలేపారన్నది వాదన. ఇప్పటివరకు శ్రీశైలం నుంచే కృష్ణాజలాలను కొల్లగొడుతున్న ఏపీ, ప్రస్తుతం సాగర్ నుంచి కూడా కృష్ణా జలాలను మళ్లించేందుకు సిద్ధమైందన్న వాదనతో బిఆర్ఎస్ ముందుకు వస్తోంది. ఈ క్రమంలో అసెంబ్లీలో అటు అధికార, విపక్షాల మధ్య నీటి మంటలు చెలరేగనున్నాయి.

## రేవంత్ రెడ్డి వ్యాఖ్యల్లో నిజం లేదు

మొదటిపేజీ తరువాయి..

తీసుకురావడం వల్లే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ప్రాజెక్టును నిలిపివేశారన్న వ్యాఖ్యల్లో వాస్తవం లేదని ఏపీ ప్రభుత్వం కొట్టిపారేసింది. తెలంగాణ ప్రయోజనాల కోసం తాను ఒత్తిడి తేవడం వల్లే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రాయలసీమ ఎత్తిపోతల పనులను నిలిపివేశారన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. రేవంత్ రెడ్డి మాటలు అసంబద్ధమని, కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఏపీ ప్రభుత్వం ఘాటుగా స్పందించింది. ఏపీ నీటి హక్కుల విషయంలో, ముఖ్యంగా రాయలసీమ సాగునీటి ప్రయోజనాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని చంద్రబాబు ప్రభుత్వం స్పష్టం చేసింది.గత వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో సరైన అనుమతులు లేకుండానే రాయలసీమ ఎత్తిపోతల పనులు చేపట్టారని ఏపీ ప్రభుత్వం గుర్తు చేసింది. రోజుకు 3 టీఎంసీల నీటిని తరలిస్తామంటూ జగన్ హయాంలో చేసిన ప్రకటనల వల్లే తెలంగాణ ప్రభుత్వం కోర్టులకు వెళ్లిందని, ఫలితంగా 2020లోనే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, కేంద్ర ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పనులను నిలిపివేయాలని ఆదేశించాయని స్పష్టం చేసింది. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందే కేంద్రం ఈ పనులను అడ్డుకుందని, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లుగా ఆయన ఒత్తిడి వల్ల పనులు ఆగలేదని ఏపీ ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. తెలంగాణ అసెంబ్లీలో శనివారం నాడు కృష్ణా జలాలపై నీళ్లు - నిజాలపై జరిగిన చర్చలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తన చిత్తశుద్ధిని ప్రశ్నిస్తున్న వారికి ఓ విషయం తెలిపారు. గతంలో జగన్ ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ పనులు చేపడితే, తాను ఏపీ సీఎం చంద్రబాబుపై ఒత్తిడి తెచ్చి ఆ పనులను ఆపించానని సంచలన వ్యాఖ్యలు చేశారు. తన మీద ఉన్న గౌరవంతోనే చంద్రబాబు ఆ నిర్ణయం తీసుకున్నారని, దీనిపై ఏమైనా అనుమానం ఉంటే నిజనిర్ధారణ కమిటీని పంపాలని సైతం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. తాను తెలంగాణ కోసం సొంత పార్టీని కూడా వదిలిపెట్టానని, సీఎంగా తనకు ఎప్పుడూ రాష్ట్ర ప్రయోజనాలే మొదటి ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ప్రతిపక్షనేత కేసీఆర్ సభకు వచ్చి సలహాలు ఇస్తారని ఆశించామని, కానీ ఆయన గైర్హాజరు కావడం విచారకరమని రేవంత్ రెడ్డి అన్నారు. కృష్ణా జలాపై, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు కానీ, సభలో చర్చకు రావాలంటే కేసీఆర్ రాకుండా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. నాలుగు కోట్ల మంది ప్రజలకు అసెంబ్లీ వేదిక లాంటిదని, ఇక్కడ చర్చిస్తేనే ప్రజలకు నిజాలు తెలుస్తాయని, కానీ ప్రతిపక్ష బీఆర్ఎస్ సభకు రాకుండా మీడియాతో మాట్లాడుతూ దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

## ఏపీ అక్రమ ప్రాజెక్టులపై
# నిలదీయండి


మొదటిపేజీ తరువాయి..

చేపడుతున్న అక్రమ ప్రాజెక్టు, లింక్ స్కీమ్ పనులను నిరూపించడానికి అవసరమైన అన్ని ఆధారాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనుమతులు లేకుండా పోలవరం నుంచి బనకచర్ల లేదా నల్లమల సాగర్‌కు నీటిని తరలించేలా ఏపీ ప్రభుత్వం చేపడుతున్న విస్తరణ పనులను తక్షణమే నిలిపివేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరుతోంది. పోలవరం ప్రాజెక్టును మొదట్లో ఆమోదించిన స్వరూపంలోనే ఉంచాలని, ఈ కొత్త విస్తరణ పనులు చట్టవిరుద్ధమని తెలంగాణ ప్రభుత్వం తన రిట్ పిటిషన్‌లో పేర్కొంది. తెలంగాణ అభ్యంతరాలను పట్టించుకోకుండా నల్లమల సాగర్ ప్రాజెక్టు ప్రీ-ఫిజిబిలిటీ నివేదికలను కేంద్ర ప్రభుత్వం పరిశీలించడంపై రాష్ట్రం నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఏపీ ప్రభుత్వం కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంతో భాగస్వామి అని తెలిసిందే.ఏపీ ప్రభుత్వం కేంద్ర జల సంఘం ( మార్గదర్శకాలకు విరుద్ధంగా డీపీఆర్ తయారీకి సిద్ధపడుతోందని తెలంగాణ వాదిస్తోంది. ఈ ప్రాజెక్టులకు ఎటువంటి పర్యావరణ అనుమతులు ఇవ్వకూడదని, అలాగే కేంద్రం నుంచి ఆర్థిక సహాయం అందకుండా తగిన ఆదేశాలు జారీ చేయాలని సుప్రీంకోర్టును కోరింది. కేంద్ర జల సంఘం, గోదావరి నీటి యాజమాన్య బోర్డు , కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖలు ఈ అక్రమ పనులను నిలిపివేసేలా స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం తన పిటిషన్‌లో గట్టిగా కోరింది. ఆంధ్రప్రదేశ్ గోదావరి నదిపై ప్రతిపాదించిన పోలవరం - నల్లమల సాగర్ అనుసంధాన ప్రాజెక్టు వల్ల తెలంగాణలోని దక్షిణ జిల్లాలకు జరిగే నష్టాన్ని తెలంగాణ ప్రభుత్వం తన రిట్ పిటిషన్‌లో ప్రధానంగా ప్రస్తావించింది. పోలవరం ప్రాజెక్టు నుండి అదనపు జలాలను నల్లమల సాగర్‌కు తరలించడం వల్ల గోదావరి బేసిన్‌లో నీటి లభ్యత తగ్గిపోతుందని తెలంగాణ ఆందోళన వ్యక్తం చేస్తోంది. దీనివల్ల ముఖ్యంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని సాగునీటి ప్రాజెక్టులపై ప్రభావం పడుతుందని ప్రభుత్వం వాదిస్తోంది. గోదావరి నీటిని కృష్ణా బేసిన్‌కు తరలించడం ద్వారా, దిగువన ఉన్న తెలంగాణ ఆయకట్టుకు నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని పేర్కొంది. ఏపీ ప్రభుత్వం గోదావరి నీటిని బనకచర్ల లేదా నల్లమల సాగర్ ద్వారా కృష్ణా బేసిన్‌లోకి తరలించి, అక్కడ తన వాటాను పెంచుకోవాలని చూస్తోందని తెలంగాణ ఆరోపిస్తోంది. దీనివల్ల కృష్ణా నదిపై ఆధారపడ్డ తెలంగాణలోని ఉమ్మడి నల్లగొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల నీటి హక్కులకు భంగం కలుగుతుందని ప్రభుత్వం వాదిస్తోంది. గోదావరి మిగులు జలాల తరలింపు అనేది బేసిన్ లోపల ఉన్న అవసరాలను తీర్చిన తర్వాతే జరగాలని, కానీ ఏపీ ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని సుప్రీంకోర్టుకు వివరించింది

## నదీ జలాలపై ఉత్తమ్
# కట్టుకథలు

మొదటిపేజీ తరువాయి..

వినియోగంలో వైఫల్యం చెందడమే కాకుండా, గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో లోపాయికారి ఒప్పందాలు చేసుకుంటూ తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని ఆయన విమర్శలు గుప్పించారు. ఏలేశ్వరం వద్ద నిర్మించకుండా నల్లగొండ, పాలమూరు జిల్లాలకు అన్యాయం తెలంగాణ ప్రాంతాన్ని ఆంధ్రాతో కలపడమే కాంగ్రెస్ చేసిన మొదటి తప్పయితే, కలిపిన తర్వాత ఫజల్ అలీ కమిషన్ సూచనలకు విరుద్ధంగా ఈ ప్రాంతానికి మేలు చేసే ప్రాజెక్టులను రద్దు చేయడం రెండో తప్పని హరీశ్‌రావు మండిపడ్డారు. నాడు ఏలేశ్వరం వద్ద నిర్మించాల్సిన నాగార్జునసాగర్ ప్రాజెక్టును నందికొండకు తరలించడం ద్వారా నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు కాంగ్రెస్ తీరని అన్యాయం చేసిందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో 600 కిలోమీటర్ల మేర గోదావరి, 300 కిలోమీటర్ల మేర కృష్ణా నది ప్రవహిస్తున్నప్పటికీ, ఉమ్మడి రాష్ట్రంలో 60 ఏళ్ల పాటు పాలించిన కాంగ్రెస్, టీడీపీల వల్లనే నేటికీ తాగునీటికి, సాగునీటికి ప్రజలు గోసపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. నీటి పంపకాల విషయంలో కాంగ్రెస్ అనుసరించిన వివక్ష పూరిత ధోరణిని హరీష్ రావు గణాంకాలతో వివరించారు. గోదావరి పరివాహక ప్రాంతం మన రాష్ట్రంలో 79 శాతం ఉన్నప్పటికీ కాంగ్రెస్ హయాంలో దక్కింది కేవలం 15 శాతం మాత్రమేనని, అలాగే కృష్ణా నదిలో 69 శాతం పరివాహక ప్రాంతం ఉన్నా మనకు కేవలం 34 శాతం నీటినే కేటాయించారని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన సమయంలో కూడా సెక్షన్ 84 వంటి నిబంధనలు పెట్టి తెలంగాణకు అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీయేనని, సోనియా గాంధీ కల్పించిన రక్షణలు ఎక్కడున్నాయని ఆయన సూటిగా ప్రశ్నించారు. ముఖ్యంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో తెలంగాణ ప్రభుత్వం చెబుతున్న మాటల్లో వాస్తవం లేదని హరీష్ రావు స్పష్టం చేశారు. విభజన చట్టంలోని 11వ షెడ్యూల్‌లో హంద్రీనీవా, తెలుగుగంగ వంటి ఏడు ప్రాజెక్టులను చేర్చిన కాంగ్రెస్, అందులో తెలంగాణకు చెందిన కల్వకుర్తి, నెట్టెంపాడులను మాత్రమే పెట్టి పాలమూరు, డిండి ప్రాజెక్టులను విస్మరించిందని గుర్తు చేశారు. ఒకవేళ ఆనాడు సోనియా గాంధీ నిజంగానే రక్షణలు కల్పించి, ఈ ప్రాజెక్టులను 11వ షెడ్యూల్‌లో చేర్చి ఉంటే.. నేడు అనుమతుల కోసం ఇన్ని ఇబ్బందులు ఉండేవి కావనన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్ష కట్టారని, పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై పగ పెంచుకున్నారని హరీశ్ రావు విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు కుప్పకూలినంత మాత్రాన మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టును పక్కన పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత రెండేళ్లలో కాళేశ్వరానికి రెండు రూపాయలు కూడా ఖర్చు పెట్టలేదని ఆరోపించారు. ఇది తెలంగాణ రైతులకు చేసిన ఘోర అన్యాయమని అన్నారు. హరీశ్ రావు గత ప్రభుత్వాల రికార్డును గుర్తు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన 60 ఏళ్లలో కేవలం 42 లక్షల ఎకరాల ఆయకట్టు మాత్రమే ఉండేదని, కానీ 2014-2023 మధ్య బీఆర్ఎస్ ప్రభుత్వం 17.25 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టును సృష్టించిందని చెప్పారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మొత్తం 48.74 లక్షల ఎకరాలకు సాగునీరు అందించామని గర్వంగా తెలిపారు. ఇది తెలంగాణ చరిత్రలో ఎప్పుడూ లేని రికార్డని ఉద్ఘాటించారు.ఈ ప్రజంటేషన్‌లో హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ జల హక్కులను కాపాడుకోవడంలో విఫలమవుతోందని, ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు అడ్డుకట్ట వేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. పాలమూరు ప్రాజెక్టును వేగవంతం చేయకపోవడం, కాళేశ్వరాన్ని నిర్లక్ష్యం చేయడం రాష్ట్ర రైతులకు చేసిన ద్రోహమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో నీటి సమస్యలు మరింత తీవ్రమవుతున్న పరిస్థితుల్లో ఈ ప్రజంటేషన్ మరింత ప్రాధాన్యత సంతరించింది. రైతులు, నీటి హక్కుల కోసం పోరాడుతున్న ప్రజలు ఈ విమర్శలను స్వాగతిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఆరోపణలకు ఎలా స్పందిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. ఈ ప్రజంటేషన్ తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చను రేకెత్తించింది. బీఆర్ఎస్ ఈ అంశంపై మరింత ఆందోళనలు చేపట్టనుంది. రాష్ట్ర జల వనరుల భవిష్యత్తు ఈ రాజకీయ యుద్ధంపై ఆధారపడి ఉంది. ఇక కృష్ణాలో ఉమ్మడి ఏపీకి ట్రిబ్యునల్-1 కేటాయించిన 811 నికర జలాల్లో తెలంగాణ వాటా 299 టీఎంసీలేనని, కానీ 490 టీఎంసీలకు ఉమ్మడి రాష్ట్రంలోనే అనుమతులు వచ్చినట్లు అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి మరో అబద్ధం చెప్పారని విమర్శించారు. ట్రిబ్యునల్-2 కేటాయించిన 191 టీఎంసీలు వరద జలాల మీద ఆధారపడ్డాయని, అవార్డు ఇంకా అమల్లోకి రాలేదని, వస్తే ఆ వాటా కూడా వస్తుందని హరీశ్‌రావు గుర్తుచేశారు. కానీ ఈ విషయాలను వక్రీకరించారని ధ్వజమెత్తారు. ఉమ్మడి రాష్ట్రంలో 68శాతం కృష్ణానదీ పరీవాహక ప్రాంతమున్న తెలంగాణకు 34శాతం జలాలను(299 టీఎంసీలు), అదే 32శాతం పరివాహక ప్రాంతమున్న ఏపీకి మాత్రం 66శాతం జలాలు (512 టీఎంసీలు) కేటాయించి తెలంగాణ గొంతు కోసింది కాంగ్రెస్సేనని నిప్పులు చెరిగారు. ఆ లెక్కలనే 2013లో జరిగిన ఏపీ పునర్విభజన చట్టం ముసాయిదా బిల్లు చర్చ సందర్భంగా అసెంబ్లీలో పెట్టారని గుర్తుచేశారు. ఆ లెక్కల ఆధారంగానే రాష్ట్ర ఏర్పాటు అనంతరం తాత్కాలికంగా నీటివినియోగాల కోసం ఏడాది కాలపరిమితితో ఇరు రాష్ట్రాలు వర్కింగ్ అరెంజ్‌మెంట్ 2015-16లో చేసుకున్నాయని, అదీగాక అరెంజ్‌మెంట్‌ను ఏ వేదికపైనా చెల్లించకుండా నాటి తెలంగాణ సలహాదారు ఆర్ విద్యాసాగర్‌రావు కట్టుదిట్టమైన షరతులను కూడా విధించారని గుర్తుచేశారు.ఆ విషయం అనాటి సమావేశ మినిట్స్‌లో స్పష్టంగా పేర్కొన్నారని, దానిపై ఏపీ తరఫున సంతకం చేసింది చంద్రబాబు దాసుడు, ప్రస్తుత తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ సలహాదారుడైన ఆదిత్యనాథ్‌దాస్ అని గుర్తుచేశారు. కానీ అరేంజ్‌మెంట్‌కు, అగ్రిమెంట్‌కు మధ్య తేడా తెలియకుండా సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపణలు చేస్తున్నారని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు.'పైన రెండులైన్లు, కింది రెండులైన్లు కలిపి చదువుతడు. కింద రెండు లైన్లు, పైన కొన్ని లైన్లు కలుపుతడు. మీటింగ్ ప్రారంభంతో థ్యాంక్స్ చెప్తే.. 299 టీఎంసీలకు థ్యాంక్స్ చెప్పినట్టుగా ఆపాదిస్తడు. నిండు శాసనసభను తప్పుదోవ పట్టించినవ్. అసలు నీవ్వు మనిషివా? నాకు తెలుసు.. ఇట్లా మాట్లాడినందుకు నా మీద అక్రమ కేసులు పెట్టిస్తడు. దాడులు చేయిస్తడు, అవసరమైతే హత్యాయత్నం కూడా చేయిస్తడు. దానికి నేనేమీ భయపడను. గతంలో వరద బాధితులను పరామర్శించడానికి ఖమ్మం వెళ్తే అక్కడ రాళ్ల దాడి చేయించారు' అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఎన్నికల ముందు తెలంగాణలోని దేవుళ్ల మీద ప్రమాణం చేసి ఒక్క హామీని కూడా అమలుచేయని సీఎం రేవంత్‌రెడ్డి మళ్లీ అసెంబ్లీ సాక్షిగా మరోసారి దేవుడి మీద ఆన అంటూ అసత్యాలే మాట్లాడారని హరీశ్‌రావు ఎద్దేవాచేశారు.రాష్ట్ర ఏర్పాటు సమయంలోనూ ఉమ్మడి పాలకులు తెలంగాణను అష్టదిగ్బంధనం చేశారని, ప్రాజెక్టు కట్టాలంటే కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ, అపెక్స్ కౌన్సిల్, సీడబ్ల్యూసీ అనుమతి తీసుకోవాలనే షరతులు, నీటి కేటాయింపులు చేసుకోవాలంటూ చక్రబంధం ఇరికించారని తెలిపారు. అనేక సవాళ్ల మధ్య కూడా కేసీఆర్ పాలమూరు-రంగారెడ్డి, డిండి ప్రాజెక్టులను కట్టే ప్రయత్నం చేస్తూనే, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారని వివరించారు. ఫలితంగానే సాగర్ ప్రాజెక్టుతో కలుపుకొని కృషా నీటి వినియోగ సామర్థ్యం బీఆర్ఎస్ హయాంలో పెరిగిందని హరీశ్‌రావు చెప్పారు. ప్రాజెక్టుల అనుమతుల సాధనలోనూ బీఆర్ఎస్ సర్కార్ ముందున్నదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా ఒక్క ప్రాజెక్టు అనుమతించలేదని, కానీ పాలమూరు-రంగారెడ్డి, అంబేద్కర్-వార్ధా, కాళేశ్వరం అదనపు టీఎంసీ 3 ప్రాజెక్టుల డీపీఆర్‌లను వెనక్కి తీసుకువచ్చిందని విమర్శించారు. ఎంపీలుగా తమకు అనుభవం ఉన్నదని చెప్పుకొనే కాంగ్రెస్ నేతలు ఇందుకు సిగ్గుతో తలదించుకోవాలని ఘాటుగా విమర్శించారు.




## ఒలింపిక్స్ ఆతిథ్యానికి భారత్ సన్నద్ధం

మొదటిపేజీ తరువాయి..

రంగంలో సమూల మార్పులు చేసి, 20కి పైగా ప్రధాన అంతర్జాతీయ టోర్నమెంట్లను నిర్వహించిందని ప్రధాని మోదీ గుర్తు చేశారు. భారత్ ఃపూర్తి సన్నద్ధతతోః 2036



ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు సిద్ధమవుతోందని ఆయన అన్నారు. వారణాసిలో నేడు ప్రారంభమైన 72వ సీనియర్ నేషనల్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆన్‌లైన్‌లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. 'గత దశాబ్దంలో ఫిఫా అండర్-17 ప్రపంచ కప్, హాకీ ప్రపంచ కప్ సహా 20కి పైగా ప్రధాన అంతర్జాతీయ టోర్నమెంట్లను దేశంలోని పలు నగరాల్లో నిర్వహించామని తెలిపారు. 2030 కామన్వెల్త్ క్రీడలు కూడా భారత్‌లోనే జరగనున్నాయి. భారత్ పూర్తి సన్నద్ధతతో 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వాలని చూస్తోంది. ఎక్కువ మంది క్రీడాకారులకు ఆడేందుకు ఎక్కువ అవకాశాలు కల్పించడం తమ లక్ష్యమని' చెప్పారు.దేశం ప్రస్తుతం ఃరిఫార్మ్ ఎక్స్‌ప్రెస్ః పై ప్రయాణిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. దేశంలోని ప్రతి రంగం, అభివృద్ధి నిర్వచనం ఈ ఃరిఫార్మ్ ఎక్స్‌ప్రెస్ః తో ముడిపడి ఉందని, క్రీడలు కూడా అందులో ఒకటని అన్నారు. 'క్రీడా రంగంలో కూడా కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సంస్కరణలు చేపట్టింది. నేషనల్ స్పోర్ట్స్ అడ్మినిస్ట్రేషన్ యాక్ట్, ఖేలో ఇండియా పాలసీ 2025... వంటి నిబంధనల ద్వారా సరైన ప్రతిభకు అవకాశం లభిస్తుంది. తద్వారా క్రీడా రంగంలో పారదర్శకత పెరుగుతుంది. అలాగే దేశ యువత క్రీడలు, విద్య రెండింటిలోనూ ఒకేసారి ముందుకు సాగనున్నారు. ఒకవైపు మనం మెరుగైన మౌలిక సదుపాయాలు, నిధుల సమీకరణ యంత్రాంగాన్ని సిద్ధం చేస్తున్నాం. దాంతో పాటు యువతకు అద్భుతమైన జీవితాన్ని క్రీడల ద్వారా అందించడానికి కూడా కృషి చేస్తున్నాం' అన్నారు.ఒకప్పుడు క్రీడల పట్ల ప్రభుత్వం, సమాజంలో సైతం ఉదాసీనత ఉండేదని మోదీ అన్నారు. చాలా తక్కువ మంది యువకులు క్రీడలను కెరీర్‌గా ఎంచుకునేవారు. గత దశాబ్దంలో క్రీడల పట్ల ప్రభుత్వం, సమాజం ఆలోచనలలో మార్పు కనిపిస్తోందని మోదీ అన్నారు. క్రీడా రంగంలో తన ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రస్తావిస్తూ, 'మేం స్కూల్ స్థాయిలో కూడా క్రీడాకారులకు ఒలింపిక్ అనుభవాన్ని అందించడానికి కృషి చేస్తున్నాం. ఖేలో ఇండియా ప్రచారం వల్ల వందలాది మంది యువకులకు జాతీయ స్థాయిలో ముందుకు వచ్చే అవకాశం ఉంటుంది. కొద్ది రోజుల కిందట ఎంపీ క్రీడా మహోత్సవం జరిగింది. ఇందులో కూడా దాదాపు కోటి మంది యువకులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఎంపీ క్రీడా మహోత్సవం సందర్భంగా కాశీకి చెందిన దాదాపు 3 లక్షల మంది యువకులు మైదానంలో సత్తా చాటారు. వారణాసిలో వివిధ క్రీడలకు సంబంధించిన స్టేడియాలు నిర్మిస్తున్నాం. కొత్త క్రీడా సముదాయంలో చుట్టుపక్కల జిల్లాల క్రీడాకారులకు కూడా శిక్షణ పొందే అవకాశం లభిస్తోంది. మెగా టోర్నీలకు వారణాసి సిద్ధమవుతుండటంతో నాకు సంతోషంగా ఉంది. వాలీబాల్ జాతీయ పోటీల ద్వారా దేశ క్రీడల్లో నగరం స్థానం సంపాదించుకుంటుందని' ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు.

## రేషన్‌కార్డుదారుల ఖాతాలో రూ.3000 నగదు జమ

మొదటిపేజీ తరువాయి..

ప్రయోజనం చేకూరనుంది. సాధారణంగా తమిళనాడులో ప్రతి సంవత్సరం పొంగల్ పండగ సందర్భంగా ఆడవాళ్లకు చీరలు, మగవారికి దోవతులు, రూ.2000 నుంచి రూ.2500 వరకు నగదు అందిస్తుంది. అయితే ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా కొన్ని సంవత్సరాల నుంచి అందించడం లేదు.తమిళనాడులో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, అక్కడి ప్రభుత్వం ప్రజలకు పొంగల్ కానుకతో పాటు నగదు కూడా అందించనుందని ఇదివరకు ఊహాగానాలు వెలువడ్డాయి. ఈ క్రమంలో తమిళనాడు ప్రభుత్వం ఈ



ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు ప్రజలు సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకోవాలని తమిళనాడు ప్రభత్వం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. అయితే శ్రీలంక తమిళ పునరావాస శిబిరాల్లో నివసిస్తున్న కుటుంబాలకు కూడా ఈ ప్యాకేజీ వర్తించనుంది. దీని ద్వారా కిలో బియ్యం, కిలో చక్కెర, చెరకు గడలను ప్రభుత్వం అందించనుంది.కాగా, పొంగల్ కానుకగా ప్రజలకు అందించే చీరలు, దోవతీలు అన్ని జిల్లాలకు ఇప్పటికే చేరుకున్నాయి. పొంగల్‌కు ముందే రేషన్ షాపుల ద్వారా ప్రజలకు వీటిని అందజేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించిన టోకెన్లు జనవరి 8వ తేదీ నుంచి అందించనున్నట్లు సమాచారం. అయితే ఈ పథకం కోసం తమిళనాడు ప్రభుత్వం రూ.6936కోట్ల నిధులను కేటాయించింది. మరోవైపు తమిళనాడు ప్రభుత్వం సంక్రాంతి కానుకను ప్రకటించడంపై బీజేపీ నాయకురాలు తమిళిసై సౌందరరాజన్ స్పందించారు. ఃడీఎంకే రూ.3000 ప్రకటించింది. త్వరలో ఎన్నికలు జరగనుండగా ఇంకా ఎక్కువ ప్రకటనలు వెలువడే అవకాశం ఉంది. అయితే ప్రజల చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వారి ఇవి సరిపోవుః అని పేర్కొన్నారు.

# వామ్మో సరండి రోడ్డుపై ప్రయాణం
# ప్రయాణికుల ఆరోగ్యానికి దుమ్మూధూళి ముప్పు



- ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే కష్టతరమే - మట్టి తవ్వకాల తరలింపులో నిబంధనలకు అనుమానాలు
- సరండి రోడ్డుకు కెనాల్ కాలువ పొంటి మట్టి తరలింపుపై ప్రజలు అవస్థలు
- మట్టి తవ్వకాల తరలింపు అధికారుల కనుసన్నల్లోనే ఉందా...?
- నిబంధనల ప్రకారమే మట్టి లోడుతో ట్రాక్టర్లను నడి పిస్తున్నారా - సామాన్య ప్రజలకు లేదా రక్షణ ప్రయాణం

**ఆసిఫాబాద్, జనవరి 04 (ప్రజాజ్యోతి) :** సామాన్య ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకునే నాధులు ఎవరని సందేహం కలుగుతుంది. పిల్లపాపాలతో పోవాలంటే ఏమవుతుందనని భయమేస్తోంది. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు ఆరోగ్య ప్రయణమే మహా జీవిత గమనం అంటాం అదేమీ ఇక్కడ లేదని పిస్తుంది. ప్రతిరోజూ వాంకిడి మండల కేంద్రం నుంచి, గ్రామాల నుంచి మండల కేంద్రానికి సరండి గ్రామం మీదుగా కొన్ని అనుసంధానం ఉన్న గ్రామాల ప్రజలు ప్రయాణిస్తుంటారు. అయితే ఈ సరండి రహదారి మరమ్మతులకు చేరుకుంది. కంకర రాళ్లు తెలి రోడ్డు అధ్వాన్నంగా మారింది. రోడ్డుకు ఇరువైపులా ప్రమాదపు గుంతలు సైతం అలుముకున్నాయి. రోడ్డు సగానికి సగం గుంతలమయంగా ఉందన్నారు. ఇదిలావుండగా ప్రయాణికులకు చెడిపోయిన రహదారితో సమస్యలు రోజురోజుకు తెలెత్తుతున్నాయి. వాంకిడి మండలంలోని సరండి రహదారిపై నిత్యం మట్టిని ట్రాక్టర్ల ద్వారా తరలించడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. రోడ్డు చెడిపోయి బొందలు పడి ముందే దారుణంగా ఉందన్నారు. ఇది కాక మట్టి ట్రాక్టర్లు నడవడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రాక్టర్ల ద్వారా మట్టిని కెనాల్ కాలువ ఇరువైపులా ఉన్న పొలాల నుంచి, కెనాల్ కాలువ పొంటి ఇతరత్రా స్థలాల్లో ఉన్న మట్టిని జేసిబితో తవ్వకాలు చేస్తున్నారు. ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తుండగా ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. అతివేగంగా ట్రాక్టర్లను నిత్యం ప్రజల ప్రయాణ కొనసాగించే రహదారిపై నుంచి మట్టిలోడుతో తరలించే నేపథ్యంలో కొన్ని ట్రాక్టర్లు వేగంగా పోతున్నాయన్నారు. సైడ్ కూడా ఇచ్చే తీరిక లేదన్నారు. రహదారి మరమ్మతులకు ఉండటంతో మరింతగా రోడ్డు అధ్వాన్నంగా మారుతోందని ప్రజలు తెలిపారు. ప్రయాణ సమయంలో ట్రాక్టర్లు అధిక వేగంతో పోవడంతో వెనకాల నుంచి వెళ్లే ద్విచక్రవాహన దారులు, స్థానికులు, పాద చారులు పోతున్న ప్రయాణికులు దుమ్మి ధూళికు బలి అవుతున్నారు. దుమ్ముతో నిండి పోతున్నారు. అనారోగ్య పాలవుతున్నామన్నారు. అధికారులు స్పందించి ఈ సమస్యను అదుపు చేయాలని స్థానికులు కోరుతున్నారు. సరండి గ్రామపంచాయతీ సమీపంలోని పొలాల నుంచి కొందరు అర్ధరాత్రి సమయంలోను మట్టి మాఫియా ను కొనసాగిస్తున్నట్లుగా ఆరోపణలు వస్తున్నాయి. వీటిపై అధికారులను వివరణ కోరగా అనుమతులు లేవని చెబుతున్నారు. అనుమతులు కొంతవరకు తీసుకుని ఇష్టానుసారంగా ప్రభుత్వ ధనాన్ని కొందరు మట్టి మాఫియా వ్యాపారమే ధనర్జేయంగా అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. మరి కొందరు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అంటూ సొంత పొలాల్లోకి మట్టిని తరలిస్తున్నారు. దీనిపై అధికారులు విచారించాల్సిన అవసరం ఉందంటున్నారు. పలువురు



నిత్యం మట్టి లోడుతో వేగంగా వెళ్ళడంతో కొందరు ద్విచక్ర వాహనాల దారులు జంకుతున్నామన్నారు. మట్టిని ట్రాక్టర్లతో తరలిస్తున్న ట్రాక్టర్లను నిబంధనల ప్రకారం నడిపించడానికి అధికారులు ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని గమనించలని కోరారు. అనుమతులు కొంతవరకు అయితే తరలింపు మరో వైపులుగా సొమ్ము చేసుకుంటూ.. మట్టి మాఫియా దందాను అరికట్టే విదంగా అధికారులు పర్యవేక్షణలో మట్టి తవ్వకాలను కనుసన్నల్లోనే ఉంచాలని పలువురు భావిస్తున్నారు.

## కంకాలమ్మ జాతర కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**జన్నారం, జనవరి 4 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రంలో గల ఈర్లగుట్టపై వెలిసిన కంకాలమ్మ జాతరకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ కోరుకున్న వారికి కొంగు బంగారాన్ని ఇచ్చే కంకాలమ్మ జాతరకు తాను తప్పకుండా వస్తానని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మహేంద్ర సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షులు చిలువేరి లక్ష్మ నరసయ్య, మాజీ అధ్యక్షులు మదిరే సత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు చిలువేరు నరసయ్య, వార్డ్ సభ్యుడు పిల్లి మల్లయ్య, కోడిజుట్టు రాజన్న, పర్ల కనకయ్య, పిల్లి రవి, సంద కృష్ణ, మదిరే సతీష్, చిలువేరు సుదీర్ కుమార్, శనిగరపు వెంకటేష్, మదిరే సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కామన్ పెల్లిలో ముగ్గుల పోటీలు



**జన్నారం, జనవరి 4 (ప్రజాజ్యోతి) :** రానున్న సంక్రాంతి పండుగ సందర్భంగా జన్నారం మండలంలోని కామన్ పెల్లి గ్రామంలోని ఒకటవ వార్డ్‌లో వార్డ్ సభ్యురాలు తిరుమల తిరుపతి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఒకటవ వార్డ్ కు చెందిన మహిళలు ఉత్సాహంగా పాల్గొని రంగు రంగుల ముగ్గులు వేశారు. ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి కోడిజుట్టు మౌనిక, ద్వితీయ బహుమతి కోరుట్ల జ్యోతి, తృతీయ బహుమతి ఒడిపెల్లి నికితలకు అందచేశారు. అలాగే పాల్గొన్న మహిళలకు బహుమతులు అందజేశారు.

# మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కార్మికుల మీద ఉన్న ప్రేమతో
# సింగరేణిలో ఎన్నో సంక్షమ కార్యక్రమాలను అమలు



**టిబిజికేఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మిర్యాల రాజిరెడ్డి , కేతిరెడ్డి సురేందర్ రెడ్డి**

**మంచిర్యాల, 4, జనవరి (ప్రజాజ్యోతి) :** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కార్మికుల మీద ఉన్న ప్రేమతో సింగరేణిలో ఎన్నో సంక్షమ కార్యక్రమాలను అమలు చేశారని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికేఎస్) అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డిలు అన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే న్యూటెక్ గనిలో ఆదివారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకుల, క్రియాశీల కార్యకర్తల సమావేశాన్ని పెద్దఎత్తున నిర్వహించారు. ముఖ్య అతిథులుగా అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి గారు ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి గారు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమరయ్య, ఏరియా వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్‌లు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్మికులకు చేసిన కార్యక్రమాలను, సాధించిన విజయాలను, కార్మికులకు ఇచ్చిన హక్కులను వివరించారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షతన హక్కులను సాధించి ఇస్తే వాటిని ఇప్పుడు కార్మికులు వాటిని అనుభవిస్తున్నారన్నారు. సింగరేణిలోని గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలైన ఏఐటియుసి, ఐఎన్టీయూసీలు జాతీయ సంఘాలు చెప్పుకునే సంఘాలు కార్మికులకు చేసింది ఏమీ లేదని ఎన్నికల్లో అనేక హామీలు సింగరేణి కార్మికులకు ఇచ్చి ఇప్పటివరకు ఒకటి కూడా సాధించి కార్మికులకు ఇవ్వలేదని విమర్శించారు. ఒకపక్క సింగరేణి డబ్బులు అన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇష్టం వచ్చినట్లు వాడుకుంటున్న, సింగరేణి ప్రైవేటుపరం వైపు పెద్ద ఎత్తున అడుగులు వేస్తున్న, రోజురోజుకు సింగరేణిలో రాజకీయ జోక్యం విపరీతంగా పెరుగుతున్న ఈ రెండు సంఘాలకు కొంచెం కూడా పట్టింపు లేదన్నారు.. రానున్న రోజుల్లో టిబిజికేఎస్ యూనియన్ని సింగరేణి వ్యాప్తంగా గెలిపించుకొని సింగరేణిని కాపాడు కుంటూ, మన హక్కులను కాపాడుకుంటూ, మరిన్ని కొత్త హక్కులను సాధించే దిశగా యూనియన్‌కు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మీద అభిమానంతో 30 మంది రాజిరెడ్డి సమక్షంలో యూనియన్ కండువా కప్పుకొని యూనియన్‌లో జాయిన్ అయ్యారు. జాయిన్ అయినా వారిలో మైనింగ్ స్టాఫ్ నుంచి ఓవర్ మెన్‌లు సి-రిలే నుంచి రవి కుమార్, బి-రిలే నుంచి గడ్డం రవీందర్, మైనింగ్ సర్దార్ సత్యనారాయణ, తిరుపతి ట్రామర్, తిరుపతి ఎస్‌డిఎల్ ఆపరేటర్ యాక్టింగ్, వంశీధర్ రెడ్డి బదిలీ వర్కర్, జనరల్ అసిస్టెంట్లు సతీష్, సాగర్, వెంకటేశు వేణు, నరేందర్, రాంజీ, ప్రశాంత్ స్వామి రాజ్ కుమార్, బింగి రాజయ్య ట్రామర్, రవీందర్ బదిలీ వర్కర్, పోషం సపోర్ట్‌లు చేరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నాయకులు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమరయ్య, సెంట్రల్ ట్రెజరర్ సతీష్ సెంట్రల్ జాయింట్ సెక్రెటరీ సత్తయ్య, సెంట్రల్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి, సెంట్రల్ నాయకులు ఎండి లాల మహ్మద్, బ్రాంచ్ సెక్రటరీ వెంగల కుమార స్వామి, బ్రాంచ్ నాయకులు దేవేందర్, రాజు, శ్రీకాంత్ పిట్ సెక్రటరీ జైపాల్ రెడ్డి, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ రాజేంద్రప్రసాద్ షిఫ్ట్ సెక్రటరీలు భగవాన్, రాజ్ కుమార్, కుమార స్వామి, శంకర్ మై నాయకులు రాజు మున్షి, తలారి రవికుమార్, అరుణ్ పాల్గొన్నారు.

## వెనెజువెలాపై అమెరికాదాడులను డివైఎఫ్ఐ కొమురం భీం జిల్లా కమిటీగా ఖండిస్తునం

- వెనే జువెలా అధ్యక్షులు మధురోను విడుదల చేయాలి
- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టికానంద్



**వాంకిడి, నవంబర్ 04 (ప్రజాజ్యోతి) :** అమెరికా వెనెజువెల పై దౌర్జన్యాలకు చేర్యాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు భాగంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కొమురం భీం డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిరసనలు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గేడం టీకానందు మాట్లాడుతూ వెనే జువెల. అధ్యక్షులు మధురోను ఆయన భార్యను అమెరికా అరెస్టు చేసిందన్నారు వెనెజువెల పౌరులపై క్రూరమైన దాడి జరిపి తీవ్ర నష్టం అమెరికా చేసిందని అన్నారు ఇది అంతర్జాతీయ చట్టాలకు స్పష్టమైన ఉల్లంఘన కాగా అమెరికా సామ్రాజ వాదానికి నిదర్శనమైన భయంకరమైన చారిగా డివైఎఫ్ఐ భావిస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యం సామాజిక వాద విలువలను గౌరవించే సంస్థ గత సామ్రాజ్య వాత శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజలకు సంఘీభావం ప్రకటించడం డివైఎఫ్ఐగా బాధ్యత అన్నారు వెనీజువేలా అధ్యక్షులు ముదురోను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు వెనిజువేలపై అమెరికా చేసిన చర్యలకు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు జస్వంత్ సాయి తేజ్.వర్షిత్.ప్రశాంత్. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు చెల్లించాల్సిన
# 45 వేల కోట్ల రూపాయలను వెంటనే చెల్లించాలి

- గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకై కృషి చేస్తున్నాము
- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య

**మంచిర్యాల, 4, జనవరి (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు చెల్లించాల్సిన 45 వేల కోట్ల రూపాయలను వెంటనే చెల్లించాలని, గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకై కృషి చేస్తున్నామని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటిసి శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీరాంపూర్ ఏరియాలోని నర్సయ్య భవన్‌లో ఆదివారం ఏఐటీయూసీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ ముఖ్య కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ , సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవైన శంకర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని, వాటిల్లో ప్రధానంగా సొంత ఇంటి పథకం, పెరిక్స్ మీద ఇన్కమ్ టాక్స్ యాజమాన్యమే చెల్లించడానికి స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో మాట్లాడామని దానికి యాజమాన్య సానుకూలంగా స్పందించిందన్నారు . మైనింగ్ స్టాఫ్,



ట్రేడ్స్ మెన్ మెడికల్ అన్ ఫీట్ అయితే వారికి సర్ఫేస్లో సూటబుల్ జాబు ఇప్పించడం జరిగిందని, డిపెండెంట్ ఉద్యోగాల వయోపరిమితి 35 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాలకు పెంచామని, కార్మికులకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందాలన్నారు. ఈ మేరకు సింగరేణి యాజమాన్యంతో మాట్లాడగా, హైదరాబాదులో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కట్టడానికి యాజమాన్యం ఒప్పుకుందని, త్వరలో దానికి సంబంధించిన స్పష్టత వస్తుందన్నారు . తాము కార్మికుల సమస్యల పరిష్కారానికై ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకై చిత్తశుద్ధితో పని చేస్తుంటే కొన్ని సంఘాలు కావాలని గుర్తింపు సంఘం పైన ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నాయని వారికి మన కార్మికులే తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న కార్యకర్తలకు భవిష్యత్తులో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈనెల 18 న సిపిఐ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకి మన సింగరేణి కార్మికులంతా అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ముద్రించిన యూనియన్ క్యాలెండర్ లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, బ్రాంచ్ సెక్రెటరీ బాజీ సైదా, వైస్ ప్రెసిడెంట్ కొట్టే కిషన్ రావు, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ మోత్కూరి కొమురయ్య, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, బెల్లంపల్లి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, జిఎం చర్చల ప్రతినిధులు ప్రసాద్ రెడ్డి, బద్రి బుచ్చయ్య, నాగభూషణ్, అద్దు శ్రీనివాస్, బాలకృష్ణ, సరోజ, అన్ని గనుల ఫిట్ సెక్రెటరీలు, అన్ని కమిటీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టు వరకు నీరందిస్తాం రైతులు ఆందోళన చెందవద్దు

- సదర్ మాట్ కెనాల్ నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే
- డిసిసి అధ్యక్షులు బొజ్జు పటేల్





**ఖానాపూర్ జనవరి 4(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పాత తాలూకా రైతాంగానికి జీవన ఆధారమైన సదర్ మాట్ నీటిని చివరి ఆయకట్టు వరకు అందిస్తామని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖానాపూర్ శాసనసభ్యులు బొజ్జుపటేల్ అన్నారు ఆదివారం ఖానాపూర్ మండలంలోని మేడమ్ పెల్లి శివారులో గల సదర్ మాట్ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలో మామడ మండలంలోనిపొనకల్ కల్ వద్ద నిర్మించిన సదర్మాట్ బ్యారేజీ ఇనాగ్రేషన్ నిమిత్తం సీఎం రేవంత్ రెడ్డి తోపాటు నీటిపారుదల శాఖ మంత్రులు ఉన్నతాధికారులు రానున్నారని అంతకుముందే మేడం పెల్లి వద్ద గల సదర్ మాట్ కాలువలోకి నేరుగా నీరు వచ్చేందుకు సమీక్ష సమావేశాలు జరిపి ఈ ప్రాంత రైతాంగానికి సమృద్ధిగా నీరందిస్తామన్నారు ప్రస్తుతం వదలిన నీటిని వారబందిగా వాడుకోవాలని ఆర్తడ్ల పంటలు రైతాంగం మానేశారని వాటిని తిరిగి ప్రారంభించి పండించుకొని లాభాల్లో మెలగాలన్నారు కేవలం వరి పంటనే పండించడం వల్ల నీరు వృధా అవుతుందని ఆరు తడ్ల పంటలు తో పాటు వరి పంట వేయాలి అన్నారు బ్యారేజ్ నుండి ఖానాపూర్ ప్రాంతానికి నీరు వచ్చేందుకు ప్రత్యేక కాలువ నిర్మించాలని రైతన్నలు కోరిన మేరకు తాము కూడా హామీ ఇచ్చామని అయితే దానికి కట్టుబడి ఉన్న ప్రస్తుతం 7 కిలోమీటర్ల ప్రత్యేక కాలువ అవసరం లేదని ఇంజనీరింగ్ అధికారులు సూచించడం జరిగింది అన్నారు అది బ్యారేజీ లోను ఈ సదర్ మాట్ కాలువ లో గల పెద్దపెద్ద బండరాళ్లను తొలగించి క్లీన్ చేసినట్లయితే నీరు నేరుగా ఈ ప్రాంతానికి అందుతుందన్నారు అలాగే ఇస్కా మేటలు కుడివైపు చిన్న నిర్మాణాలు చేసినట్లయితే నీరు వృధా పోకుండా నేరుగా ఖానాపూర్ కడెం ప్రాంతాలకు నీరు అందుతుందని ఇంజనీర్లు సూచించారని దీన్ని ఒక దశలో సమీక్షంచి పూర్తిస్థాయిలో నీరు అందనట్లయితే కెనాల్ నిర్మాణానికి పూనుకుంటామని అన్నారు అయితే కొత్త కెనాల్ నిర్మాణం అంటే ఇప్పటికే అటవీశాఖ తో తీవ్ర ఆటంకాలు వస్తున్న దృశ్య ఈ కెనాల్ నిర్మాణాన్ని కూడా అనేక అవాంతరాలు కలుగుతాయని అన్నారు ఏది ఏమైనా అప్పట్లో శ్రీరామ్ సాగర్ ఎస్సారెస్పీ నుండి నీళ్లు వదిలించుకునే అవకాశం, బ్యారేజీ నిర్మాణం వల్ల తప్పుతుందని నేరుగా మన మేడమ్ పెల్లిలో గల సదర్ మాట్ కెనాల్ ద్వారా ఈ ప్రాంత ప్రజలకు సమృద్ధిగా రెండు పట్ల నీరు అందించే తీరుతామని అన్నారు.

**ప్రతిపక్షల ఉసులో పడి ధర్నాలు చేయొద్దు రైతాంగానికి వినతి :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలయితేనేమి మున్సిపల్ ఎన్నికల్లో గెలిచేందుకు లేనిపోని సమస్యలను సృష్టించి రైతాంగానికి ఇతర సమస్యల పట్ల ధర్నాలకు పూనుకోవడం సరికాదని వారి ఊసులో పడొద్దని రైతాంగానికి విజ్ఞప్తి చేశారు ఒకటికి రెండు మూడు సార్లు సమస్య పట్ల సంబంధిత అధికారులను స్థానిక ఎమ్మెల్యేలైన తనను సంప్రదించిన తర్వాతే ఏమైనా చర్యలు తీసుకోవాలి తప్ప ఎవరో చెప్పిన మాటలను విని సమస్యను పక్క దారిన పట్టేందుకు ప్రజలు బలి కావద్దని కోరారు ఇరిగేషన్ డి తో పాటు ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ భూషణ్ మాజీద్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మండల పట్టణ పార్టీ అధ్యక్షులు దొనకేని దయానంద్ నిమ్మల రమేష్ జంగిల్ శంకర్ జన్నారపు శంకర్ ద్యావతి రాజేశ్వర్, నేరల్ల సత్యం ఆకుల వెంకగౌడ్ బిక్కి రాజన్న సూర్జ పూర్ సర్పంచ్ బక్కశెట్టి వెంకట రాములు తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ
# కార్పొరేషన్ డివిజన్స్ తమకు అనుకూలంగా మార్చుకున్నారు



- తప్పుల తడకలతో కూడిన ఓటరు జాబితాను తయారుచేసి గెలవాలని చూస్తుంది
- గర్మిళ్ల జోన్ బిజెపి పార్టీ అధ్యక్షులు అమీర్ శెట్టి రాజ్ కుమార్

**మంచిర్యాల, 4, జనవరి (ప్రజా జ్యోతి) :** అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ డివిజన్స్ తమకు అనుకూలంగా మార్చుకొని తప్పుల తడకలతో కూడిన ఓటరు జాబితాను తయారుచేసి రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో దొడ్డిదారిన గెలవాలని చూస్తుందని, కుట్రలు చేయడం అప్రజాస్వామ్యమని మంచిర్యాల గర్మిళ్ల జోన్ బిజెపి పార్టీ అధ్యక్షులు అమీర్ శెట్టి రాజ్ ఆరోపించారు. కుమార్ గర్మిళ్ల జోన్ బిజెపి పార్టీ పరంగా మనవి చేస్తున్నాం,

బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్‌ల ఆదేశానుసారం, బిఅబశ్రీశ్రీజేఅబశ్రీ శ్రీపి మంచిర్యాల కార్పొరేషన్ గర్మిళ్ల జోన్ కమిటీ సమావేశం అధ్యక్షులు అమీర్ శెట్టి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు . రాబోయే మంచిర్యాల నగర పాలిక ఎన్నికలపై బూత్ కమిటీ నాయకులు సీనియర్ నాయకులు ఎన్నికల సన్నాహక సమలోచనలపై సుదీర్ఘంగా చర్చించుకున్నారు. గర్మిళ్ల జోన్ పరిధిలోని 16 కార్పొరేషన్ డివిజన్లకు ఒక్కో డివిజన్ కు ఆయా ఓటర్ జాబితా ఆధారంగా ఒక కన్వీనర్, ఇద్దరు కోకన్వీనర్ల తో పాటు 25 మంది కార్యకర్తలతో కూడిన ఎన్నికల ప్రచార కమిటీని నియామకం చేయాలని నిర్ణయించారు. ఇప్పటికైనా సంబంధించిన యంత్రాంగం అధికార పార్టీకి వత్తాసు పలకకుండా ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటించి ప్రజాస్వామ్య ఎన్నికల నిర్వహణకు సమన్యాయం చేయాలని ఓటరు జాబితాలో జరిగిన అనేక అవకతవకలపై ఫైనల్ జాబితా ప్రచరణకు ముందుగానే తప్పులను సవరించాలని బిజెపి పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ తాము గతంలో ఇచ్చిన హామీలైన డంపయాడు, రాళ్లవాగు లాంటి సమస్యను నెరవేర్చాలని అలాగే పట్టణంలో లోపించిన ప్రజా మౌలిక సదుపాయాల పై అధికార యంత్రాంగం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుచున్నామన్నారు . కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలు తీర్చడంలో పూర్తిగా విఫలం అయిందని ప్రజలు అనేక రకాల ఇబ్బందులతో సతమతమవుతున్నారని అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్ళు అయినా నగర అభివృద్ధి కొంటు పడిపోయిందని రాబోయే రోజుల్లో ప్రజలు ఎన్నికల్లో తగు గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ హామీలు నీటిమట్టలు పట్టణ పరిస్థితి అస్తవిస్తమని విమర్శించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధులు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వంగపల్లి వెంకటేశ్వర్ రావు, సీనియర్ నాయకులు పెద్దపల్లి పురుషోత్తం, ఎన్నికల ప్రబారీలు గోపతి రాజన్న, గడ్డం సామి రెడ్డి, బెల్లంకొండ మురళి, మోట పలుకుల తిరుపతి, గణశ్వంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మేరడికొండ శ్రీనివాస్, ముచ్చ కుర్తి కిషోర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్మణచాంద మండల నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక



**లక్ష్మణచాంద, జనవరి 4 (ప్రజా జ్యోతి) :** లక్ష్మణచాంద ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని డిఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో మండల ప్రెస్ క్లబ్ సభ్యులు అందరు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. అధ్యక్షులుగా జడ్డి శ్రీనివాస్. ఉపాధ్యక్షులు జడ్డి మహేష్, కోశాధికారి మెట్టు ప్రసాద్ ప్రధాన కార్యదర్శి గుజ్జారి ఈశ్వర్ గౌరవ సలహాదారులు కే.వెంకటేశ్వర రాజు సభ్యులుగా పోతుగంటి నరేష్, గోలి గంగాధర్, మూగ శేఖర్, పోశెట్టి, రాజా గౌడ్, తలారి ముత్యం ఉన్నారు.

## బొలెరో బైక్ ఢీ యువకుడు మృతి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 04 (ప్రజా జ్యోతి): బొలెరో బైక్ ఢీకొన్న సంఘటనలో బాషా (22) తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మఖ్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భూత్పూర్ గ్రామ సమీపంలో ఆదివారం ఉదయం ఏడు గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది. బొలెరో వాహనం బైకును




ఢీకొట్టడంతో బైక్ పై వెళ్తున్న వ్యక్తి తీవ్రంగా గాయపడిన పట్టించుకోకుండా వెళ్లిపోగా అటుగా వెళుతున్న కొందరు బాటసారులు ఈ సంఘటనను గమనించి పోలీసులకు సమాచారం అందించారు. మఖ్తల్ మండలం సత్యారం గ్రామానికి చెందిన బాషా చికెన్ వ్యాపారనికై కావలసిన కోళ్ల కోసం మఖ్తల్ కు వస్తుండగా మఖ్తల్ నుండి సిమెంటులోడుతో ఆత్మకూరు వైపు వెళ్తున్న బోలోరో భూత్పూర్ రిజర్వాయర్ దిగువన డ్యాం క్రాసింగ్ దగ్గర వేగంగా బైకును ఢీకొనగా తలకు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. జరిగిన సంఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ప్రమాదం స్థలానికి చేరుకొని ప్రమాద స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మఖ్తల్ ఆస్పత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

## ఖాజీపూర్ గ్రామంలో నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం

ఖాజీపూర్ గ్రామ సర్పంచ్ యం.సాయప్ప చేతుల మీదుగా ప్రారంభం – అభివృద్ధికి మరో ముందడుగు

మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి04: నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌ను గ్రామ సర్పంచ్ యం. సాయప్ప అధికారికంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు సి.చంద్రప్ప ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామ అభివృద్ధిపై ప్రసంగించారు.గ్రామంలో కొంతకాలంగా విద్యుత్




సరఫరా లోపాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడంతో సమస్యలు తీరనున్నాయని తెలిపారు.రైతులు,గృహ వినియోగదారులు,వ్యాపారులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ యం.సాయప్ప మాట్లాడుతూ,గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఖాజీపూర్ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు సి. )చంద్రప్ప మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని,విద్యుత్,తాగునీరు, )రహదారుల వంటి మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కె.లాలప్ప,కె.బాలప్ప,చంద్రబాబు గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన ట్రాన్స్ఫార్మర్ ప్రారంభాన్ని విజయవంతం చేశారు.

## ముదిరాజ్ సర్పంచి ఉపసర్పంచి వార్డు సభ్యులకు మరికల్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సన్మానం

డిసెంబర్–4 మరికల్ (ప్రజా జ్యోతి) మరికల్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మరికల్ మండలంలోని ఇటీవల ఎన్నికైన సర్పంచి ఉపసర్పంచి వార్డ్ సభ్యులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మరికల్ మండల కేంద్రంలో ఆదివారం నంది ఫంక్షన్ హాల్ లో స్థానిక ఎన్నికల్లో సర్పంచి ఉపసర్పంచి వార్డ్ సభ్యులుగా విజయం సాధించిన మరికల్ ధన్వాడ మండలాలకు సంబంధించిన ప్రజాప్రతినిధులకు మరికల్ మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మరికల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కానుగంటి నారాయణ మాట్లాడుతూ ముదిరాజ్ లు




రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో భవిష్యత్తులో ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల్లో కూడా తమ సత్తా చాటి విజయం సాధించాలని పేర్కొన్నారు. ముదిరాజులు విద్యా, రాజకీయం గా ఇంకా ఇతర తదితర అంశాలలో ముందుండి విజయం సాధించాలని సూచించారు ముదిరాజ్ లో ఎవరికి ఏ ఆపద వచ్చినా కలిసికట్టుగా ఒకరికొకరు సహాయం చేసుకోవాలని కోరారు అనంతరం మరికల్ ధన్వాడ మండలాలలో ముదిరాజ్ సర్పంచులుగా ఎన్నికైన గాదం పుల్లప్ప, రాయపొల్ల మొగులన్న మాలే లక్ష్మి రాయుడు ఎన్.రవికుమార్ రేణుక వెంకటయ్య లను సన్మానించారు ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ డిసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, పెద్ద విజయ్ సరాఫ్ నాగరాజ్ నీరటి నరసింహులు నాయుడు గౌని శ్రీనివాస్ నోళ్ల వెంకటేష్ లక్ష్మిగారి ఆంజనేయులు ముదిరాజ్ గాదం మల్లేష్ మరికల్ మండల ముదిరాజ్ సంఘం నాయకులు సురిటి చంద్రశేఖర్ బొంబాయి కొండన్న పెంటమీది నర్సింహాలు రఘు రవికిరణ్ సత్యం పటేన్ శ్రీను నర్సిములు నాయుడు గౌని శ్రీనివాసులు పోలేమోని రామకృష్ణ పోలెమెని రమేష్ సురిటి బన్నీ టైలర్ మొగులప్ప అశోక్ వెంకటేష్ రమేష్ పి ఆనంద్ కుమార్ అడిగోని శేఖర్ సహదేవ్ గానేటి రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు

# ఎత్తిపోతల పథకం భూ నిర్వాసితుల కోరికను నెరవేర్చాం

- మఖ్తల్ - నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం భూ నిర్వాసితులకు చెక్కుల పంపిణీ చేసిన మంత్రి వాకిటి శ్రీహరి

నారాయణపేట, మఖ్తల్ ప్రతినిధి, జనవరి 04 (ప్రజా జ్యోతి): రెండు సంవత్సరాల పాలనలో మఖ్తల్ నారాయణ పేట్,కొడంగల్ ఎత్తిపోతల పథకాని చేపట్టి భూముల సర్వే చేసి రైతులకు నష్ట పరిహారం ఇచ్చి ప్రాజెక్టును ప్రారంభింస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని. రాష్ట్ర మత్స్య క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం సాయంత్రం నారాయణ పేట ఆర్ డి ఓ అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎత్తిపోల ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయనకు ఆర్డీవో ఇంజనీర్ విభాగ ఎస్సీ,సి ఈ హాజరు కాగా ఆయన మాట్లాడుతూ 30 కిలోమీటర్ల దూరంలో పడుతున్న కృష్ణా నది నుండి కొడంగల్ వరకు సాగునీరు తాగునీరు అందించే వీలు ఉన్న పాలమూరు వట్టిపోవాలన్న ఉద్దేశంతో అభివృద్ధి చెందకుండా ఉండేందుకు గాను శ్రీశైలం బ్యాక్ వాటర్ దిగువ 320 కిలోమీటర్ల నుండి ఎగువకు శ్రీశైలం బ్యాక్ వాటర్ నాలుగు



దశలుగా ఎత్తిపోసి ఈ ప్రాంతం అభివృద్ధికి అందిస్తామని చేయడం సంవత్సరాల కాల వ్యవధి పడుతుందని విద్యుత్. కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అవుతుందని ఆనాడే కాంగ్రెస్ ప్రభుత్వం తెరాస ప్రభుత్వానికి చెప్పిందని ఆయన అన్నారు. కొడంగల్




మక్తల్ ఎత్తిపోతే పథకాన్ని అప్పటి సర్ అర్ధన్ కాటన్ ని దేశ ప్రజలు గుర్తుపెట్టుకున్నారో నారాయణపేట జిల్లా ప్రజలు రేవంత్ రెడ్డిని అలా ఇష్టమైన ప్రదేశాలలో ఆయన భారీ విగ్రహాన్ని నెలకొల్పి గుర్తు పెట్టుకునే రోజులు ఉన్నాయని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు ఆయన అన్నారు.

ఈ ఎత్తిపోతల పథకంలో మక్తల్ నియోజకవర్గంలో కాచూవారు గ్రామంలో 40 మంది రైతులకు రెండు కోట్ల 80 లక్షలు. నారాయణ పేట్ లో పేరపళ్ళ గ్రామంలో 30 మంది రైతులకు కోటి 48 లక్షలు. దామరగిద్ద మండలంలో బాపనపల్లి లో 32 మంది రైతులకు గాను కోటి 51 లక్షల రూపాయలు మొత్తం 11 మంది రైతులకు గాను 64 ఎకరాల గాను ఐదు కోట్ల 82 లక్షల రూపాయల విలువైన చెక్కులను రైతులకు అందజేశారు. మరో దగ్గర వ్యవసాయ పొలాన్ని తీసుకొని లబ్ధి పొందాలని ఆయన వారితో అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు కుంభం శివకుమార్,నారాయణపేట్ మార్కెట్ చైర్మన్, భూములు కోల్పోయిన ఆ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ జీవో 252 ను సవరించాలి

- టి డబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ కృష్ణ

నాగర్ కర్నూల్ జనవరి 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) జీవో నెంబర్ 252 ను సవరించాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ కృష్ణ స్టేట్ కౌన్సిల్ సభ్యులు రామచంద్రయ్య నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు పరిపూర్ణం ప్రధాన కార్యదర్శి వెంకటేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో టిడబ్ల్యూజేఎఫ్ 2026 నూతన జిల్లా మొదటి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్రఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ అధ్యక్షులు ఏ పరిపూర్ణం ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ టిడబ్ల్యూజేఎఫ్ సంఘ విధివిధానాలను తూచా తప్పకుండా ఎలాంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించుకోవాలని తాలూకా నూతన కమిటీలను వేసుకోవాలని జర్నలిస్టులకు దిశా నిర్దేశం చేశారు అనంతరం మండల స్థాయి విలేఖరి నుండి జిల్లా స్థాయి విలేఖరుల వరకు వస్తున్న సమస్యలను పరిష్కరించుకుంటూ వెళ్తామన్నారు. మండలాల్లో చురుకుగా ప్రజా ఆకర్షణీయమైన వార్తలు రాసే వారిని గుర్తించే కార్యక్రమాలు కూడా చేపట్టి వారిని సత్కరించే కార్యక్రమాలు కూడా టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో చేపడతామన్నారు తెలంగాణ రాష్ట్రం 252 జీవో తీసుకువచ్చి జర్నలిస్టుల్లో గందరగోళం రేపుతున్నాయని మండిపడ్డారు ఈ జీవోను సవరించి వెంటనే జర్నలిస్టుల కుఆమోదయోగ్యమైన విధానాలను పాటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సూచించారు జర్నలిస్టులు ప్రజలలో గ్రామాల్లో తిరుగుతూ ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వాలు చేపడుతున్న పన్నుల పట్ల ప్రజలకు అందుతున్న విషయాలను ఇరువురి మధ్య వారదిలా జర్నలిస్టులు పనిచేయాలన్నారు అంతేకానీ ప్రెస్ మీట్ ల కోసం గంటల తరబడి కాలయాపన చేయాల్సిన అవసరం లేదన్నారు ప్రతి వార్తను ప్రజా సమస్యల కోణంలో ప్రభుత్వానికి వివరించే విధంగా రాస్తూ ప్రజల సమస్యలు తీరే విధంగా ఉండాలన్నారు రాసే వార్తలను బట్టి జర్నలిస్టులకు బెదిరింపులు కూడా వస్తుంటాయని అలాంటప్పుడు మన టీ డబ్ల్యూ జె ఎఫ్ జర్నలిస్టు లు పాటించే వృత్తి ధర్మానికి అండగా నిలుస్తుంది అన్నారు. విలేకరులు మాట్లాడుతూ టిడబ్ల్యూజేఎఫ్ సూచనలను అనుసరించి తూచా తప్పకుండా పాటిస్తామని తెలిపారు. అనంతరం జిల్లా సహాయ కార్యదర్శిగా అచ్చంపేటకు



చెందిన ప్రజా జ్యోతి షఫీ, కల్వకుర్తి మెట్రో పత్రిక నరేష్ ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు చారకొండ వెంకటేష్ సహాయ కార్యదర్శిలు బచ్చలకూర కురుమయ్య బంగారయ్య కోశాధికారి బాదం పరమేష్ కొల్లాపూర్ తాలూకా అధ్యక్షులు జలకం మద్దిలేటి జిల్లా కార్యవర్గ సభ్యులు జల్లాపురం సురేందర్ మల్లేష్, తరుణ్ విలేకరులు పాల్గొన్నారు

# వెనుజులా దేశ అధ్యక్షుని అరెస్టును ఖండించండి

సీపీఐ (ఎం-ఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో ట్రంపు దిష్టి బొమ్మదగ్ధం

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జనవరి 04 (ప్రజా జ్యోతి) దక్షిణ అమెరికా వెనిజులా దేశ సార్వభౌమాదికార నియమాలను ఘోరంగా ఉల్లాంఘిస్తూ వైమానిక దురాక్రమణ దాడులకు పాల్పడి దేశ అధ్యక్షుడు నికోలాస్ మధురో మరియు ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌లను అత్యంత దుర్మార్గ, చట్టవిరుద్ధ పద్ధతుల్లో అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ వెంటనే వెనుజులా దేశం నుండి అమెరికా సైన్యం వెనక్కి వెళ్ళిపోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎం–ఎల్ ) మాస్ లైన్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానిక సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ (ఎం–ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బి రాము పార్టీ జిల్లా నాయకులు ఎం.కాలేశ్వర్ మాట్లాడుతూ.. మూడో ప్రపంచ దేశమైన వెనుజులపై అమెరికా సామ్రాజ్యవాద కుట్రలను ప్రపంచ దేశాలు ఖండించాలని అన్నారు. వెనుజులా దేశ ప్రజలచే ప్రజాస్వామ్యంగా ఎన్నికైన దేశాధ్యక్షుడి పై, ఆయన కుటుంబంపై ఇలాంటి బెదిరింపులు, అరెస్టులు చేయడం అంతర్జాతీయ చట్టాలకు, మానవ హక్కులకు, ఐక్య రాజ్య సమితి నియమ, నిబంధనలకు దేశాల సార్వభౌమత్వాలను ఉల్లంగించడమేనని అన్నారు. వెనిజులా ప్రజల తీర్పుతో ఏర్పడిన ప్రభుత్వాన్ని కూల్చివేయాలనే లక్ష్యంతో అమెరికా సామ్రాజ్యవాదం రాజకీయ, న్యాయ, సైనిక మార్గాల్లో సాగిస్తున్న దాడులే ఇవి అన్నారు. చమురు వంటి సహజ వనరులపై ఆధిపత్యం కోసం ఒక దేశ నాయకత్వాన్ని నేరస్తులుగా ముద్రవేసి అరెస్టు చేయాలనుకోవడం ఆధునిక వలసవాద దురహంకారానికి నిదర్శనం అన్నారు. వెనుజులా అధ్యక్షుడు మధురోపై జరిగిన వ్యక్తిగత దాడులు మాత్రమే కాదు––ఇవి మొత్తం వెనిజులా ప్రజలపై, వారి స్వాతంత్రంపై



హక్కులపై జరిగిన దాడులని, ఇలాంటి చర్యలు వెనిజులా ప్రజల పోరాట సంకల్పాన్ని బలహీనపరచలేవని,అంతర్జాతీయ సమాజం ఈ దుర్మార్గమైన అరెస్టు లను వెంటనే ఖండించాలని అన్నారు. వెనిజులా అంతర్గత వ్యవహారాల్లో జోక్యాన్ని తక్షణమే అమెరికా ఆపాలని, ఆ దేశ సార్వభౌమత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని, భారత ప్రభుత్వం కూడా సామ్రాజ్యవాద ఒత్తిళ్లకు లోనుకాకుండా స్వతంత్ర విదేశాంగ విధానాన్ని పాటించాలని, సామ్రాజ్యవాద దౌర్జన్యానికి వ్యతిరేకంగా నిలిచే వెనిజులా ప్రజల పోరాటానికి భారత్ సమాజం మద్దతుగా నిలబడాలని అన్నారు. వెంటనే వెనుజులా దే నుండి అమెరికా వైమానిక బలగాలను వెనక్కి తీసుకోని, అరెస్ట్ చేయబడిన వెనుజులా అధ్యక్షుడు నీకోలాస్ మాదురో తో పాటు అతని భార్య సిలియా ఫ్లోరెస్ లపై పెట్టిన తప్పుడు కేసులను విరమించుకొని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం–ఎల్) మాస్ లైన్ మండల కార్యదర్శి బి.నరసింహ, డివిజన్ నాయకులు ప్రశాంత్, పార్టీ టౌన్ కార్యదర్శి కెంచనారాయణ, టౌన్ పార్టీ నాయకులు శివాజీ పి ఓ డబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి, జిల్లా అధ్యక్షురాలు శారద, జిల్లా కార్యదర్శి సౌజన్య, జిల్లా నాయకులు, భాగ్యలక్ష్మి, మంజుల, సత్తెమ్మ, లక్ష్మి, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్, రాజు, మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## అంధుల జీవితాలకు వెలుగు చూపించిన లూయిస్ బ్రెయిలీ – దివ్యాంగుల సాధికారతకు మార్గదర్శి

మహబూబ్‌నగర్ జనవరి 04 ( ప్రజా జ్యోతి బ్యూరో ) అంధుల కోసం ప్రత్యేక లిపిని సృష్టించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ దివ్యాంగులశ్రేయస్సుకు శాశ్వత సంకేతమని కలెక్టర్ విజయేందిర బోయి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ శిశు గృహంలో లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్, మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ



శాఖ అధికారి జరీనా బేగంతో కలిసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కలెక్టర్, అంధులు సాధారణ ప్రజలతో సమానంగా అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు అనుకూలంగా ఆరు చుక్కల ఆధారిత లిపిని లూయిస్ బ్రెయిలీ రూపొందించారని పేర్కొన్నారు. దివ్యాంగులు సమావేశంలో తమ సలహాలు, సూచనలు, సమస్యలను వివరించడంతో వాటిని జిల్లా యంత్రాంగం గమనించినట్లు తెలిపారు. ప్రతి నెల మొదటి బుధవారం దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేక ప్రజావాణి నిర్వహిస్తామని, అందులో వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ అధికారిణి జరీనా బేగం, అంధుల పాఠశాల ప్రిన్సిపల్ రాములు, డాక్టర్ రమ్య, దివ్యాంగులు, వయోవృద్ధులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

- వన్ టౌన్ పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు
- రవాణా శాఖ ప్రచార వాహనంతో కాలనీల్లో ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు సందేశం

మహబూబ్‌నగర్ జనవరి 04 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా మహబూబ్‌నగర్ వన్ టౌన్



పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం విస్తృత ప్రజా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమాలను వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో, సబ్ ఇన్స్పెక్టర్ సీనయ్యతో పాటు పోలీసు సిబ్బంది సమన్వయంతో చేపట్టారు. రవాణా శాఖ ప్రచార వాహనాన్ని వినియోగిస్తూ, పోలీస్, రవాణా శాఖలు సంయుక్తంగా ప్రజలకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతపై ఆడియో, విజువల్ సందేశాలు ప్రసారం చేశాయి. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగం అలవరచుకోవాలని అధికారులు సూచించారు. అధిక వేగం, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, మద్యం సేవించి డ్రైవింగ్, మొబైల్ ఫోన్ వినియోగం వంటి ప్రమాదకర అలవాట్లకు దూరంగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరి జీవితం అమూల్యమైందని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడగలమని అవగాహన కల్పించారు. వన్ టౌన్ స్టేషన్ పరిధిలోని వివిధ కాలనీల్లో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలంటూ జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది.

# రూ.1200 కోట్లు తో మహబూబ్‌నగర్ అభివృద్ధికి భారీ ప్రణాళిక

- త్వరలో జిల్లాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- డ్రైనేజీ, త్రాగునీరు, పట్టణ మౌలిక సదుపాయాలపై వేగవంతమైన పనులు
- మున్సిపల్ కార్పొరేషన్ స్థాయిలో అభివృద్ధి లక్ష్యం

మహబూబ్‌నగర్ జనవరి 04 ( ప్రజా జ్యోతి బ్యూరో ) సంక్రాంతి పండుగకు ముందే మహబూబ్‌నగర్ జిల్లాలో రూ.1200 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో జిల్లాను సందర్శించనున్నారని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కో–ఆప్షన్ సభ్యులు అర్షద్ అలి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన ప్రధాన అతిథిగా పాల్గొని మాట్లాడారు.

జిల్లా అభివృద్ధి ప్రణాళికల వివరాలు తెలియజేస్తూ ఎమ్మెల్యే, మహబూబ్‌నగర్ పట్టణంలో రూ.680 కోట్లతో అంతర్గత డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మిషన్ భగీరథ నీటి సరఫరా ప్రజలకు అనుకూలంగా లేకపోవడంతో, రూ. 220 కోట్ల వ్యయంతో తాగునీటి శుద్ధి మరియు సరఫరా పనులను శరవేగంగా పూర్తి చేయడానికి చర్యలు ప్రారంభించామని వెల్లడించారు.

మున్సిపల్ ఎన్నికల సందర్భంలో ప్రజలు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని, “అభ్యర్థి ఎవరైనా సరే — రేవంత్ రెడ్డి మన అభ్యర్థి అన్న భావంతో నిలవాలి” అని పిలుపునిచ్చారు. రిజర్వేషన్ ఏదైనా వచ్చినా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా ఉండాలని సూచించారు. గత పదేళ్లలో రాని నిధులను కేవలం రెండు సంవత్సరాల్లో మహబూబ్‌నగర్‌కు తెచ్చి అభివృద్ధిని వేగవంతం చేసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. మున్సిపాలిటీగా ఉన్న మహబూబ్‌నగర్‌ను మున్సిపల్ కార్పొరేషన్‌గా అభివృద్ధి చేసినట్లు గుర్తు చేశారు. త్వరలో




కార్పొరేషన్ ఎన్నికలు జరుగనున్నాయని తెలిపారు. విద్యా రంగ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పేర్కొంటూ, మహబూబ్‌నగర్‌లో ఐఐఐటి కళాశాల తరగతులు ప్రారంభమైనట్లు, పాలమూరు యూనివర్సిటీలో లా మరియు ఇంజనీరింగ్ కళాశాలల తరగతులు కూడా ప్రారంభమయ్యాయని వివరించారు. అసెంబ్లీలో మహబూబ్‌నగర్ అంశాలపై మాట్లాడే అవకాశం లభించగా, గత ప్రభుత్వ మోసాలను తేదీలతో సహా బయటపెట్టినట్లు ఆయన తెలిపారు.

ఎన్నడూ లేనివిధంగా మహబూబ్‌నగర్ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తాయని ఎమ్మెల్యే నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, టీపీసీసీ ప్రతినిధి జహీర్ అక్తర్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, సిరాజ్ ఖాద్రీ, సాయి బాబా, అవేజ్, మాజీ కౌన్సిలర్లు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కొండూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

- బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి జనవరి 4 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అయిన ఎనబోతుల దేవేందర్ (మండల పార్టీ ఉపాధ్యక్షులు), పట్నం సురేష్ (గ్రామ పార్టీ యూత్ అధ్యక్షులు), లింగాల అఖిల్, రాచకొండ శ్రీనివాస చారీ తదితరులు ఆదివారం హన్మకొండ లోని తన నివాసంలో బీ ఆర్ ఎస్ పార్టీ లో చేరగా గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు దేశబోయిన ఉపేందర్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

– అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన మండపం – భక్తులను మంత్రముగ్ధులను చేసిన మాలధారుల భజనలు‌, కీర్తనలు





**ఆత్మకూరు, జనవరి 04 (ప్రజాజ్యోతి) :** ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో హరిహరసుతుడు అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఆదివారం భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. సలేంద్ర వినోదాచార్యుల స్వామి స్వగృహంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం, పురోహితులు కరుణాకరాచార్య స్వామి వేద మంత్రోచ్చారణల మధ్య ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. తొలుత గణపతి, మహాలక్ష్మి, అయ్యప్ప స్వాములకు దీపారాధనలు నిర్వహించగా, అనంతరం అయ్యప్ప స్వామికి పంచామృతాలు, పండ్లు, పుష్పాలతో విశేష అభిషేకాలు చేశారు. కన్నెస్వామితో కలిసి నైవేద్యం సమర్పించిన తరువాత మహా పడి వెలిగించగా, జ్యోతిరూపుడైన అయ్యప్ప స్వామి తొమ్మిదో మెట్టుపై భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. అయ్యప్ప దీక్ష మాలధారుల అయ్యప్ప నామస్మరణ, భజనలు, కీర్తనలతో మండపం మార్మోగింది. మాలధారులు పేతతుల్లి ఆటలతో భక్తులను అలరించగా, ఆధ్యాత్మిక ఆనందం పరాకాష్టకు చేరింది. అనంతరం భక్తులు స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి పరవశించారు. ఈ మహా పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప దీక్షదారులు శ్రీనివాసరెడ్డి, కొండ బత్తుల శ్రీధర్, పెరుమాళ్ళ మహేందర్, ఓదెల లక్ష్మయ్య, వినయ్, వడ్డేపల్లి రాజు, ఎరుకొండ మధుకర్, కందగట్ల విజయ్ కుమార్, కొండ బత్తుల సుమంత్ తేజ, యూట్యూబర్ 'ఆల్ ఇన్ వన్ శంకర్‌తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయి, అయ్యప్ప స్వామి కృపతో శాంతిఉసద్భావనలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా వినోదాచార్యులు మాట్లాడుతూ.. స్వాముల సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తయిందని తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో ఐక్యత, శాంతి, సద్భావనలను పెంపొందిస్తాయని వారు పేర్కొన్నారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం

– ప్రచారం చేస్తున్న ప్రబోధా సేవ సమితి హుజురాబాద్ కమిటీ సభ్యులు





**అక్కన్నపేట జనవరి 04 (ప్రజా జ్యోతి) :** సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గొల్లకుంట గ్రామంలో ఇందు ధర్మ ప్రచారం వాహనం ద్వారా ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం త్రైత సిద్ధాంత భగవద్గీత వాటి అనుబంధ గ్రంథాల గురించి జ్ఞాన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు రావుల తిరుపతి చారి మాట్లాడుతూ, గ్రామంలోని ప్రజలకు శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగేశ్వర్లు గురువు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేయడంతో పాటు ఉత్తరాయణం. భోగి. సంక్రాంతి. పండగల విశిష్టతను వివరించారు జీవాత్మ, ఆత్మ, పరమాత్మల విషయాన్ని శాస్త్రీయంగా తెలుసుకోవడానికి భగవంతుడు అందించిన ఏకైక జ్ఞానమార్గం భగవద్గీతగా పేర్కొన్నారు. భగవద్గీత జ్ఞాన బోధ సంబంధిత గ్రంథాలను ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షుడు రావుల తిరుపతి చారి, సభ్యులు గోపికృష్ణ, కుమారస్వామి, రామస్వామి, పద్మ, జ్యోతి, ప్రియాంక, రాధిక, సుమలత,అద్వితీయ, తదితరులు జ్ఞాన ప్రచారములో పాల్గొన్నారు

## రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా డ్రైవర్లకు వైద్య పరీక్షలు





**హసన్‌పర్తి, జనవరి 04 (ప్రజా జ్యోతి) :** జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా హనుమకొండ జిల్లా రోడ్డు రవాణా శాఖ కార్యాలయంలో డ్రైవర్లకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆదివారం రోజున జిల్లా ఉప రవాణా అధికారి వేణుగోపాల్ ఆధ్వర్యంలో స్థానిక ఆటో, బస్సు, లారీ డ్రైవర్లకు హసన్‌పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది వైద్య సేవలు అందించారు. వైద్యాధికారులు డాక్టర్ రాం భార్గవ్, డాక్టర్ సురేష్‌లు డ్రైవర్లకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు, సలహాలు ఇచ్చారు. అలాగే కంటి వైద్య నిపుణులు జి. మల్లారెడ్డి, కే. నరేష్‌లు కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో మొత్తం 75 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, 63 మందికి కంటి పరీక్షలు చేసి తగిన అద్దాలు అందజేశారు. కార్యక్రమంలో డిటిఓ వేణుగోపాల్, ఏఎంవిఐలు ఉదయ్, శ్రావ్య లు, వైద్యాధికారులు అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పర్యవేక్షకుడు లచ్చులు, నర్సింగ్ అధికారులు లలిత, కల్పన, సువర్ణ, మేరీ, ఆరోగ్య సహాయకులు కే. సంతోష్, జై నగేష్, ఎండి. మోసిన్, ప్రసాద్‌తో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

## సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా కేతిరి లక్ష్మరెడ్డి గారు

**భీమదేవరపల్లి, జనవరి 04, (ప్రజాజ్యోతి) :** భీమదేవరపల్లి మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన ఏకగ్రీవ సర్పంచ్ కేతిరి లక్ష్మరెడ్డిని సర్పంచ్‌ల ఫోరం మండల శాఖ అధ్యక్షునిగా ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్ బిఆర్‌కే ఫంక్షన్ హాల్‌లో భీమదేవరపల్లి నూతన సర్పంచుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా కాంగ్రెస్ సీనీయల్ నాయకులు కేతిరి లక్ష్మరెడ్డిని గొల్లపల్లి సర్పంచ్ నేతుల చంద్ర మోహన్ ప్రతిపాదించగా మాణిక్యాపూర్ సర్పంచ్ ముద్దసాని మమత సదానందం బలపరచగా సమావేశానికి హాజరైన సర్పంచ్‌లు చప్పట్లతో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఉపాధ్యక్షులుగా గద్ద కుమారస్వామి యాదవ్ బోయినీ మహేష్ గజ్జల సృజన రమేష్, గుగులోతు పూర్ణిమ రాజు నాయక్, ప్రధాన కార్యదర్శిగా శిక ప్రదీప్ సంయుక్త కార్యదర్శిగా నేతల మోహన్ కార్యదర్శులుగా బొల్లంపల్లి అజయ్ కుమార్ కొర్ర గోపాల్, వంగ

ఏకగ్రీవంగా ఎన్నుకున్న సర్పంచులు



తిరుమల సురేష్ గౌడ్, మండల రజిత మహేష్ కోశాధికారిగా దప్పు శ్రీనివాస్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా గడ్డం సుజాత రఘుపతి రెడ్డి, పూరడి భారతి జైపాల్ రెడ్డి, గూడేల్లి కల్పన తిరుపతి రెడ్డి భూక్య సునీత మణికంఠ, ముద్దసాని మమత సదానందం సిద్ద మల్ల రమా రమేష్ మేకల వెంకన్న బొల్లి మానస ప్రశాంత్ గౌడ్, గోపగాని తిరుపతి గౌడ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య మాజీ ఎంపీపీ బొజ్జపురి అశోక్ ముఖర్జీ మాజీ నాయకులు కొలుగురి రాజు, మంగ రామచంద్రం ఆదరి రవీందర్ ఊస కోయిల ప్రకాష్ డబ్బా శంకర్ పిడిశెట్టి కనకయ్య మాదుగుల గోపి,కంకల సమ్మయ్య మాదుల చింటూ ఉన్నారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు లక్ష్మరెడ్డి మాట్లాడుతూ సహకారంతో భీంరెడ్డిపల్లి మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పరుచుకునే విధంగా సమిష్టి కృషితో ముందు కెళ్దాం అని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సర్పంచ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మరెడ్డి తో పాటు నూతన కార్యవర్గాన్ని పలువురు శాలువాలతో సన్మానించారు.

## మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలి

తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి జనవరి 04 ప్రజాజ్యోతి :** దుద్దిళ్ల శ్రీధర్ బాబుని టీపీసీసీ నాయకులు ఇ.వి. శ్రీనివాస్ రావు, చిట్ల సత్యనారాయణ, రుద్ర సంతోష్, తూము వినయ్, సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్, గద్వాల్ జిల్లా అధ్యక్షులు మలిచేటి రాజీవ్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు అంశాన్ని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే అసెంబ్లీ వేదికగా మున్నూరుకాపు కార్పొరేషన్ అవసరంపై గళమెత్తి, మున్నూరుకాపు సమాజ విశ్వాసాన్ని సంపాదించిన నాయకుడు దుద్దిళ్ల శ్రీధర్ బాబుని నాయకులు గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రభుత్వంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న నేపథ్యంలో, మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు, దానికి సంబంధించిన నిధుల కేటాయింపుపై ప్రభుత్వ స్థాయిలో సమగ్రంగా చర్చించి ముఖ్యమంత్రితో ఈ అంశంపై మాట్లాడాలని కాంగ్రెస్ నాయకులు వినయపూర్వకంగా విన్నవించగా, మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా, ఉమ్మడి పది జిల్లాలకు చెందిన నాయకులతో ఒక వారంలో విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఈ అంశంపై సమగ్రంగా చర్చించేందుకు సమయం కేటాయించాలని కోరగా, దానిపైనా మంత్రి సానుకూలంగా స్పందించారు. అనంతరం టీపీసీసీ



అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు అంశాన్ని ప్రస్తావించగా, టీపీసీసీ అధ్యక్షులు కూడా సానుకూలంగా స్పందించిన్నట్లు తెలియచేశారు.

## సి.బి.ఐ కోర్టు ప్రిన్సిపల్ జడ్జ్ డా.పట్టాభిరామారావు భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్నారు

– దేవస్థాన అర్చకులు, అధికారులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘన స్వాగతం పలికారు





**హనుమకొండ, జనవరి 04 (ప్రజాజ్యోతి) :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని ఆదివారం సాయంకాలం హైదరాబాదు నాంపల్లి సి.బి.ఐ కోర్టు ప్రిన్సిపల్ జడ్జ్ డా.పట్టాభిరామారావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన న్యాయమూర్తి డా.పట్టాభిరామారావుకు దేవస్థాన అర్చకులు, అధికారులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం అమ్మవారి శేషవస్త్రాలను బహూకరించి మహాదాశీర్వచనం నిర్వహించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ సీనియర్ సివిల్ జడ్జ్ రామలింగం, దేవస్థాన ధర్మకర్త తానుపునూరి వీరన్న తదితరులు పాల్గొన్నారు. ఈ విషయాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి, సహాయ కమిషనర్ రామల సునీత తెలిపారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన ఆరుణ్ నాయక్ ఏం.సి.పి.ఐ.(యు) మండల కార్యదర్శి

**రాయపర్తి జనవరి 4 ప్రజా జ్యోతి :**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని ఎంసిపిఐ. (యు)పార్టీ రాయపర్తి మండల కార్యదర్శి గుగులోతూ అరుణ్ నాయక్ సన్నూరు గ్రామానికి చెందిన ఎం సి పి ఐ పార్టీ సీనియర్ నాయకులు చిన్నపాక సాయిలు గత నెల 28 తేదీన అనారోగ్యంతో మరణించగా ఆదివారం సాయిలు కుటుంబానికి 10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి ఎల్లవేళలా ఆదుకుంటామని గుగులోతు అరుణ్ నాయక్ భరోసా ఇచ్చారు. ఉమ్మడి సన్నూరు గ్రామంలో అమరజీవి కామ్రేడ్ గుగులోతు నాను నాయక్ ఆధ్వర్యంలో సన్నూరు గ్రామంలో అనేక



ప్రజా పోరాటాలు చేసిన సీనియర్ కమ్యూనిస్టు నాయకుడిగా గుర్తింపు పొందిన కామ్రేడ్ సాయిలు కడదాకా కమ్యూనిస్టు నాయకుడిగా ప్రజా ప్రజ సమస్యల మీద పోరాడిన విప్లవ వీరుడు సాయిలు వారి మరణం యావత్ ప్రజానీకానికి పార్టీకి వారి కుటుంబానికి తీరని లోటుగా భావిస్తున్నాం. సన్నూరు గ్రామంలో సాయిలు జ్ఞాపకార్థంగా స్థూపాన్ని కూడా ఏర్పాటు చేస్తామని అరుణ్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో సన్నూర్ సర్పంచ్ రజిత, రాంబాబు,నాయకులు కాయిత వెంకన్న, బుర్కా యాకయ్య, ఆంబోతు మల్లేశం, గుగ్గులోతు లక్ పతి, కోటియా నాయక్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబనికి అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్

– చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి, జనవరి 04 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాధ యాకలక్ష్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పరామర్శించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్‌ను సహాయంగా అందచేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపతి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, వార్డ్ నెంబర్ లు పరుపాటి రవీందర్ రెడ్డి, గాడిపెల్లి రాములు, బెల్లి ఎల్లయ్య, తాటికాయల కేతమ్మ మండల పార్టీ నాయకులు సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, పసునూరి శ్రీనివాస్, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, బాధ సారయ్య, బోయిని కొమురయ్య, చిర్ర బిక్షపతి, బాధ సుధాకర్, బాధ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు జెర్సీలు పంపిణీ చేసిన మద్దులపల్లి సర్పంచ్ సరిత



**కాళేశ్వరం జనవరి–4(ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవాపూర్ మండలం మద్దులపల్లి గ్రామ సర్పంచ్ ఎల్పుల సరిత ఆదివారం క్రీడాకారులకు జెర్సీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహాదేవపూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎంపీఎల్ఉ4 (మహాదేవపూర్ ప్రీమియర్ లీగ్) క్రీడల్లో మండలానికి చెందిన యువత ఉత్సాహంగా పాల్గొనడం ఎంతో అభినందనీయమని అన్నారు. యువతను క్రీడల్లో మరింతగా ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా, మహాదేవపూర్‌కు చెందిన రెబల్ టీం క్రీడాకారులకు జెర్సీలు అందజేసినట్లు తెలిపారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెబల్ టీం మేనేజ్మెంట్ సభ్యులు రాజేందర్, లక్ష్మనారాయణ, లక్ష్మణ్, ఇమ్రాన్, అసిఫ్, నరేష్, అయ్యప్ప, నిస్కల్ తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి గ్రామ పంచాయతీ సర్పంచికి సన్మానం



**రాయపర్తి జనవరి 4 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రము నూతన గ్రామ మేజర్ సర్పంచ్ గా భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించి గెలిచిన గారె సహేంద్ర భిక్షపతి ని సన్మానించిన అడ్వకేట్ శంఖరచారి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ ఉపసర్పంచ్ మెహమూద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోతి వీరయ్య, మైనార్టీ నాయకులు అబ్రోజు, అలంగిరి మసీద్ మౌజం సహుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పరిశుద్ధ పనులు నిర్దిష్ట స్థలంలో చెత్త వేయాలి

– వార్డు సభ్యులు నాగవత్ కిరణ్



**ఏటూర్ నాగారం జనవరి 04 ప్రజా జ్యోతి :** ఏటూర్ నాగారం మండల కేంద్రంలో 15వార్డు సభ్యులు నాగవత్ కిరణ్ ఆధ్వర్యంలో అదివారం పరిశుద్ధ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వీధులు, డ్రైనేజీలు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు శుభ్రం చేయడంతో పాటు చెత్త తొలగింపు పనులు వేగంగా నిర్వహిస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికులు ఉదయం నుంచే నిరంతరంగా పనిచేస్తూ పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టి, పనుల పురోగతిని పర్యవేక్షస్తున్నారు. ప్రజలు కూడా సహకరించాలని, చెత్తను నిర్దిష్ట స్థలాల్లోనే వేయాలని సూచించారు. పరిశుద్ధ పనుల వల్ల పరిసరాలు పరిశుభ్రంగా మారి, ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహ దగ్ధానికి ప్రయత్నించ్చిన బాద్యులుపై కఠిన చర్యలు తీసుకోవాలి

- రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి జనవరి 4 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బంధన్ పల్లి గ్రామంలోస్థానిక గ్రామస్తులు ఏర్పాటు చేసుకొని ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహంను ఇటీవల కొంత మంది దుండగులు విగ్రహానికి నిప్పు అంటీచగా కొంత మేర విగ్రహము కాలిపోయినది. కాగా ఆదివారం స్థానిక నాయకులతో కలిసి విగ్రహానికి పాలాభిషేకం చేసి, ఛత్రపతి శివాజీ మహారాజ్ ఒక గొప్ప భారతీయ యోధుడు, మరాఠా సామ్రాజ్య స్థాపకుడు, పశ్చిమ భారతదేశంలో స్వతంత్ర రాజ్య స్థాపనకై పోరాడిన యుద్ధ వ్యూహ నిపుణుడు, మరియు ఆదర్శ పాలకుడు చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు, న్యాయ భావనతో ఎదిగిన నాయకుని విగ్రహన్నికి నిప్పంటించిన దుండగలను కఠినంగా శిక్షంచాలని అని డిమాండ్ చేసిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ జీవితంలో భర్తతో కలిసి నడిచిన ఆదర్శ మూర్తి సావిత్రిబాయి పూలే

## పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించిన తూర్పు గూడెం సర్పంచ్

తుంగతుర్తి, జనవరి 3,(ప్రజా జ్యోతి):
స్త్రీ,పురుషులు కులమతాలకతీతంగా విద్యనభ్యసించడం తో సహజమైన హక్కు ఉంటుందని, అందుకే అందరూ చదవాలి... అందరూ సమానంగా బ్రతకాలి... అని అనునిత్యం తపించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి పూలే అని తూర్పు గూడెం సర్పంచ్ దాసరి ఎల్లమ్మ శ్రీను అన్నారు. శనివారం మండల





పరిధిలోని తూర్పు గూడెం గ్రామ ప్రాథమిక పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ దాసరి ఎల్లమ్మ ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి మాట్లాడారు. సావిత్రిబాయి పూలే జీవితాన్ని మహిళా ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకుని సమాజంలో బాధ్యతతో పనిచేయాలని అన్నారు.బురదతో మలినమైన చీరను పాఠశాలకు వెళ్లిన తరువాత మార్చుకుని, మరలా వచ్చేటప్పుడు బురద చీరను కట్టుకుని వచ్చేదనీ,ఎవరైనా అడిగినప్పుడు ధైర్యంగా 'నా విధిని నేను నిర్వహిస్తున్నాను' అని చెప్పేదన్నారు. నాడు ఆ తల్లి మహిళా లోకానికి చేసిన సేవలను గుర్తెరిగి ఉపాధ్యాయులు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శం.. సావిత్రిబాయి పూలే జీవితం

తుంగతుర్తి, జనవరి 3,(ప్రజా జ్యోతి):
సంఘ సంస్కర్త.. త్యాగమయి తొలి మహిళా ఉపాధ్యాయిరాలు సావిత్రిభాయి పూలె జీవితం నేటి మహిళలకు ఆదర్శమని బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే 195వ జయంతినీ పురస్కరించుకొని మండల కేంద్రంలోని సావిత్రి బాయి పూలె విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలావేసి నివాళులర్పించి మాట్లాడారు.సావిత్రిబాయి ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి



మహిళా ఉపాధ్యాయురాలన్నారు.స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకి, గొప్ప రచయిత్రి అన్నారు. స్త్రీ పురుషులు కులమతాలకతీతంగా విద్యనభ్యసించడం సహజమైన హక్కు ఉంటుందని, అందుకే అందరూ చదవాలి... అందరూ సమానంగా బ్రతకాలి... అని అనునిత్యం తపించిన సామాజిక విప్లవ మాతృమూర్తి అన్నారు.నాటి, నేటి సమాజంలో సావిత్రిబాయి ప్రాముఖ్యత గొప్పదినీ ఆమె ఆశయాలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుండగాని రాములు గౌడ్ గోపగాని రమేష్,ఉప్పుల నాగమల్లు,బొంకూరి మల్లేష్,గోపగాని వెంకన్న, నల్లబెల్లి వెంకన్న,బొజ్జ సాయికిరణ్,మల్లికార్జున్ బొంకూరి సాయి, అన్నెబోయిన సురేష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు గూడెం సర్పంచ్ లక్ష్మి వెంకటేష్ కు సన్మానం

ఆలేరు జనవరి 3 (ప్రజా జ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం తూర్పు గూడెం గ్రామ సర్పంచిగా ధూపాటి లక్ష్మి వెంకటేష్ ఇటీవల గెలుపొందడంతో



శనివారం కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించి ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జయరాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటేష్, ఆలేరు మండల అధ్యక్షులు కిష్టయ్య, నాయకులు వెంకటేష్ , గౌడ సంఘం అధ్యక్షులు రాములు, ఉపాధ్యక్షులు శంకరయ్య, బాలయ్య, బండిరాజు, సుదగాని సురేష్ ,లింగమయ్య, పండరి రాములు ,సత్యనారాయణ, నరసయ్య, మల్లేష్, ప్రభాకర్, నరేష్, సంపత్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# గొప్పలు చెప్పిన రుద్రమ చెరువు రిజర్వాయర్ ఎక్కడ?

## వెలుగు పల్లి లో గత బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగట్టిన కల్వకుంట్ల కవిత

తుంగతుర్తి, జనవరి 3,(ప్రజా జ్యోతి):
తుంగతుర్తి మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో ఉన్న రుద్రమ చెరువును రిజర్వుగా మారుస్తామని గత రైతన్నలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఆ తర్వాత ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం లో ఈ నియోజకవర్గంలో ఎన్నికైన ఎమ్మెల్యే సామెల్ పలు దఫాలుగా ఈ



ప్రభుత్వం రెండు ఎన్నికల్లో హామీలు గుప్పించి నేటికీ ఆచరణలో పెట్టకపోవడంపై తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బిఆర్ఎస్ నాయకుల పై తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జనం బాట కార్యక్రమంలో భాగంగా వెలుగుపల్లిలోని రుద్రమ చెరువును జాగృతి జిల్లా అధ్యక్షురాలు సూరారపు కృష్ణవేణి, నాయకులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించడం ఆ నాయకుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఈ చెరువు 700 ఎకరాల విస్తీర్ణంలో ఉందని, సుమారు ఒక కిలోమీటర్ నర మేరా కాల్వను తవ్వితే గోదావరి జలాలు ఈ చెరువులోకి వస్తాయని అన్నారు. ఆపరేషన్ మెయింటెనెన్స్ కింద పదేండ్లు పరిపాలించిన బిఆర్ఎస్ గాని రెండు సంవత్సరాలుగా పరిపాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక్క నిధులు రాకపోవడం శోచనీయమన్నారు. ఈ రిజర్వాయర్ నిర్మాణం జరిగితే ఆయకట్టులోని




చెరువును పరిశీలించి రిజర్వాయర్ చేస్తానని, లక్నవరం చేస్తానని చెప్పడం తప్ప చేసింది లేదని ఎద్దేవ చేశారు.మాటలు మాత్రమే కాదు చేతల్లో పనిచేయాలని, ఈ ప్రాంత రైతన్నల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రిజర్వాయర్లను కట్టే విధంగా చొరవ చూపాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు.

# ఆగిపోయిన 100 పడకల ఆసుపత్రి పనులు వెంటనే పూర్తి చేయాలి

## ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం ఎందుకు?

## తుంగతుర్తి నియోజకవర్గం ప్రజలను మోసం చేసిన నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం నేటి కాంగ్రెస్ ప్రభుత్వం

## వంద పడకల ఆసుపత్రి పనులపై కవిత ఆగ్రహం

తుంగతుర్తి, జనవరి 3,(ప్రజా జ్యోతి):
తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిర్మాణంలో ఆగిపోయిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను వెంటనే పూర్తి చేయాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర సమయంలో నిధులు రాక ఈ భవనం అర్ధాంతరంగా ఆగిపోయిందని అన్నారు. వంద పడకల ఆస్పత్రి నిర్మాణం సంవత్సరాలు గడుస్తున్న పూర్తి కాకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు.ఆస్పత్రి





అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనం బాట కార్యక్రమంలో భాగంగా శనివారం తొమ్మిదో నియోజకవర్గ కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను జాగృతి జిల్లా అధ్యక్షురాలు సూరారపు కృష్ణవేణి , జాగృతి నాయకులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం 2018లో నియోజకవర్గ పర్యటనకు వచ్చిన సందర్భంగా కేసీఆర్ 30 పడకల ఆసుపత్రిని వంద పడకలు చేస్తానని ఇచ్చిన హామీ మేరకు నాడు శంకుస్థాపన చేయగా.. తదనంతరం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే సామెల్ రెండుసార్లు శంకుస్థాపనలు చేసీ పనులు మొదలుపెట్టారని అన్నారు. అయినప్పటికీ ప్రభుత్వ నిర్లక్ష్యము కావచ్చు లేదా కాంట్రాక్టర్ కు సరైన పనులు నిలిచిపోవడం వల్ల ప్రజలకు సరైన వైద్యం పొందలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చు చేసినప్పటికీ నిర్మాణాన్ని పూర్తి చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

వెంటనే నిధులు విడుదల చేసి పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కవిత కోరారు. ప్రజారోగ్యంపై ప్రభుత్వ వైఖరి మారాలని ఈ సందర్భంగా హెచ్చరించారు.

అనంతరం సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులర్పించి, మండల పరిధిలోని కరివిరాల కొత్తగూడెం గ్రామంలో మారోజు వీరన్న విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

ఆలేరు జనవరి 3 (ప్రజా జ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయి గూడెం గ్రామంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతిని అంబేద్కర్ కమిటీ



ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లక్ష్మయ్య నరసయ్య , మాజీ పాల చైర్మన్ ఆంజనేయులు, విద్యా కమిటీ మాజీ చైర్మన్ నర్సయ్య, లక్ష్మయ్య, నరసయ్య ,అంజయ్య, సంగీ స్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నాకర్, సీనియర్ నాయకులు మల్లేష్, మురళి, రాజు,కాంగ్రెస్ నాయకులు శ్రీను, నరేష్, బిక్షపతి, భాస్కర్ ,సిద్ధులు ,ఆంజనేయులు ,సుశీల, లక్ష్మి ,రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శం.. సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు

### స్త్రీల విద్యాభివృద్ధికి జీవితాంతం కృషి చేసిన తొలి మహిళా ఉద్యమకారిణి -సర్పంచ్ అనిల్ కుమార్

గుండాల, డిసెంబర్ 03 (ప్రజా జ్యోతి):
వనిత వంటింటికే పరిమితం కాదని ఎలుగెత్తి చాటి, ఇంటింటికి వెళ్లి అక్షరాలను అందించి చీకట్లను తొలగించి తరతరాల జీవితాల్లో వెలుగులు నింపిన చదువుల తల్లి, గొప్ప సంఘ సంస్కర్త శ్రీమతి సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను గుండాల మండలం వస్తాకొండూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా



నిర్వహించారు.ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అంగన్వాడీ ఉపాధ్యాయినులను ప్రత్యేకంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లింగాల అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే ఆధునిక భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలని పేర్కొన్నారు. స్త్రీల విద్యాభివృద్ధికి జీవితాంతం కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి, స్త్రీ విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన మహానీయురాలని అన్నారు.స్త్రీ–పురుషులు, కుల–మతాలకు అతీతంగా విద్యనభ్యసించడం ప్రతి ఒక్కరి సహజ హక్కు అని ఆమె విశ్వసించిందని, "అందరూ చదవాలి... అందరూ సమానంగా బ్రతకాలి..." అనే ఆశయంతో సామాజిక విప్లవానికి నాంది పలికిన మాతృమూర్తి సావిత్రిబాయి అని కొనియాడారు. నాటి సమాజంతో పాటు నేటి సమాజంలోనూ సావిత్రిబాయి పూలే ప్రాముఖ్యత ఎంతో గొప్పదని, ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## వార్డులను క్రమపద్దతిలో ఏర్పాటుచేయాలి

### సామాజిక కార్యకర్త సయ్యద్ బషీరుద్దీన్

కోదాడ టౌన్ ,జనవరి 3 (ప్రజా జ్యోతి):
కోదాడ మున్సిపాలిటీ పరిధిలో వార్డులను క్రమపద్దతిలో ఏర్పాటుచేయాలని సామాజిక కార్యకర్త సయ్యద్ బషీరుద్దీన్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ అధికారులు ఇష్టం వచ్చినట్లుగా వార్డుల విభజన చేశారన్నారు. ప్రస్తుతం కోదాడ పట్టణం ఎంతో విస్తరించిందని, ఒకే దగ్గర ఉన్న కాలనీలను ఒకే వార్డుగా ఏర్పాటుచేయాలన్నారు. ఒక్కో వార్డుకు 1700 నుంచి 2 వేల ఓట్లు ఉండేలా విభజన చేయాలన్నారు. ఇష్టానుసారంగా విభజన చేయడం వలన అభివృద్ధి జరగదన్నారు. క్రమపద్దతి పాటించి, వార్డుల సంఖ్యను పెంచాలని కోరారు.

# మానవత్వానికి నిలువెత్తు ప్రతీక

కోదాడ టౌన్ జనవరి 3 (ప్రజా జ్యోతి):
కె .ఆర్ .ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల కోదాడలో ఎన్.ఎస్.ఎస్ విభాగం



ఆధ్వర్యంలో భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త ,మరియు రచయిత్రి , శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను కళాశాలలో జరుపుకోవడం జరిగింది. ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రోగ్రాం అధికారి, తెలుగు లెక్చరర్ వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో... కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ రణబోతు పిచ్చిరెడ్డి పాల్గొని ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... భారతదేశంలో అలుముకున్న చీకట్లను తొలగించడానికి విద్య అనే జ్యోతిని వెలిగించిన సంస్కర్తఅనీ, మహిళల కోసం ప్రత్యేక పాఠశాలలను దేశంలోనే ప్రథమంగా స్థాపించి, స్త్రీలలో ధైర్యాన్ని నింపి వారి చేతులతో పుస్తకాన్ని పట్టించి విద్యనే ఆయుధంగా మార్చిన మహనీయురాలు ఆమె అని ఆమె చేసిన పోరాటాన్ని మనము స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. భారతదేశంలో స్త్రీల విముక్తికి కలంతో ప్రశ్నించిన తొలి కవయిత్రి ఆమె. సమాజం స్త్రీని మౌనంగా ఉండమని ఆదేశించిన కాలంలో వారిలో ప్రశ్నించే తత్వాన్ని నింపి కుల వ్యవస్థను బ్రాహ్మణీయ ఆచారాలను స్త్రీలపై జరుగుతున్న అణచివేతను నిస్సంకోచంగా ప్రశ్నించేలా తీర్చిదిద్దింది. దేశంలోనే మొట్టమొదటి కమ్యూనిస్టు రచయిత్రిగా మహిళలలో ఉత్సాహాన్ని నింపి అనేకమందికి ధైర్యాన్ని ఇచ్చింది. దేశంలో భయంకరమైన ప్లేగు వ్యాధి సంభవించినప్పుడు రోగుల దగ్గరకు వెళ్లి వారికి సేవలు చేస్తూ వారిలో ధైర్యాన్ని నింపింది. ఈ సమాజంలో విద్యే



విముక్తికి మార్గమని, తన కలం తో సమాజాన్ని ప్రశ్నించి అందరికీ ఆదర్శమూర్తి అయింది. తదనంతరం కళాశాలలో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని విద్యార్థులు ఘనంగా సిబ్బంది సమక్షంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జి. యాదగిరి,వి. బలబీమ రావు, ఆర్.రమేష్,పి. రాజేష్, బి.రమేష్ బాబు, జి.వెంకన్న, కె.రామరాజు, జి.రవి కిరణ్, కె.సతీష్, జి. నాగరాజు, పి.తిరుమల, ఎస్. గోపి కృష్ణ, ఈ.నరసింహారెడ్డి, ఎస్.కె.ముస్తఫా, జె.తిరుపతయ్య, ఎస్.కె.ఆరీఫ్, కె. శాంతయ్య, ఎన్. జ్యోతిలక్ష్మి, ఆర్. చంద్రశేఖర్, ఎస్. వెంకటేశ్వర చారి, డి. మమత, డి.ఎస్. రావు, విద్యార్థులు మొదలగువారు పాల్గొన్నారు.

## రోడ్డుపై నీవు సరిగ్గా వెళ్తే నీవు దేశానికి బార్డర్లో సైనికుడి



ధర్పల్లి: జనవరి/ 4 (ప్రజా జ్యోతి) నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండలంరోడ్డు భద్రత వారోత్సవాలు జనవరి 1 నుండి 31 వరకు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించడానికి ధర్పల్లి బస్టాండ్ లో ఆటో డ్రైవర్ లకు, ద్విచక్ర వాహన దారులకు సరైన సూచనలు, అవగాహనకల్పిస్తున్నారు ధర్పల్లి ఎస్సై శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ. నీవు మద్యం సేవించి వాహనం నడుపుతూ ఎదుటి వ్యక్తులకు గాని వెహికల్ గాని యాక్సిడెంట్ చేస్తే అన్యంపుడ్ని మెరుగని వారికి కాలు చేయు విరిగి మెదడుకు తాకి మరణిస్తే వారి కుటుంబ సభ్యుల పరిస్థితి ఏమిటి? నీవు తాగితే ఎదుటి వారికి శిక్ష పడుతుంది కదా రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి, ప్రజల్లో రోడ్డు భద్రత గురించి చైతన్యం పెంచడానికి ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం వంటి నియమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అలాగే, రోడ్డు ప్రమాదాల్లో చనిపోయిన వారి కుటుంబాలకు సహాయం అందించడం, రోడ్డు భద్రత నియమాలు పాటించని వాహనదారులపై చర్యలు తీసుకోవడం వంటి కార్యక్రమాలు కూడా చేపడుతున్నారు

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

ఉప్లూర్ 1996-97 ఎస్ఎస్సి బ్యాచ్ చేయూత



కమ్మర్ పల్లి జనవరి 4,ప్రజా జ్యోతి కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామంలో వారితోపాటు కలిసి చదువుకున్న చిన్ననాటి తోటి స్నేహితుడు తోడేటి అజయ్ అనుకోకుండా హఠాత్ మరణం చెందడం జరిగింది.దీనితో వారి కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది, వారిది నిరుపేద కుటుంబం కావడంతో అతనితో పాటు కలిసి చదువుకున్న మిత్రులందరు (గర్ల్స్ అండ్ బాయ్స్ ) కలిసి ఆర్థిక సహాయం చేద్దామని ముందుకు వచ్చి 61500 రూపాయల నగదును వారి కుటుంబ సభ్యులకు భార్య అందించడం జరిగింది.అలాగే వారి కుటుంబానికి ఎటువంటి కష్టం రాకుండా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో 1996-1997 ఎస్ఎస్సి బ్యాచ్ సభ్యులు సర్పంచ్ ఏనుగందుల శైలేందర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి శ్రీనివాస్,తిరుపతి, డాక్టర్ అజీమ్, సాయి కృష్ణ ,తిరుపతి రెడ్డి , శ్రీనివాస్,తిరుమలేష్,దన్ రెడ్డి,మధు గౌడ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా ఏకార్ పాషా నియామకం



రెంజల్, జనవరి 04(ప్రజాజ్యోతి ): రెంజల్ మండలంలోని ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా ఏకార్ పాషాను ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెంజల్ మండలంలోని 15 గ్రామాల ఉపసర్పంచ్ లందరూ కలిసి ఏకగ్రీవంగా మండల ఉపసర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మండల ఉప సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు గా శ్రీనివాస్ గౌడ్,చీలం మానస రాకేష్, ప్రధాన కార్యదర్శి గా చరణ్ సింగ్, కార్యదర్శి గా నాగేష్, గౌరవ అధ్యక్షులు గా కూద్దుస్, సలహాదారుగా జాదవ్ సుశీల, గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ఏకార్పాషా మాట్లాడుతూ ఉప సర్పంచ్ల సమస్యల పరిష్కారానికై అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేసినటువంటి ఆయా గ్రామాల ఉప సర్పంచులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## నూతన పాలకవర్గాన్ని సన్మానించిన గోనరెడ్డి సంఘ సభ్యులు



సదాశివనగర్ జనవరి 4 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి పంచాయతీ నూతన పాలకవర్గాన్ని ఆదివారం గోనె రెడ్డి సంఘ సభ్యులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోనేరెడ్డి అధ్యక్షులు బొలిపల్లి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అన్ని రంగాలలో సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎర్ర విట్టల్, కార్యదర్శి చిట్కురి మహేందర్ రెడ్డి, కోశాధికారి ఎర్ర శ్రీకాంత్, సంఘ సభ్యులు మద్దుల రాములు, చిట్కూరి రాజేశ్వర్ రెడ్డి, రమేష్ రెడ్డి, నర్సారెడ్డి, ఎర్ర సంతోష్ రెడ్డి, వంగరాజు రెడ్డి మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు పోతంగల్ కలాన్ క్రీడాకారిణి ఎంపిక



గాంధారి, జనవరి 4 (ప్రజాజ్యోతి) గాంధారి మండలంలోని పోతంగల్ కలాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని అబ్దుల్ అలియా జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికై మండలానికి గర్వకారణంగా నిలిచింది. నారాయణపేట్ జిల్లాలో ఇటీవల నిర్వహించిన అండర్–14 హ్యాండ్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా జట్టుకు నాయకత్వం వహించిన ఆమె, జట్టు తృతీయ స్థానం సాధించడంలో కీలక పాత్ర పోషించినట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నాగరాజు తెలిపారు.మారుమూల గ్రామమైన పోతంగల్ కలాన్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటూ, ప్రతి రోజు ఉదయం, సాయంత్రం పాఠశాల ఆవరణలో ఫిజికల్ డైరెక్టర్ నాగరాజు మార్గదర్శకత్వంలో పట్టుదలతో క్రీడా శిక్షణ పొందుతూ హ్యాండ్‌బాల్‌లో నైపుణ్యం సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రంగారావు పేర్కొన్నారు. జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తూ ఆమె తనదైన ప్రతిభను చాటుకుందని తెలిపారు.ఈ నెల జనవరి 5 నుంచి 10 వరకు రాజస్థాన్ రాష్ట్రం చిత్తూరుగఢ్ జిల్లా పరోలీలోని జి.యు.పి.ఎస్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున అబ్దుల్ అలియా పాల్గొననున్నట్లు వివరించారు. జాతీయ స్థాయిలో రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్ అనుశ్రీ బాల్ రాజు, గ్రామస్తులు, యువకులు ఘనంగా అభినందించారు.

## సదాశివనగర్ సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా గణేష్ నాయక్



సదాశివనగర్, జనవరి4 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండల సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులుగా (యాచారం) సర్పంచ్ బానోత్ గణేష్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనకు వివిధ గ్రామాల సర్పంచులు శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన మండల ఫోరం అధ్యక్షుడు మాట్లాడుతూ...సర్పంచుల సమస్యల కోసం నిరంతరం కృషిచేసి వారికి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సంగ్యనాయక్, సీడీసీ చైర్మన్ ఇర్షద్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు లింగాగౌడ్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు సురేందర్ రాథోడ్, మాజీ వైస్ ఎంపీపీ రూపేందర్ రెడ్డి, దేవేందర్, విండో మాజీ అధ్యక్షులు సదాశివరెడ్డి, శంకర్ నాయక్, దేవేందర్, హరి,వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కవచ్ లో బాగంగా రాత్రి వాహన తనిఖీల్లో గంజాయి పట్టివేత

- ప్రజల రక్షణే కామారెడ్డి పోలీసుల లక్ష్యం - సిబ్బందిని అభినందించి క్యాష్ రివార్డు అందజేసిన జిల్లా ఎస్పీ - జిల్లా ఎస్పి యం రాజేష్ చంద్ర



కామారెడ్డి ప్రతినిధి జనవరి 3. (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, ప్రజల భద్రత లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన ఆపరేషన్ కవచ్ కార్యక్రమం గణనీయమైన ఫలితాలను ఇస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా అంతరాష్ట్ర దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు తగదల, గంజాయి రవాణా వంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టడంతో పాటు జిల్లాలో నేరలను అదుపులోకి తీసుకువస్తున్నారు. ఈ క్రమంలో రాత్రి వేళల్లో జిల్లా వ్యాప్తంగా ప్రతీ వాహనం కూడా తనిఖీ చేయబడుతున్నాయి.ఆపరేషన్ కవచ్ లో భాగంగా దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సన్నపల్లి చౌరస్తా వద్ద రాత్రి సమయంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీస్ బృందం అప్రమత్తంగా ఉంటూ ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయడం జరిగింది.ఈ క్రమములో హైదరాబాద్ వైపు వెళ్తున్న ఆటోను కూడా ఆపి అనుమానంతో పూర్తిగా తనిఖీ చేయగా అందులో ఏర్పడకుండా దాచిన గంజాయిని గుర్తించారు. వెంటనే ఆటోలో గంజాయిని తరలిసుతున్న ముగ్గురు నిందితులను పట్టుకొని దేవునిపల్లి పోలీస్ స్టేషన్ నందు అప్పగించగా, దేవునిపల్లి పియస్ అధికారులు వారిపై కేసు నమోదు చేసి ముగ్గురు నేరస్తులను అరెస్టు చేయడం జరిగింది. రాత్రి తీవ్ర చలిలోనూ విధులు నిర్వహిస్తూ అప్రమత్తతతో వ్యవహరించి గంజాయి రవాణా చేస్తున్న నేరస్తుల పట్టివేతలో కీలక పాత్ర పోషించిన 6 గురు పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించి క్యాష్ రివార్డుతో సత్కరించడం జరిగింది. వారి వివరాలు: 1. ఎల్. నరసయ్య (ఏఎస్ఐ, దేవునిపల్లి), 2. సుబ్బారెడ్డి (ఏఆర్ హెడ్ కానిస్టేబుల్), 3. రెడ్డి నాయక్ (ఏఆర్ హెడ్ కానిస్టేబుల్),4.సంతోష్ (ఏఆర్ కానిస్టేబుల్),5. బలరాం (ఏఆర్ కానిస్టేబుల్) 6. భూపతి (హోమ్ గార్డ్ – దేవునిపల్లి పీఎస్)ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,ప్రజల భద్రతే పోలీస్ శాఖ యొక్క ప్రధాన బాధ్యత అని తెలిపారు. రాత్రి సమయంలో చలిని కూడా లెక్కచేయకుండా ప్రజల రక్షణ కోసం ప్రతిరోజూ జిల్లా వ్యాప్తంగా రాత్రి సమయములో కూడా ముఖ్యమైన ప్రాంతాలను గుర్తించి ఆపరేషన్ కవచ్ ద్వారా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ తనిఖీల్లో భాగంగానే నర్సన్నపల్లి వద్ద తనిఖీ చేయగా గంజాయి పట్టివేత జరిగిందని పేర్కొన్నారు.జిల్లాలోని పోలీస్ సిబ్బంది పూర్తిస్థాయిలో విధులు నిర్వహిస్తూ నిబద్ధతతో పనిచేయడం ఎంతో సంతోషకరమని, విధి నిర్వహణలో చాకచక్యంగా వ్యవహరిస్తూ నేరస్తుల ప్రతీకదలికపై కఠినంగా వ్యవహరిస్తున్నారని ప్రశంసించారు. నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తే గౌరవం, గుర్తింపు, రివార్డులు వాటంతట అవే వస్తాయని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. జిల్లాలో విధి నిర్వహణలో ఉత్తమంగా పని చేసే పోలీస్ సిబ్బందికి తగిన అవార్డులు, రివార్డులు ఇకపై కూడా తప్పకుండా అందజేయబడతాయని జిల్లా ఎస్పీ తెలిపారు.జిల్లాలో గంజాయి, దొంగతనాలు మరియు ఇతర అక్రమ కార్యకలాపాలను అణచివేయడానికి జిల్లా పోలీస్ శాఖ నిరంతరం చర్యలు కొనసాగిస్తుంది. ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## మాజీ జెడ్పిటిసి హరలే తానాజీ రావు నాయకత్వంలో రిటైర్డ్ సీఐ చందర్ రాథోడ్‌కు ఘనంగా సన్మానం



గాంధారి, జనవరి 4 (ప్రజాజ్యోతి) గాంధారి మండలంలోని వెంకటాపూర్ తాండ–కంచరాయి తాండకు చెందిన రిటైర్డ్ ట్రాఫిక్ పోలీస్ సీఐ కేతావత్ చందర్ రాథోడ్ పదవి విరమణ చేసిన శుభసందర్భంగా ఆదివారం ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాంధారి మాజీ జడ్పీటీసీ హరలే తానాజీ రావు, మాజీ ఎంపీపీ రాధాబలరాం నాయక్‌లు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, పోలీస్ శాఖలో చందర్ రాథోడ్ అంకితభావంతో, నిజాయితీగా విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందారని ప్రశంసించారు. ప్రజాసేవలో ఆయన చేసిన కృషి ఆదర్శనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ సాయిరాం, సర్పంచ్ లక్ష్మణ్, మాజీ సర్పంచులు చందర్ నాయక్, అబ్దుల్ ఫారుక్, మల్లెబోయిన నారాయణ, బల్వంత్ రావు, మాజీ వైస్ చైర్మన్ బన్సీ లాల్‌తో పాటు నాయకులు దేవిసింగ్, రవి, బాలరాజ్, దాన సాయిలు, తుకారాం తదితరులు పాల్గొని చందర్ రాథోడ్‌కు అభినందనలు తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

- గంప గోవర్ధన్



మాచారెడ్డి ప్రతినిధి జనవరి 3. (ప్రజాజ్యోతి) మాచారెడ్డి మండలంలోని ఆదివారం అక్కాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బెల్లపు దేవరాజు తండ్రి మరియు అరిగే దశరథం తండ్రి గత వారం క్రితం మరణించారు. విషయం తెలుసుకున్న కామారెడ్డి మాజీ శాసనసభ సభ్యులు గంప గోవర్ధన్ వారి కుటుంబలను ఓదార్చి పరామర్శించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాచారెడ్డి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల బాలచంద్రం, మరియు పాల్వంచ మండల పార్టీ అధ్యక్షులు రాజా గౌడ్, పొన్నాల శ్రీకాంత్ రెడ్డి, గ్రామ మాజీ ఎంపీటీసీ బట్ట లత రమేష్, మాజీ ఉపసర్పంచ్ మోతుకు ఎల్లయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు చింత శ్రీనివాస్ రెడ్డి, యూత్ అధ్యక్షులు బాపురెడ్డి, మరియు నాయకులు బాబు, డి, లింగం వార్డు సభ్యులు బట్ట ఎల్లయ్య, గడ్డం శ్రీనివాస్, తోకల కిషన్, అబ్దుల్, ఖాన్ ఎజాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ జెండా ఆవిష్కరణ





నాగిరెడ్డిపేట్,జనవరి04(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని వాడి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ జెండా ఆవిష్కరించారు.ప్రతి సంవత్సరంలాగే ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి అనంతరం నూతన కమిటీ ఎన్నుకుంటామని దాంట్లో బాగంగా ఆదివారం ముదిరాజుల జెండాను ఆవిష్కరించి కమిటీని ఎన్నుకున్నట్లు ముదిరాజ్ మాజీ అధ్యక్షుడు మల్కు తిరుపతి తెలిపారు.ఆయన మాట్లాడుతూ ముదిరాజులు రాష్ట్రంలోనే అందరికంటే అధిక సంఖ్యలో ఉన్నామని ముదిరాజులంతా ఏకమైతే ఏదైనా సాధించవచ్చని,ముందు ముందు అన్ని రంగాల్లో ముదిరాజులు ముందుండాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మాజీ ఉపాధ్యక్షుడు నర్సింలు,మాజీ కోశాధికారి యదఃయ్య,ముదిరాజ్ సంఘ సభ్యులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.ముదిరాజ్ సంఘం నూతన కమిటీ.... అధ్యక్షులుగా అల్లూరి విష్ణువర్ధన్,ఉపాధ్యక్షులుగా పుట్టి రమేష్,అంతన్నగారి నర్సింలు,ప్రధాన కార్యదర్శిగా నాసంపల్లి గోపాల్,కోశాధికారిగా గుర్రాల శేఖర్, కార్యదర్శులుగా గడ్డం రమేష్,శాగంటి భవేష్,సలహాదారులుగా మల్కు రాజు, పోచమ్మల పవన్ కళ్యాణ్, పచ్చంటి చందర్, బాసారం దుర్గయ్య మన్నె శేఖర్ లను ఎకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు అల్లూరి విష్ణువర్ధన్ తెలిపారు.

## అయ్యప్ప మహా పడిపూజలో పాల్గొన్న ప్రముఖ బిల్డర్, విద్యాదాత, సంఘ సేవకులు

- విద్యా సంస్థల క్యాలెండరు ఆవిష్కరణ





బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 4 కామారెడ్డి జిల్లా కేంద్రంలో పలు విద్యాసంస్థల నిర్వాహకులు గురువేందర్ రెడ్డి శనివారం ఏర్పాటు చేసిన అయ్యప్ప మహా పడిపూజలో కామారెడ్డి జిల్లాలోని బీబీపేట మండలం జనగామ గ్రామానికి చెందిన ప్రముఖ బిల్డర్, విద్యాదాత, సంఘ సేవకులు తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి పాల్గొన్నారు. గురువేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న వివేకానంద బి టాపర్స్ పాఠశాల, శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాల, పిజెఆర్ స్ఫూర్తి డిగ్రీ కళాశాల, మంజీరా డిగ్రీ, పీజీ కళాశాల, కౌటల్య ఎడ్యుకేషనల్ అకాడమీ, ఎస్ ఏ వి సి ఒకేషనల్ కళాశాల తదితర విద్యాసంస్థల క్యాలెండర్ లను ఈ సందర్భంగా ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుభాష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ప్రతినిత్యం వారు ఉన్నత లక్ష్యాల వైపు అడుగు వేసేలా కృషి చేస్తున్న గురువేందర్ రెడ్డి ని అభినందించారు. ఈ విద్య జ్యోతి ఇలాగే కొనసాగుతూ కామారెడ్డి నుండి మరింత మంది విద్యార్థులను మేధావులుగా తయారు చేసి దేశానికి అందించాలన్నారు. అనంతరం అయ్యప్ప మాల ధారణ చేస్తూ 18 సంవత్సరాల పూర్తి చేసుకున్న గురువేందర్ రెడ్డి కి కంకణ ధారణ చేసి అయ్యప్ప స్వాములు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు, మంజీరా డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, లెక్చరర్ గోపాల్ రెడ్డి, జనగామ గ్రామ సర్పంచి మట్ట శ్రీనివాస్, ఎస్సార్ ఫౌండేషన్ సభ్యులు బీబీపేట మాజీ వైస్ ఎంపీపీ కప్పెర రవీందర్ రెడ్డి, అశోక్ గౌడ్, చాట్ల బాబు, ఒడ్డే సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోచారం రెడ్డి సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్ రెడ్డి



నాగిరెడ్డిపేట్,జనవరి04(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలో పోచారం గ్రామంలో ఆదివారం నూతన రెడ్డి సంఘాన్ని ఏర్పాటు చేసారు.రెడ్డి సంఘ అధ్యక్షుడిగా అకిరెడ్డిగారి శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గ్రామంలోని రెడ్డి సంఘం నాయకులు ఆయనను శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు.రెడ్డి సంఘం అభివృద్ధి కోసం కృషి చేయాలని సంఘ సభ్యులు తెలిపారు.

## బీర్కూరు మండల కేంద్రంలో లూయిస్ బ్రెయిలీ దినోత్సవం ఘనంగా నిర్వహణ



బాన్సువాడ ఆర్సీ, జనవరి 04 (ప్రజా జ్యోతి) బీర్కూరు మండల కేంద్రంలో ప్రపంచ ప్రఖ్యాత దృష్టి లోపితుల ఉపకారకుడు లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా లూయిస్ బ్రెయిలీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కుమ్మరి సాయిలు మాట్లాడుతూ, దృష్టి లోపితుల జీవితాల్లో వెలుగులు నింపిన మహానుభావుడు లూయిస్ బ్రెయిలీ అని కొనియాడారు. అక్షరజ్ఞానం, విద్య, స్వావలంబన దిశగా దృష్టి లోపితులకు మార్గదర్శిగా నిలిచిన బ్రెయిల్ లిపి ప్రపంచానికి ఆయన అందించిన అమూల్యమైన వరమని పేర్కొన్నారు.కార్యక్రమంలో వికలాంగులు అబ్దుల్ అహ్మద్, హైమాద్ హుస్సేన్, మొండి కిష్టయ్య, జోగు పీరయ్య, శంకరవ్వ, జక్కుల కిస్తవ్వ తదితరులు పాల్గొని లూయిస్ బ్రెయిలీ సేవలను స్మరించుకున్నారు. వికలాంగుల హక్కులు, సమాన అవకాశాలు, విద్యా–ఉపాధి రంగాల్లో మరింత ప్రోత్సాహం అందాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా బ్రెయిల్ లిపి ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ, వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వంతో పాటు సమాజం కూడా భాగస్వామ్యం కావాలని వక్తలు పిలుపునిచ్చారు.

## సిద్ధాపూర్ రిజర్వాయర్ ను పరిశీలించిన పోచారం కాసుల



బాన్సువాడ ఆర్ సి జనవరి0 4 (ప్రజా జ్యోతి)బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలంలోని సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాలరాజు కాంట్రాక్టర్ తో రిజర్వాయర్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యత లోపం లేకుండా చూడాలని సూచించారు.అనంతరం బాన్సువాడ గ్రామీణ మండలం కోనాపూర్ - హన్మాజీపేట్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ గిరిజన బాలికల గురుకుల పాఠశాల పనుల పురోగతిని పోచారం పరిశీలించారు.

## బాధితున్ని పరామర్శించిన ఉప సర్పంచ్



కమ్మర్ పల్లి జనవరి 4, ప్రజా జ్యోతి కమ్మర్ పల్లి మండలకేంద్రనికి చెందిన కరిపి కిషన్ ను గత మూడు రోజుల కిందట కుక్క కర వడం తో మెట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఆదివారం రోజున గ్రామ ఉపసర్పంచ్ అశోక్ పర్మార్శించారు ధైర్యంగా ఉండ అని చెప్పడం కూడా జరిగింది

# హలో కామ్రేడ్ ఛలో ఖమ్మం

– సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్



**సిద్దిపేట,జనవరి 04(ప్రజాజ్యోతి):-** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వంద సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా ఖమ్మం పట్టణ కేంద్రంలో జనవరి 18న ఐదు లక్షల మందితో జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా ప్రజలు,కమ్యూనిస్టు శ్రేణులు కదలి రావాలని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ పిలుపునిచ్చారు. ఆదివారం రోజున సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్లో పార్టీ నాయకులతో కలిసి బహిరంగ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ మాట్లాడుతూ దేశంలో నాడు స్వాతంత్రోద్యమం నుండి నేటి వరకు ప్రజల కోసం ఉద్యమించిన ఏకైక పార్టీ సిపిఐ అని,వంద సంవత్సరాల ఉత్సవాలు జరుపుకోవడం గర్వకారణమని,ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా సిద్దిపేట ప్రాంతం నుంచి కదలి వెళ్లాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల పైన పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఐ అని కార్మిక, రైతు, మహిళా, విద్యార్థి, యువజన హక్కుల కోసం నిరంతరం సిపిఐ ఉద్యమిస్తూనే ఉంటుందని అన్నారు. దేశంలో ఫాసిస్టు బీజేపీ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు.భారతదేశంలో ప్రజలను కులాలుగా, మతాలుగా విభజించి పాలించే బిజెపిని ఓడించాలన్నారు. కమ్యూనిస్టులు ఎక్కడున్నారని అనే వారికి ఖమ్మం లో జరిగే భారీ బహిరంగ సభ ద్వారా ఈ పాలకులకు బుద్ధి చెబుతామన్నారు. హలో కామ్రేడ్ ఛలో ఖమ్మం పేరుతో వేలాదిగా కదలి వచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.. ఈ పోస్టర్ ఆవిష్కరణలో కనుకుంట్ల శంకర్, కొమ్ముల భాస్కర్, బట్టు దయానందరెడ్డి,ఎడల వనేశ్, అందె అశోక్,కిష్టపురం లక్ష్మణ్, జేరిపోతుల జనార్ధన్,పిల్లి రజిని,జిల్లా కౌన్సిల్ సభ్యులు బన్సీలాల్,ఎస్కె హారిఫ్ మిట్టపల్లి సుధాకర్,బోనగిరి రూపేష్,శివలింగు కృష్ణ,సుదర్శన చారి,ఆది రంగారెడ్డి,స్వర్గం రాజేశం,సంగెం మధు,రామగళ్ల నరేష్,కర్ణాల చంద్రం,బంక రాజయ్య తదితరులు పాల్గొన్నారు...

# పద్మశాలీలకు అండగా ఉంటా: మాజీ మంత్రి హరీష్ రావు



**సిద్దిపేట,జనవరి 04(ప్రజాజ్యోతి):-** పద్మశాలీలకు అండగా ఉంటానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు ఆదివారం నాడు సిద్దిపేట జిల్లా పద్మశాలి సంఘం క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ పద్మశాలీల కష్టసుఖాలలో పాలుపంచుకొని అండగా ఉంటానని తెలిపారు. పద్మశాలిలకు చేనేత కార్మికులకు గత ప్రభుత్వం అండగా ఉందని నేత కార్మికులకు రుణమాఫీ, నూలు సబ్సిడీ, చేనేత బీమా, చేనేత మిత్రలాంటి పథకాలు ప్రవేశపెట్టి అండగా నిలిచిందని తెలిపారు. జిల్లా అధ్యక్షులు డాక్టర్ సతీష్ మాట్లాడుతూ పద్మశాలీలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఉన్నత స్థానంలో ఉండే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రతి ఒక్క పద్మశాలిలు ఉన్నతమైన చదువులు చదివి నలుగురు ఉపయోగపడే విధంగా ఉన్నత స్థానంనకు ఎదగాలని కోరారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో సిద్దిపేట జిల్లాలలో రాజకీయ పార్టీలకతీతంగా పద్మశాలీలు అత్యధికంగా కౌన్సిలర్లు అయ్యే విధంగా ప్రయత్నాలు చేస్తామని, సిద్దిపేటలో చేనేత కార్మికుని విగ్రహం త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బూర మల్లేశం, ఉపాధ్యక్షులు జోగు బిక్షపతి, ప్రచార కార్యదర్శి ముదిగొండ శ్రీనివాస్, కోఆర్డినేటర్ వంగర శ్రీశైలంలు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి గ్రామంలో శ్రమదానం కార్యక్రమం
# నిర్వహించిన సర్పంచ్ రాజాగారి రేణుక రాజా గౌడ్





**రాయపోల్, జనవరి 4 (ప్రజా జ్యోతి):-** రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ రాజా గారి రేణుక రాజా గౌడ్ ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధి లక్ష్యంగా శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధులు యువకులు చురుకుగా శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని వార్డుల్లో, పరిసర ప్రాంతాలను శుభ్రం చేస్తూ పరిశుభ్రతకు పెద్దపీట వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజా గారి రేణుక మాట్లాడుతూ, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. ప్రజలు స్వచ్ఛతపై అవగాహన పెంచుకుని గ్రామాభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ శ్రమదానకార్యక్రమం గ్రామ ప్రజల్లో మంచి స్పందనను పొందింది. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని గ్రామ సర్పంచ్ అన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మర్యాల స్వామి, సిపి శోభ, ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి గ్రామ యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచుల
## ఉప-సర్పంచుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నా ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్

– మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ చంద్రశేఖర్







**జహీరాబాద్, జనవరి 04( ప్రజా జ్యోతి న్యూస్ )** న్యాలకల్ మండల్ ముంగి చౌరస్తా ఎస్ ఆర్ కె ఫంక్షన్ హాల్ లో జరిగిన నూతన సర్పంచుల సన్మాన సభలో మాజీ మంత్రివర్యులు డా॥ఎ.చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడుతూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.. మరియు అన్ని విధాలుగా అన్ని సంక్షమా పథకాలను మీ గ్రామాలలో ప్రజలకు మీరు ఇచ్చిన వాగ్దానాలను కచ్చితంగా అందరికి అందించే బాధ్యత నేను తీసు కొంటాను ఎవరు అధైర్యపడవద్దు ఎవరికీ బయపడవలసిన అవసరం లేదు ఏ చిన్న సమస్య ఎదురైన నాకు తెలిసిన వెంటనే మీ ముందు ఉంటాను అని వారు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ ఛైర్మెన్ రామలింగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి, మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాక్సూద్ అహ్మద్, నరసింహా రెడ్డి, జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు కండేం. నర్సింలు, మాజీ జడ్పీటీసీ భాస్కర్ రెడ్డి, ఏ.యం.సి వైస్ ఛైర్మన్ తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్, సామెల్, కేతకి సంగమేశ్వర ఆలయ కమిటీ ఛైర్మన్ చంద్రశేఖర్ పాటిల్, పాక్స్ ఛైర్మెన్ సిద్ది లింగయ్య స్వామి, మాజీ ఎంపీటీసీ అశోక్, రాష్ట్ర మాజీ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు రాంమోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు హెగ్గెల్లి రాములు, శుక్లవర్ధన్ రెడ్డి, జేజే జావీద్, ఖాజా, మొయిజ్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల సొంతింటి కలను నిజం చేస్తున్న కాంగ్రెస్

– దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి
– జప్తిలింగారెడ్డి పల్లిలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశంలో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి
– కాంగ్రెస్ ప్రభుత్వం లో శరవేగంగా దుబ్బాక అభివృద్ధి





**తొగుట, జనవరి 04 (ప్రజాజ్యోతి):** గోడులేని నిరుపేదల సొంతింటి కలను కాంగ్రెస్ పార్టీ నిజం చేస్తుందని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తొగుట మండలంలోని జప్తిలింగారెడ్డి పల్లి గ్రామంలో ఆదివారం కమ్మరి అనంతుల లక్ష్మ నాగభూషణం ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పల్లెలో నిరుపేదల స్వంత ఇంటి కలను నిజం చేయడంలో నాడు నేడు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో దుబ్బాక నియోజకవర్గ అభివృధి సంక్షమం శరవేగంగా దూసుకుపోతుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజలకు సంక్షమ పథకాలను అందిస్తున్నామని, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రైతులకు రుణమాఫీ, అర్హులకు రేషన్ కార్డులను అందజేయడం వంటి పథకాలు అమలు చేసి ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం గా నిరూపించిందని కొనియాడారు. త్వరలో జరుగబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అధిష్టానం ఎవరికి అవకాశం కల్పించినా పార్టీ శ్రేణులు కలిసి కట్టుగా పని చేసి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి పార్టీ అభ్యర్థులను గెలిపించుకొనేలా నాయకులు కృషి చేయాలని సూచించారు. అనంతరం మండలంలోని తుక్కాపూర్ గ్రామానికి చెందిన లింగాల స్వామి కి 25 వేల రూపాయలు, కాన్గల్ గ్రామానికి చెందిన బత్తుల యాదయ్యకు 60 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎల్లారెడ్డిపేట ఉప సర్పంచ్ ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఎల్లారెడ్డిపేట గ్రామంలో వార్డు మెంబర్ గా బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో గెలిచి ఉపసర్పంచ్ గా ఎన్నికైన మహ్మద్ గౌస్ ఆదివారం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిరుపేదల సంక్షమానికి కృషి చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందించి పేదల పక్షన నిలిచిందని, మైనారిటీలకు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే న్యాయం జరుగుతుందనే నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరడం జరిగిందన్నారు. శ్రీనివాస్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, తొగుట మండల మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), సర్పంచుల ఫోరం అధ్యక్షులు పిట్ల సత్తయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొంగరి నర్సింలు, సర్పంచ్ లు కనకయ్య, చిక్కుడు మస్టి కళావతి స్వామి, గొడుగు జయమ్మ నర్సింలు, రాంపురం రమేష్, ఉపసర్పంచ్ నూనె శ్యామల, వార్డ్ సభ్యులు బి.స్వామి గౌడ్, లావణ్య, బాలరాజు, రామవ్వ, పద్మ, సీనియర్ నాయకులు చిలివేరి రాంరెడ్డి, భూపాల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, చందా సత్తయ్య, ఆత్మకూరి రాజు, భూపాల్ రెడ్డి, రవి, కొండల్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ లు బ్రహ్మనందం రెడ్డి, ప్రవీణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల
# ముసాయిదాలో తప్పుల తడాఖా సిపిఐ ఆరోపణ



**జహీరాబాద్, జనవరి 04( ప్రజా జ్యోతి న్యూస్ )** జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చీపడుతున్నటువంటి ఎన్నికల ముసాయి దాలు చాలావరకు తప్పులు దొర్లయని సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ ఆరోపించారు. ఎన్నికల ముసాయిదా ప్రక్రియలు తప్పుల తడాఖా ఉందని వాటిని సవరించాలని ఆదివారం రోజు మున్సిపల్ కమిషనర్ కి సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ మరియు సిపిఐ డివిజన్ కార్యదర్శి కే నర్సింలు ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జహీరాబాద్ పట్టణంలో 37 వార్డుల్లో మున్సిపల్ ఎన్నికల ముసాయిదాలు తప్పులు దొర్లయ అని అన్నారు. అధికారులు చేసిన తప్పిదం వల్ల వార్డుల్లో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. వార్డుల్లో కొన్ని పేర్లు వేరే వార్డు లోకి పోవడం మరికొన్ని డిలీట్ అవ్వడం జరిగిందని దానివలన ప్రజల ఓటు ఎక్కడుందో తెలియక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం టైం ఇవ్వకుండా ఆగ మేఘాల మీద ఎన్నికల ముసాయిదాను నిర్వహించడం ఎంతవరకు సమంజసమని వేరే వేరే నియోజకవర్గం వేరే వేరే మండలంలో మరి వివిధ గ్రామాల్లో ఉన్న ప్రజల ఓట్లు ఒక పట్టణంలో విలీనం చేయడం ఎంతవరకు కరెక్ట్ అని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల తప్పిదం వల్ల ఈ రోజు వేరేవేరే నియోజకవర్గం అక్కడ మండలాల్లో నుండి ఓటర్లు జహీరాబాద పట్టణంలో విలీనం చేయడం సరి కాదని వాటిని వెంటనే పెంచాలని ఒక్కొక్క కుటుంబంలో ఒక్కొక్క కుటుంబానికి సంబంధించిన ఓట్లు మొత్తం కూడా గల్లంతయితే మరి ప్రజల సమస్య ఏమిటంటే అన్నారు. మున్సిపల్ అధికారుల దగ్గరకు వెళ్లి అధికారులను నిలదీయడంతో తప్పులు ఉన్న వాటిని సవరించుకోవడానికి మీరు మున్సిపల్ కు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ చెప్పడం జరిగింది. కానీ ఒకవేళ ఎన్నికలు వచ్చిన సందర్భంలో మరి ఈ యొక్క ముసాయిదాలో పేర్లు గల్లంతైన వారు రేపు ఎన్నికలు వచ్చిన సందర్భంలో మరి వారు ఓటు వేయడానికి వెళ్ళినప్పుడు మీకు ఓటర్ లిస్ట్ లో పేరు లేదని పంపడం జరుగు తుందని ప్రజలు భయభ్రాంతులకు గురవు తున్నారు. వివిధ వార్డుల్లో గ్రామాల్లో మండలాల్లో నియోజకవర్గం వచ్చిన పేర్లతో పట్టణ ప్రజలు సతమతమవుతున్నారని అన్నారు. తప్పులున్న వాటిని వెరిఫికేషన్ చేసి మళ్లీ మేము పై అధికారులకు పంపిస్తామని అధికారులు చెబుతున్నారు. కానీ సమయం లేదు ఒకవేళ తప్పులున్న పేర్లను సవరించ డానికి దరఖాస్తు మున్సిపల్ కు చేసుకున్న ప్పటికీ మరి ఎన్నికల్లో ఆ పేర్లు రాకపోతే దానికి పూర్తి బాధ్యులు ఎవరని వారన్నారు. అందుకని జహీరాబాద్ పట్టణంలో 37 వార్డుల్లో ఏ వార్డులో అయితే పేర్లు తప్పిదాలు తొర్లాయో వాటిని మరి పదో తారీకు లోపల సవరించి ఎక్కడెక్కడ ఏయే వార్డులో పేర్లు కటింగ్ అయ్యాయో ఆ యొక్క వార్డుల్లో ఆ కటింగ్ అయినవారికి మరి పేర్లు నమోదు అయ్యేలా చూడాలని మరి మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయం ముందు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ధర్నాకు దిగుతామని వారు హెచ్చరించారు.

## తపాలా శాఖలో 32 ఏళ్ల
# అంకితభావ సేవకు ఘన వీడ్కోలు

– జెగ్గా చంద్ర గౌడ్ పోస్ట్‌మ్యాన్ పదవీ విరమణకు సన్మానం



**వెల్దుర్తి ప్రజాజ్యోతి జనవరి 4** వెల్దుర్తి పట్టణానికి చెందిన జెగ్గా చంద్ర గౌడ్ మెదక్ తపాల శాఖలో 12 సంవత్సరాలు మరియు వెల్దుర్తి తపాల శాఖలో 20 సంవత్సరాలు పోస్ట్‌మ్యాన్‌గా సేవలందించి ఆదివారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా వెల్దుర్తి బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తపాలా శాఖ అధికారులు, సహ ఉద్యోగులు, పట్టణ ప్రముఖులు, కుటుంబ సభ్యులు పాల్గొని ఆయన సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో నిబద్ధత, నిజాయితీతో ప్రజలకు సేవలందించిన జెగ్గా చంద్ర గౌడ్ ఆదర్శవంతమైన ఉద్యోగిగా గుర్తింపు పొందారని వారు తెలిపారు. సుదీర్ఘకాలం ప్రజలతో మమేకమై పనిచేసిన ఆయన సేవలు తపాలా శాఖకు గర్వకారణమని,ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా సుదీర్ఘకాలం తపాలా శాఖలో పనిచేసిన ఆయన సేవలు ప్రశంసనీయం అని తెలిపారు. అనంతరం జెగ్గా చంద్ర గౌడ్‌కు శాలువాతో ఘనంగా సన్మానం చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.



# జాతీయ స్థాయికి కుకునూరుపల్లి విద్యార్థిని



**కొండపాక డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి):-** మండల కేంద్రమైన కుకునూరు పల్లి జెడ్పిహెచ్ఎస్ కి చెందిన విద్యార్థిని వాలీబాల్ క్రీడలో జాతీయ స్థాయికి ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు రాజకుమార్ తెలిపారు.స్థానిక పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మహిరఅనే విద్యార్థిని జాతీయస్థాయిలో వాలీబాల్ ఆడడానికి ఎన్నికైనట్లు తెలిపారు.మహిరాను ఉపాధ్యాయులు అభినందించారు. పాఠశాల నుండి జాతీయ స్థాయికి ఎంపిక అయినందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను గ్రామస్తుల అభినందించారు.


## 13 నుండి శంభు
# లింగేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాలు



**కొండపాక: జనవరి 4 (ప్రజా జ్యోతి):-** కొండపాక మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో గల ప్రసిద్ధ స్వయంభూ శంభు లింగేశ్వర ఆలయంలో ఈ నెల 13 తేదీ నుండి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించబడనున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరగనున్నాయి. ఉత్సవాలకు సంబంధించిన పోస్టల్లను ఆలయ కమిటీ సభ్యులు ప్రదర్శించారు

## మృతుని కుటుంబానికి
# ఆర్థిక సహాయం అందజేత

– మండల ప్రజా ప్రతినిధులు



**మర్కూక్ జనవరి 04(ప్రజాజ్యోతి)** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన గంగమొల్ల నర్సింలు(60) అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ పాండు గౌడ్,సర్పంచ్ భవాని బాలకిషన్,మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,ఉప సర్పంచ్ జట్టు సుధాకర్ ఆదివారం రోజు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు.వారితోపాటు సిలివేరి కిష్టయ్య గౌడ్,మ్యాకల శ్రీనివాస్,కొండనోళ్ల కర్ణాకర్, రవి,కుమ్మరి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులకు ఘన సన్మానం

- బీసీలంతా ఏకమైతేనే రాజ్యాధికారం
- 42 శాతం రిజర్వేషన్లలో అమలులో కేంద్రం విఫలం
- స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల చాటాం
- విశ్రంత ఉద్యోగి మధుసూదన్ రావు
- బిసి సంఘం కన్వీనర్ రాజ్ కుమార్







**తాండూరు జనవరి 4 ప్రజా జ్యోతి :** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని పోలీస్ శాఖలో ఏఎస్పీగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన మధుసుదన్ రావు, బీసీ సంఘం నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ విమర్శించారు. ఆదివారం రోజు తాండూరు పట్టణంలోని ఎంపిటి ఫంక్షన్ హాల్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్పంచుల సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్రాంత ఉద్యోగి మధుసూదన్ రావు, ప్రముఖ వైద్యుడు డాక్టర్ జయ ప్రసాద్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లోని పలు గ్రామాలకు చెందిన సర్పంచ్లకు శాలువతో సన్మానించి మెమొంటోళ్లను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గం సత్తా ఏంటో స్థానిక సంస్థల ఎన్నికలలోనే నిరూపించామని చెప్పారు. రానున్న మున్సిపల్ ఎన్నికలతో పాటు సార్వత్రిక ఎన్నికలలో సైతం బీసీల సత్తా చాటాల్సిన అవసరం ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం ప్రతినిధులు వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు,ఉపసర్పంచులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చిన ఆదాని ఫౌండేషన్

- హర్షం వ్యక్తం చేసిన సర్పంచ్, ఉప సర్పంచ్
- ఓగిపూర్ కొత్త కాలనీలో మంచినీటి ట్యాంకు ఏర్పాటు



**తాండూరు జనవరి 4 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం ఓగిపూర్ గ్రామంలోని కొత్త కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యలను తీర్చడం కోసం ఆదాని ఫౌండేషన్ ప్రతినిధులు ముందుకు రావడం సంతోషకరమని గ్రామ సర్పంచ్ నారాయణ, ఉప సర్పంచ్ విష్ణు వర్ధన్ రెడ్డి, స్థానిక పెద్దలు హర్షవర్ధన్ రెడ్డిలు గుర్తు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో గ్రామంలోని కొత్త కాలనీ ప్రజలు మంచినీటి సమస్యతో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఆదాని ఫౌండేషన్ ప్రతినిధి నాగార్జున సహాకారంతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మంచినీటి ట్యాంకు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. అలాగే తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామ ప్రజలకు మంచినీటి సమస్య రాకుండా ఉండేందుకు గాను ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన జగ్గప్ప పటేల్, బస్వరాజ్, గుండప్ప, శశి స్వామి, ఖయ్యూం, హసేన్ మియా, హుస్సేనప్ప శానప్ప, జగప్ప తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సుభానయ్య కుటుంబ సభ్యులకు

# 21 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసిన పూర్వ విద్యార్థులు



**పరిగి, జనవరి 04 (ప్రజాజ్యోతి) :** పరిగి మండలం బసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సుభానయ్య ఇటీవల పరిగిలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆదివారం సుభానయ్య కుటుంబ సభ్యులను పూర్వ విద్యార్థులు పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పరిగి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నెంబర్ 2లో 2002-2003 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు అందరూ కలిసి 21,000 రూపాయలను సుభానయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదంలో తమ మిత్రుడు సుభానయ్య మృతి చెందడం బాధాకరమని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని వారు చెప్పారు. పూర్వ విద్యార్థులంతా కలిసి తమకు తోచినంత సహాయం ఆ కుటుంబానికి అందజేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బసిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ మొగిలిగిద్ద మంజుల శ్రీశైలం, మాజీ సర్పంచ్ సూరప్ప, వార్డు సభ్యులు శ్రీనివాస్, హనుమంత్, ఫయాజ్, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు



ఆర్.శ్రీశైలం, డి.ఎల్లయ్య, ఎం.సత్యనారాయణ పూర్వ విద్యార్థులు పర్షమోని బాబు, రాజశేఖర్, శ్రీనివాస్, మల్లేష్, రవి, వెంకటేష్, అప్సర్, ప్రవీణ్, నరసింహ, బాబా, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘం కౌన్సిలర్‌గా పోటీలో ఉంటాం

- 24వ వార్డుకు చెందిన అనితా, రమేష్ దంపతులు



**తాండూరు జనవరి 4 ప్రజా జ్యోతి :** మా కుటుంబానికి అవకాశం ఇస్తే తాండూర్ పురపాలక సంఘంలోని 24వ వార్డు నుంచి కౌన్సిలర్గా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని తాండూరు పట్టణానికి చెందిన అంతారం అనితా,అంతారం(టైలర్) రమేష్ దంపతులు చెప్పారు. ఎన్నో ఏండ్లుగా 24వ వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సేవలో ఉన్నామని గుర్తు చేశారు. ప్రస్తుతం జరగనున్న పురపాలక సంఘం ఎన్నికలలో 24వ వార్డు నుండి ప్రాతినిధ్యం వహించేందుకు వార్డు ప్రజలు మాకు అవకాశం కల్పిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తాండూర్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలుగా పనిచేసేందుకు మేము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. వార్డు ప్రజల సహకారంతో మేము తప్పనిసరిగా పోటీలో ఉంటామని అనితా, రమేష్ దంపతులు చెప్పారు.

# 19వ వార్డులో అక్రమ ఓటర్లు చొరబడ్డారు!




- 1650 ఓటర్లు ఉంటే 2250కి చేరిక
- వార్డులో లేని ప్రజలు ఎక్కడినుండి వచ్చారు
- అధికారులకు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకుడు
- జుంటు పల్లి వెంకటేష్

**తాండూరు జనవరి 4 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో జనాభాను మించిన ఓటర్ల జాబితా ఉందని బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి జుంటుపల్లి వెంకటేష్ ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలోని 19వ వార్డులో అక్రమంగా నమోదైన ఓటర్లను జాబితా నుంచి తక్షణమే తొలగించాలని మున్సిపల్ అధికారులకు ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో నివాసం ఉంటున్న జనాభాను మించిన ఓటర్ల జాబితా సిద్ధం చేయడం ఏంటని అధికారులను ప్రశ్నించారు. కర్ణాటక రాష్ట్ర సరిహద్దు ప్రాంతం చిత్తాపూర్, చించోలి, సేడం గ్రామాలకు చెందిన కనడ వాసులకు ఓటర్ల జాబితా లో చేర్చారని గుర్తు చేశారు. గతంలో ఉన్న ఓటర్ల సంఖ్య 1650 ఉంటే ప్రస్తుతం 2250కి చేరడంపై అనుమానాలకు తావిస్తుందని ఆందోళన వ్యక్తం



పరిచారు. కేవలం ఒకే వర్గానికి చెందిన వ్యక్తులే అధికంగా ఓటర్ల జాబితాలో ఉన్నారని చెప్పారు. అక్రమంగ ఓటర్ల జాబితాలో చేర్చడం వెనక ఎవరి పాత్ర ఉందో అధికారులు తెల్చాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరం మా

- శారద హాస్పిటల్ యజ్ఞ ఫౌండేషన్
- సర్పంచ్ బోయిని అంజిలయ్య, ఉప సర్పంచ్ లహల్ బహదూర్ శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించారు.








**కులకచర్ల, జనవరి 04 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్ర పరిధిలోని పుట్టపహాడ్ గ్రామంలో మా శారద హాస్పిటల్ యజ్ఞ పౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం సర్పంచ్ బోయిని అంజిలయ్య మాట్లాడుతూ యజ్ఞ పౌండేషన్ వారు మా గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు గ్రామంలో 200 మందికి పైగా ఉచిత వైద్యంతోపాటు మందులు రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మా శారద హాస్పిటల్ బృందం వార్డు మెంబర్లు జే విష్ణువర్ధన్, చిల్ల రవి, ఎస్ బాలరాజ్, కర్రె గోపాల్ గౌడ్, జక్కులపల్లి కృష్ణయ్య, ఎస్ శ్రీనివాస్, సంగరమోని శ్రీను, తల్లారి బుగ్గయ్య, ఎండి రషీద్ వడ్డే వెంకటయ్య, బోయిని కేశవులు, కారోబర్ రాములు, గ్రామ పెద్దలు యువకులు నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# సంజీవ్ నగర్‌గా గ్రామ పేరు మార్పుతో పాటు సంజీవ స్వామి ఆలయ భూములను పరి రక్షించాలి

- ముకుంద నాగేశ్వర్, టీజేఏసీ చైర్మన్, వికారాబాద్ జిల్లా

**పరిగి, జనవరి 04 (ప్రజా జ్యోతి) :** దొంగ ఎంకేపల్లి గ్రామం పేరును సంజీవ్ నగర్‌గా మార్చడంతో పాటు ఆ గ్రామంలోని సంజీవ స్వామి దేవాలయ భూములను పూర్తిస్థాయిలో పరిరక్షించాలని టీజేఏసీ వికారాబాద్ జిల్లా చైర్మన్ ముకుంద నాగేశ్వర్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన ఈ మేరకు డిమాండ్ చేశారు. దొంగ ఎంకేపల్లి గ్రామ పేరు మార్పు అంశాన్ని శాసనసభలో ప్రస్తావించిన పరిగి ఎమ్మెల్యే మాటలను స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. అదే విధంగా సంజీవ స్వామి దేవాలయ అభివృద్ధితో పాటు సుమారు 100 ఎకరాల మేర ఉన్న ఆలయ భూములను గుర్తించి దేవాదాయ శాఖకు అప్పగించేలా శాసనసభ వేదికగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామ ప్రజల కోరిక మేరకు దొంగ ఎంకేపల్లి గ్రామ పేరును అధికారికంగా సంజీవ్ నగర్‌గా మార్చాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పరిగి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి, ఆలయానికి సంబంధించిన భూములను పరిరక్షించేలా దేవాదాయ శాఖ తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. దేవాలయ భూములు అన్యాక్రాంతం కావడానికి కారణమైన వ్యక్తులు, సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. దేవాదాయ శాఖకు చెందిన భూములను ప్రజలు కొనుగోలు చేయడం లేదా ఆక్రమించుకోవడం చేయరాదని ఆయన హెచ్చరించారు. ఉత్తర తెలంగాణలో ఒక ఆంజనేయ స్వామి దేవాలయానికి చెందిన భూముల్లో మూడు తరాలుగా నివసిస్తున్న ఇండ్లను కూడా ఖాళీ చేయించి దేవాదాయ శాఖ తిరిగి



స్వాధీనం చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. అందువల్ల భూముల కొనుగోలు, కాస్తుల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దేవాలయాల అభివృద్ధి, ఆలయ భూముల పరిరక్షణ బాధ్యత ప్రభుత్వంతో పాటు ప్రతి పౌరుడిదేనని పేర్కొంటూ, ప్రజలంతా ఆలయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ముకుంద నాగేశ్వర్ తెలిపారు.

## భరత్ నగర్ హరిహర క్షత్రంలో లక్ష తులసీ అర్చన

- ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ తూమ్ శ్రావణ్ కుమార్



**కూకట్ పల్లి, జనవరి 04 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవ ర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలో గల భరత్ నగర్ హరిహర క్షత్రంలో ఆదివారం నిర్వహించిన లక్ష తులసీ అర్చన కార్యక్రమంలో మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ప్రసాద్ రెడ్డి, వి.కే. రావు, పవన్ రెడ్డి, సాంబ శివారెడ్డి, మనోహర్ రెడ్డి, సాయిరెడ్డి, బళ్లారి విజయ్, సురేష్, నాగరాజ్, నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణ కాలనీలో గత 40 సంవత్సరాలుగా అభివృద్ధి పనులను విజయవంతంగా నిర్వహిస్తున్నాం

రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి



**కూకట్ పల్లి, జనవరి 04 (ప్రజాజ్యోతి) :** గత 40 సంవత్సరాలుగా రామకృష్ణ కాలనీలో వివిధ అభివృద్ధి పనులను విజయవంతంగా నిర్వహిస్తున్నామని రామకృష్ణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోగల పనిచేసే వివిధ కార్మికులకు ప్రతి సంవత్సరం శాలువాతో సన్మానించి మెమొంటో, బహుమతులు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి, కార్యదర్శి రామచంద్రరావు మాట్లాడుతూ రామకృష్ణ కాలనీలో గత 40 సంవత్సరాల నుంచి వివిధ ప్రభుత్వ అధికారులు, కార్మికులు ఎంతో విజయవంతంగా పనులు నిర్వహిస్తున్నారని, అలాంటి కార్మికులను మేము సన్మానించడం మాకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి.ప్రసాద్, చంగల్రెడ్డి, శ్రీధర్ రావు, లక్ష్మనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, సూర్యనారాయణ, కిషోర్, పురుషోత్తం, కె.వి. రావు, రవి కిరణ్, నరేందర్ రెడ్డి, సునీల్ పటేల్, రాఘవేందర్, ప్రత్యేకంగా కిరణ్ పంతులు విచ్చేసి కేక్ కట్ చేసి కార్మికులకు అందజేశారు. ఇలాంటి కార్యక్రమము నిర్వహించడం ఈ కాలనీలో ఎంతో శుభకారణంగా ఉంటుందని కిరణ్ పంతులు తెలియజేశారు. కాలనీకి కార్మికులు మాకు బలమని, ప్రజలు మా బలగంగా భావిస్తూ ఎంతో విజయవంతంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న సోదరులకు, సోదరీమణులకు, కాలనీవాసులకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## కేర్ అండ్ క్యూర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

- ప్రతి ఒక్కరు మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలి
- బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ ఎన్.వంశీ



**కూకట్ పల్లి, జనవరి 04 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి పటేల్ కుంట పార్కు దగ్గర కేర్ అండ్ క్యూర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, తదితర వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ ఎన్.వంశీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మూడు నెలలకోసారి వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. వైద్యుల సూచనల మేరకు తగిన మందులు వాడాలనీ పోషక విలువలున్న ఆహారం తీసుకొని, ప్రతి రోజు తప్పనిసరిగా వ్యాయామం చేయాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య సంఘం జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ఇలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, తమ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి సరైన సమయంలో వైద్య పరీక్షలు చేయించుకొని డాక్టర్ సలహా మేరకు సరైన మందులు వాడితే ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని ఆయన తెలిపారు. వ్రంధ వైద్య పరీక్షలు చేశారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది

**కూకట్ పల్లి, జనవరి 04 (ప్రజా జ్యోతి) :** సమస్యలు ఏవైనా ఎంత పెద్దవైన వాటి పరిష్కారమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. కెపిహెచ్బి కాలనీ డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్లో ఆదివారం స్థానికుల ఆహ్వానం మేరకు సమస్యలపై అయన పాదయాత్ర నిర్వహించారు. ముఖ్యంగా కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు కాలనీ పరిధిలో ఉన్న దాదాపు 80% పార్కు స్థలాలు కబ్జా అయ్యాయని ప్రజలు రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన వెంటనే హైడ్రా ఇన్స్పెక్టర్ తో రమేష్ ఫోన్లో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా లేఅవుట్ పరిధిలోని పార్కు స్థలాలు అన్నింటిలో ఆక్రమణలను తొలగించి ఫెన్సింగ్ వేసి రక్షణ కల్పించాలని రమేష్ హైడ్రా అధికారులకు సూచించారు. మౌలిక సదుపాయాలైన రోడ్లు, వీధిదీపాలు, తాగునీటి సమస్యను కూడా పరిష్కరిస్తామని కాలనీవాసులకు ఆయన హామీ ఇచ్చారు. అనంతరం కెపిహెచ్బి కాలనీ రమ్య గ్రౌండ్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పాల్గొని విజేతలకు



రమేష్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళ నాయకురాలు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ సంక్షేమ సంఘం అభ్యున్నతి కోసం కృషి చేస్తా.

### నూతన అధ్యక్షులు, రామగిరి ఆది మల్లయ్య

ఎండపల్లి,జనవరి 4 (ప్రజా జ్యోతి),
మాదిగ కుల సంక్షేమ సంఘం అభ్యున్నతి కోసం కృషి చేస్తానని అధ్యక్షులు, రామగిరి ఆది మల్లయ్య అన్నారు, మండలంలోని చర్లపల్లి గ్రామంలో, మాదిగ కుల సంక్షేమ సంఘ భవన ప్రాంగణంలో కుల సంఘం సభ్యులు, పెద్దల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది, మాదిగ కుల సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా రామగిరి ఆది మల్లయ్య, ఉపాధ్యక్షులుగా చుంచు



అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఉప్పులేటి నాగేష్, కోశాధికారిగా తడగొండ కార్తీక్, కార్యదర్శిగా రామగిరి స్వామి, సంయుక్త కార్యదర్శిగా రామగిరి లచ్చయ్య, ప్రచార కార్యదర్శిగా ఉప్పులేటి లక్ష్మణ్, తదితరులతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది, ఈ సందర్భంగా అధ్యక్షులు రామగిరి ఆది మల్లయ్య మాట్లాడుతూ మాదిగ సంక్షేమ సంఘం అభ్యున్నతి కోసం నిస్వార్థంగా కృషి చేస్తానని, తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మాదిగ కుల సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు,

## ఘనంగా మల్లన్న జాతర

కథలాపూర్, జనవరి 4(ప్రజాజ్యోతి):
మండలంలోని తాండ్రియాలలో శ్రీమల్లికార్జున స్వామి జాతర ఉత్సవం ఘనంగా జరిగింది. కోరిన వారి కోర్కెలు తీర్చే కోర మీసాల మల్లికార్జున స్వామి జాతర ఉత్సవంలో కీలక ఘట్టమైన మల్లన్న కల్యాణ వేడుక ఆదివారం ఉదయం అత్యంత ఘనంగా జరిగింది. ఉదయం నుంచే స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లన్న శరణు శరణు అంటూ జయ జయ ధ్వానాలతో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో మర్మోగింది. కన్నుల పండువగా జరిగిన



మల్లన్న కళ్యాణాన్ని కన్నులపండువగా భక్తులు తిలకించారు. శివ శక్తులు శివాలెత్తి పోయారు. ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో సంప్రదాయ బద్ధంగా మల్లన్న కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. మేడలమ్మ, కేతమాంబలను మల్లన్న పెళ్లాడారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలు మల్లన్న కల్యాణం, అగ్గి గుండాలతో జాతర ఉత్సవాలు ప్రతి ఏటా జనవరిలో ఆనవాయితీగా వస్తున్నది. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం స్వామివారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారిని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి జంగ శివాని రంజిత్, ఉప సర్పంచి జనార్దన్ రెడ్డి, ఆచార సంఘం సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మేదరి మహేంద్ర కుల ప్రతినిధులకు సన్మానం

కోరుట్ల,జనవరి 04 ప్రజాజ్యోతి
తెలంగాణ రాష్ట్ర మేదరి మహేంద్ర కులానికి చెందిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు మరియు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారికి కోరుట్ల పట్టణంలోని కావేరి గార్డెన్‌లో ఘనంగా



సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు హాజరయ్యారు.రాష్ట్రవ్యాప్తంగా గెలుపొందిన 10 మంది సర్పంచులు, 50 మంది వార్డు మెంబర్లకు శాలువాలు కప్పి మెమొరెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా మేదరి కులాన్ని ఎస్సీ/ఎస్టీ జాబితాలో చేర్చాలని, వెదురు సబ్సిడీని పునరుద్ధరించాలని సంఘ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

## రెండు బైకులు "డి"కొట్టిన సంఘటనలో గాయాలు.....

ఎల్లారెడ్డిపేట జనవరి 4 (ప్రజా జ్యోతి )
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ సత్య పీరీల దర్గా వద్ద కొండాపూర్ గ్రామానికి చెందిన గంగాధర్ కిరణ్ అతను అతివేగంగా అజాగ్రత్తగా తన ద్విచక్ర వాహనం బండిని ఎదురుగా వచ్చి అతికం దత్తాద్రిగౌడ్ ఇద్దరు పిల్లలతో కలిసి బండిపై వస్తూ ఉండగా వారిని ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో ఎల్లారెడ్డిపేట ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు అతని భార్య అధికం మీనా ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు జరిపి కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు.



## నూర్ భాషా సంఘం ఆధ్వర్యంలో నూతన సర్పంచులకు ఘన సన్మానం

### - దూదేకుల సంఘం భవనంలో నిర్వహించిన సత్కార కార్యక్రమం

కోరుట్ల,జనవరి 04 ప్రజాజ్యోతి
కోరుట్ల నూర్ భాషా సంఘం ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన నూర్ భాషా కుల సర్పంచులను ఘనంగా సన్మానించారు. కోరుట్ల పట్టణంలోని దూదేకుల సంఘం స్వంత భవనంలో ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్న మెట్పల్లి గ్రామ సర్పంచ్ ఎండి రహీం, దూలూరు గ్రామ సర్పంచ్ ఎండి అజీమ్, నమిలికొండ గ్రామ సర్పంచ్ ఎండి షాబుద్దీన్‌లను సంఘం ప్రతినిధులు శాలువాలు కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా నూర్ భాషా సంఘం అధ్యక్షులు రాజ్ మహమ్మద్, ఉపాధ్యక్షులు మౌలానా, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ ఉస్మాన్, క్యాషియర్ యాసీన్ లు మాట్లాడుతూ నూర్ భాషా కులానికి చెందిన వారు ప్రజాప్రతినిధులుగా ఎదగడం గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ సమాజాభివృద్ధికి మరింతగా కృషి చేయాలని సూచించారు.అలాగే నూతనంగా ఎన్నికైన సర్పంచులు మాట్లాడుతూ తమ విజయం వ్యక్తిగత ఘనత కాదని, గ్రామ ప్రజలు కుటుంబ సభ్యుల్లా కలిసి మద్దతుగా నిలిచిన ఫలితమేనని తెలిపారు. కుల, మత భేదాలు లేకుండా గ్రామ



అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.దూదేకుల కుల అభివృద్ధికి, ముఖ్యంగా పిల్లల చదువుల అభివృద్ధికి తమ వంతు సహాయం ఎల్లవేళలా ఉంటుందని సర్పంచులు హామీ ఇచ్చారు. తమను గుర్తించి సన్మానించిన కోరుట్ల దూదేకుల సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దూదేకుల సంఘం కార్యవర్గ సభ్యులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే భారీ జరిమానాలు

### - కమీషనర్ రవీందర్ హెచ్చరిక

కోరుట్ల,జనవరి 04 ప్రజాజ్యోతి
కోరుట్ల మున్సిపల్ కమీషనర్ రవీందర్ ఆదేశాల మేరకు పట్టణంలోని కిరాణా దుకాణాలు, టిఫిన్ సెంటర్లు, చికెన్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగిస్తున్న దుకాణదారుల నుంచి నిషేధిత ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకుని మొత్తం రూ.5,000/- జరిమానాలు విధించారు.బట్ట సంచుల వినియోగంపై అవగాహన తనిఖీల సందర్భంగా వ్యాపారులకు బట్ట సంచులు వినియోగించాల్సిన అవసరంపై మున్సిపల్ అధికారులు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి వ్యాపారి బాధ్యత వహించాలని సూచించారు.
ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేయని దుకాణదారులకు వెంటనే లైసెన్సులు రెన్యువల్ చేయించి రూ.4,128/- ఫీజు వసూలు చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ రవీందర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో నిషేధించాల్సిందేనని, లేనిపక్షంలో భారీ జరిమానాలతో పాటు దుకాణాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే లైసెన్స్ తీసుకోవాలని స్పష్టం చేశారు.చెత్త



వేరు చేసి అందించాలి వ్యాపార కార్యకలాపాల ద్వారా వెలువడే చెత్తను తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. అలా చేయని వారిపై ఎస్డబ్ల్యూఎం-2019 చట్టం ప్రకారం జరిమానా విధిస్తామని తెలిపారు. ఈ తనిఖీలలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్, అశోక్,లు రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, జవాన్లు రమేష్, రాజేష్, చంద్రప్రకాష్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.†

## కాంగ్రెస్ పార్టీ జెండా మోసినోల్లకే పార్టీ టిక్కెట్

-కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల హక్కుల కోసం ఈ త్యాగానికైనా సిద్ధం.
-మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి.

జగిత్యాల టౌన్, జనవరి 04,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణం లోని ఇందిరా భవన్ లో



జగిత్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, డీ సీ సీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, ప్రత్యేక ఆహ్వానితులు వెంకట స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశంలో జీవన్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కార్యకర్తలే రథ సారథులు.1987 నుండి 2019 మినహా జగిత్యాల మున్సిపల్ పై కాంగ్రెస్ జెండావేగురవేసినం కాంగ్రెస్ పార్టీ జగిత్యాల పట్టణంలో ఆధిపత్యం కొనసాగుతోంది.బీ ఆర్ ఎస్ పాలనలో ఐదేళ్ల మున్సిపల్ పాలనలో 16 మంది కమిషనర్లు మార్చిన బీ ఆర్ ఎస్ ఘనత. ఏసీబీ



దాడులు, విజిలెన్స్ తనిఖీలు ఎనిమిది మంది అధికారులు జైలు పాలయ్యారు. బీ ఆర్ ఎస్ పాలనకు అద్దం పట్టింది. కాంగ్రెస్ పార్టీ పాలనలో ఆదర్శంగా నిలిచింది.నిత్యం త్రాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీది.వై ఎస్ పాలనలో జగిత్యాలలో కేవలం 200 కే ఇంటింటికి నల్ల కనెక్షన్ ఇచ్చినాము.ఉమ్మడి రాష్ట్రంలో అంగడి చిట్టి లేని ఏకైక మున్సిపాలిటీ జగిత్యాల మున్సిపాలిటీ.వేలాదిమంది నిరుపేదలు ఆర్థిక భారం లేకుండా అంగడి చిట్టి రద్దు చేసినం.ఒక్కో చిరు వ్యాపారులకు ఒక్కొక్కరికి ఏడాదికి 10000 చొప్పున ఇరవై ఏళ్లుగా 2 లక్షల మేర ఆదా చేసినం.పాత బస్టాండ్, అంగడి బజార్,టౌన్ హాల్ గదులు నిర్మించి, ఏటా రెండు కోట్ల ఆదాయం సమకూర్చినం.దళితులకు సామూహిక భవనాల కోసం ఆత్మ గౌరవం నిలబెట్టేలా స్థలాలు కేటాయించినం.దగ్గులమ్మ గుడి ప్రత్యేక స్థలం కేటాయించి, అభివృద్ధికి తోడ్పడినం.గంగపుత్రుల కోసం కొత్త బస్టాండ్ వద్ద చేపల విక్రయ కేంద్రం ఏర్పాటు చేసినం. అన్నపూర్ణ చౌరస్తాలో కూడా చేపల విక్రయ కేంద్రం ఏర్పాటు చేసినం. బస్తీ దవాఖానాలు 20 ఏళ్ల క్రితం గాంధీ నగర్, ఖిల్లా గడ్డ, మిషన్ కాంపౌండ్ వద్ద అర్బన్ దవాఖాన ఏర్పాటు చేసినం.కటిక సోదరులకు చింతకుంట వద్ద స్లాటర్ హౌస్ ఏర్పాటు చేసినం. బీఆర్ ఎస్ పాలనలో పదేళ్లు నిద్ర పోయి.జేబు నింపుకున్నారు అభివృద్ధి అంటే నాయకుల జేబులు నింపేందుకు కాదు జగిత్యాల మున్సిపాలిటీపై గౌరీ శంకర్ కు మున్సిపల్ పవర్ ఆఫ్ అట్టర్నీ రాసి ఇచ్చారా అని అన్నారు.

## ప్రత్యేక కథనం

### పెరుగుతున్న ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం


### ప్రభుత్వ మద్దతుతో ఆసక్తి చూపుతున్న రైతులు

### అంతర పంటల సాగుకు అనుకూలం

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి – 04 (ప్రజాజ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెరుగుతున్నది. ప్రభుత్వ మద్దతుతో పంట వేసేందుకు రైతాంగం ఆసక్తి చూపుతున్నది. అంతర పంటల సాగుకు ఎంతో అనుకూలంగా ఉంటుంది. మొక్కల సక్రమ నిర్వహణతో ముప్పై ఐదుపాటు ఆదాయం పొందే అవకాశం ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రకృతి విపత్తులు, వన్యప్రాణుల ఇబ్బందులు లేకపోవడం రైతులకు కలిసి వస్తుంది. నాలుగో ఏడాది నుంచి ప్రతి నెలా పంట దిగుబడి.. రాబడి చేతికి అందుతుంది. అత్యధిక దిగుబడిని ఇచ్చే నూనె గింజల పంటలో ఆయిల్ పామ్ పంట కూడా ఒకటి. దేశంలో వంటలో ఉపయోగించే నూనెలో పామ్ ఆయిల్ వినియోగం ఎక్కువగానే ఉంటుంది. ఇంతగా డిమాండ్ ఉన్నా మన దేశంలో ఈ పంట సాగు బాగా తక్కువ స్థాయిలో ఉంది. దీంతో మలేషియా, ఇండోనేషియా ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాము. దేశం ముడి చమురు (పెట్రోల్, డీజిల్) తర్వాత ఎక్కువగా పామ్ ఆయిల్ (ఆయిల్ పామ్ చెట్ల నుంచి వచ్చిన గెలలతో తీసిన ఆయిల్)ని దిగుమతి చేసుకుంటుంది.

ఏ కాలమైనా ఇబ్బందులు లేవు..

ఇంత డిమాండ్ ఉన్న పంట కాబట్టే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పంట మీద ఎక్కువగా శ్రద్ధ చూపించి



రైతులకు తోడ్పాటుగా మొక్కలు, డ్రిప్ మీద సబ్సిడీపై అందిస్తున్నాయి. ఆయిల్ పామ్ పంట సాగు నిర్వహణ చాలా సులువు. ఉద్యానవన శాఖా అధికారుల సలహాలు, సూచనలతో సాగు చేస్తే మంచి దిగుబడి, ఆదాయం పొందే అవకాశం ఉంది. మిగితా పంటల సాగు పోలిస్తే కూలీల అవసరం ఎక్కువ ఉండదు. కుటుంబ సభ్యులు సాగు పనులు చేసుకోవచ్చు. చీడ, పీడల, కోతులు, ఇతర అటవీ జంతువుల బెడద ఉండదు. ప్రకృతి విపత్తులు అయిన వర్షాలు, వడగండ్ల వాన, తూఫాన్ ఇలాంటి వాటితో మిగితా అన్ని పంటలకు ఎంతో నష్టం వాటిల్లుతుంది. ఏ కాలమైనా ఆయిల్ పామ్ సాగులో ఇబ్బందులు లేవు. ఎలాంటి ప్రకృతి విపత్తులు అయినా పంటకు నష్టం వాటిల్లదు.

నాలుగు ఏండ్లపాటు సబ్సిడీ..

జిల్లాలో భూములు ఉన్న రైతులు అర్హులు. ఎకరం నుంచి ఎన్ని ఎకరాల్లో అయినా సాగు చేసే వారికి సబ్సిడీ అందుతుంది. ఎస్సీ, ఎస్టీ రైతులకు డ్రిప్ పరికరాలకు 100 శాతం సబ్సిడీ, చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం సబ్సిడీ, ఓసీలకు చెందిన రైతులకు 80 శాతం సబ్సిడీ అందజేయనున్నారు. ఎకరం విస్తీర్ణంలో 50 మొక్కలు నాటుతారు. జిల్లాలోనే ఆయిల్ పామ్ నర్సరీ అందుబాటులో ఉంది. ఒక్కో మొక్క విలువ మార్కెట్లో రూ.213 ఉండగా, రైతులందరికీ 90 శాతం



సబ్సిడీ వర్తింపజేస్తూ కేవలం రూ.20కే అందజేస్తారు. మొక్కలు, డ్రిప్, ఇతర సహాయం అన్ని కలిపి ఎకరానికి ప్రభుత్వం రూ. 52 వేల వరకు సబ్సిడీ నాలుగు ఏండ్లపాటు అందజేస్తుంది. డ్రిప్ సబ్సిడీ 12.5 ఎకరాలకు వస్తుంది.
ఆయిల్ పామ్ సాగు మొదలు పెట్టిన 4వ సంవత్సరం నుంచి దిగుబడి వస్తుంది. 4-6 వ సంవత్సరం వరకు 5 నుంచి 7 టన్నులు దిగుబడి వస్తుంది. 7వ సంవత్సరం నుంచి 10-15 టన్నులు దిగుబడి వస్తుంది. అలా దాదాపు 35 ఏండ్లపాటు ఆదాయం పొందే మార్గం ఉంది. నాలుగో ఏడాది నుంచి పంట దిగుబడి మొదలు అయి.. ప్రతినెలా పంట దిగుబడి.. ఆదాయం నిరంతరం వస్తుంది. అలాగే మొదటి నాలుగు ఏండ్లపాటు అంతర పంటగా కూరగాయలు, పసుపు, పూల మొక్కలు, ఆయిల్ పామ్ ఐదో సంవత్సరం నుంచి కంది, కోకోవా ఇతర పంటలు సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చు.

194 మంది రైతులు.. 500 ఎకరాలు..



జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలోని 194 మంది రైతులు 500 ఎకరాల్లో సాగు చేసేందుకు ముందుకు వచ్చారు. దానికి సంబంధించి డీడీలు సైతం చెల్లించారు. మిగితా రైతులు ఆసక్తి చూపుతున్నారు. జిల్లాలో మొత్తం ఇప్పటిదాకా 2,393 ఎకరాలకు పైగా సాగులో ఉంది.

టన్నుకు రూ.19,700 ధర

బోయినపల్లి, ఇల్లంతకుంట, కోనరావుపేట, గంభీరావుపేట, ముస్తాబాద్, సిరిసిల్ల, వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట, వేములవాడ, తంగళ్లపల్లి మండలాల్లో 62 మంది రైతులు ఆయిల్ పామ్ వేయగా, గత ఆరు నెలల్లో 130 టన్నుల వరకు దిగుబడి వచ్చింది. ఇప్పటిదాకా కోసి, పరిశ్రమకు తరలించారు. ఒక్కో టన్నుకు 19,700 ధర లభించింది. కంపెనీ వారే వచ్చి ఆయిల్ పామ్ ఉత్పత్తులు సేకరిస్తారు. వారం రోజుల్లో రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయి.



జిల్లాకు దగ్గరలోనే ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ..

ఖచ్చితమైన మార్కెటింగ్ ఉన్న పంట, దళారీలు ఉండరు. రైతులు ఆయిల్‌పామ్ పంట సాగు పై దృష్టి సారించి ఆర్థికంగా అభివృద్ధి పొందాలి. అలాగే ఆయిల్ పామ్ ఫాక్టరీ కూడా రాజన్న సిరిసిల్ల జిల్లాకు దగ్గరలోనే ఉన్న సిద్దిపేట జిల్లాలోని నర్మెట్ట గ్రామంలో ఆయిల్ పామ్ కంపెనీ ఉంది. పంట సాగు చేసిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కంపెనీ వారే వచ్చి ఆయిల్ పామ్ గెలలు సేకరిస్తారు.

ఆసక్తి ఉన్న రైతులు వీరిని సంప్రదించాలి

ఆసక్తి ఉన్న రైతులు తమ సమీపంలోని ఉద్యానవన శాఖ అధికారులు వీ గోవర్ధన్, ఉద్యాన అధికారి (సిరిసిల్ల డివిజన్) -89777 14049, సీ హెచ్ లోకేష్, ఉద్యాన అధికారి (వేములవాడ డివిజన్) 89777 14048, వ్యవసాయ విస్తీర్ణ అధికారి లేదా ఆయిల్ పామ్ కంపెనీ సిబ్బందిని సంప్రదించాలి.

ఐదు ఎకరాల్లో వేసిన.

– లకావత్ రాములు, వీర్నపల్లి మండలం

ఆయిల్ పామ్ సాగు గురించి అధికారులు చెబితే ఐదు ఎకరాల్లో వేసిన. సాగులో ఎలాంటి ఇబ్బందులు లేవు. నిర్వహణ సులువు. చీడ పీడల బాధ లేదు. అధికారుల సూచనల మేరకు సాగు చేసాను. మంచి దిగుబడి వచ్చింది.

ప్రతి నెలా ఆదాయం.

– తాట్ల లక్ష్మీనర్సయ్య, ఓబులాపూర్, ఇల్లంతకుంట మండలం

నేను నాలుగు ఎకరాల్లో పంట సాగు చేసాను. యాజమాన్య పద్ధతులు పాటించాను. మూడు కోతల్లో కలిపి మూడువేల కిలోల వరకు వరకు దిగుబడి



వచ్చింది. నాలుగో సంవత్సరం నుంచి ప్రతి నెలా ఆదాయం వస్తుంది.

ప్రభుత్వ సహాయాన్ని వినియోగించుకోవాలి

– గరిమ అగ్రవాల్, ఇంచార్జి కలెక్టర్, రాజన్న సిరిసిల్ల

ఆయిల్ పామ్ సాగుతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుంది. అందరూ వేసే పంటలు కాకుండా దీనిని వేస్తే నాలుగో సంవత్సరం నుంచి 35 ఏండ్లపాటు ఆదాయం వస్తుంది. ప్రభుత్వ సబ్సిడీలు సద్వినియోగం చేసుకొని, యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడి పొందాలి. ఆర్థికంగా లాభం పొందాలి.

## ప్రియుడి ఇంటి ముందు బైఠాయించిన ప్రియురాలు

కొడిమ్యాల,జనవరి 04,(ప్రజాజ్యోతి):
ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు బైఠాయించి ఆందోళన చేపట్టిన ఘటన కొడిమ్యాల మండలంలో నాచుపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది.ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు గత ఎనిమిదేళ్లుగా ప్రేమించుకుంటున్న శృతిలయ మహేష్ ను పెళ్లి చేసుకోమన్నందుకు కులం పేరుతో దూషించాడని దీంతో చేసేదేం లేక అన్ని విధాలుగా వాడుకొని మోసం చేశాడని ప్రియుడు ఇంటి ముందు బైఠాయించి ఆందోళన చేపట్టింది.యువతి శృతిలయ కులం పేరుతో దూషించినందుకు ప్రేమించి మోసం చేసినందుకు ప్రియుడు మహేష్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు శృతిలయ బంధువులు కుటుంబ సభ్యులు.ఈ సందర్భంగా శృతిలయ మాట్లాడుతూ తల్లి గత



నాలుగు సంవత్సరాల క్రితం మృతిచెందగా తండ్రి బ్రతుకు తెరువు నిమిత్తం ఎడారి దేశం వెళ్లాడని.. నన్ను 8 సంవత్సరాలుగా ప్రేమిస్తున్నానని వెంటపడి అన్ని విధాలుగా వాడుకున్నాడని పెళ్లి చేసుకోమంటే కులం పేరుతో దూషించాడని వాపోయింది.పెళ్లి చేసుకోమని పట్టుపట్టేసరికి ఫారిన్ పారిపోదామని అనుకుంటున్నాడని పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి వాడుకున్నాడని ఇప్పుడు కంటికి కనిపించకుండా పోయాడని దీంతో చేసేది ఏమీ లేక మహేష్ ఇంటి ముందు బైఠాయించి ఆందోళన చేపట్టడం జరిగిందని యువతి తెలియజేసింది.

## దుబ్బ రాజన్న జాతర పోస్టర్ ఆవిష్కరణ.

వేములవాడ జనవరి, 4: ప్రజాజ్యోతి.
ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా దుబ్బ రాజన్న జాతర పోస్టర్ ఆవిష్కరణ వేములవాడ రూరల్ మండలం నాగయ్య పల్లి గ్రామంలో కొలువైన శ్రీ దుబ్బ రాజ రాజేశ్వర స్వామి వారి మాఘమాస అమావాస్య జాతర ఈ నెల 17, 18 తేదీల్లో నిర్వహించనున్న సందర్భంగా జాతరకు సంబంధించిన పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఆలయఅభివృద్ధికమిటీ ఆధ్వర్యంలో, ప్రభుత్వ విప్ మరియు వేములవాడఎమ్మెల్యేఆదిశ్రీనివాస్ చేతుల మీదుగా జాతర పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దుబ్బ రాజన్న జాతరభక్తులవిశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తుందని, గ్రామీణ



సంప్రదాయాలు, ఆచారాలకు అద్దం పట్టే ఈ జాతరను భక్తులు అధికసంఖ్యలోపాల్గొనివిజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో. మార్కెట్ కమిటీ చైర్మన్,రొండిరాజు.మార్కెట్ క మిటీ డైరెక్టర్ కనికరపు. రాకేష్, బండి.రజనీకాంత్ రొండి. లక్ష్మణ్, ఆలయ అభివృద్ధికమిటీసభ్యులు, గ్రామపెద్దలు,ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## టెలికాంబోర్డు మెంబర్ శుభకార్యానికి హాజరైన ప్రముఖులు.....

ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి )
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లికి చెందిన టెలికాం బోర్డ్ మెంబర్ పిట్ల శ్రీశైలం లక్ష్మి ఇంట్లో ప్రముఖ రాజకీయ నాయకులు హాజరయ్యారు. శ్రీశైలం మనవడి నామాలంకరణ శుభకార్యానికి బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డ వేణి గోపి, ఎల్లారెడ్డిపేట సర్పంచుల ఫోరం కన్వీనర్ దొమ్మాట నరసయ్య, ముస్తాబాద్ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర రెడ్డి, బుగ్గారెడ్డి ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి ,సర్పంచులు ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి ,కొండా రమేష్ గౌడ్, పడిగల రవీందర్, పాశం దేవా రెడ్డిసరోజన, డాక్టర్ అంజనేయులు గౌడ్, ఉపేందర్ గౌడ్ ,మనోహర్, డాక్టర్ మల్లేశం, సుధాకర్ గౌడ్ హాజరయ్యారు.



## కూసుమంచిలో రూ.2లక్షల
## విలువ చేసే నల్ల బెల్లం, పట్టిక నాటు సారా పట్టివేత



పాలేరు ఆర్.సి జనవరి 4 ప్రజా జ్యోతి పాలేరు నియోజకవర్గ పరిధిలోనికూసుమంచి మండలం కోక్యాతండా వద్ద సుమారు రెండు లక్షల విలువైన నల్ల బెల్లం, పట్టిక, నాటు సారాను, వాటిని రవాణా చేస్తున్న ఆటోను నేలకొండపల్లి ఎక్సైజ్ పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. ఈ సందర్భంగా నాయకన్ గూడెం గ్రామానికి చెందిన చెందిన వంకాయల జనార్దన్, ధనలక్ష్మ, కోక్యాతండా కు చెందిన బానోత్ నరేష్ పై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యం అయినంపూడి

– వీధిలైట్లు ఏర్పాటు చేపించిన సర్పంచ్, వార్డు మెంబర్





సత్తుపల్లి జనవరి04(ప్రజా జ్యోతి) మండల పరిధిలోని కొత్తూరు గ్రామపంచాయతీలో గల సాయి నగర్ కాలనీలో వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుండటంత, 5వ వార్డ్ మెంబర్ మేకా సతీష్ రెడ్డి స్థానిక సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సర్పంచ్ ఆధ్వర్యంలో వీధిలైట్లు ఏర్పాటు చేపించి,ప్రజలకు ఇబ్బంది లేకుండా చూసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఏరి,కోరి అభివృద్ధి కోసం మమ్మల్ని ఎన్నుకొని ఓటు వేశారు కాబట్టి,వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసే బాధ్యత కూడా మా పాలకవర్గానికి ఉందని, ఏ ఇబ్బంది ఉన్న కచ్చితంగా సంప్రదించండి, అభివృద్ధి చేసి చూపిస్తాము. మా పాలకవర్గం మొత్తం సమస్యలు లేని కొత్తూరు గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలని, అభివృద్ధిలో కచ్చితంగా ముందు ఉంచుతామని, ఏకాభిప్రాయంతో ముందుకి నడుస్తామని తెలియజేశారు. ఆయన వెంట కోటేశ్వరరావు, ఏడుకొండలు, బృందావన సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

### సంక్రాంతి సందర్భంగా జూదం
## నిర్వాహకులపై కఠిన చర్యలు: జూలూరుపాడు సీఐ శ్రీ లక్ష్మ





అన్నపురెడ్డిపల్లి, జనవరి 4, ప్రజా జ్యోతి: 2026 సంక్రాంతి పండుగను ప్రజలు శాంతియుతంగా, సురక్షతంగా మరియు ఆనందంగా జరుపుకోవాలని పోలీస్ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా అన్నపురెడ్డిపల్లి మండలం పరిధిలో కోడి పందేలు, పేకాట (కార్డుల జూదం), అక్రమ మద్యం విక్రయాలు వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరగకుండా పూర్తిగా అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సున్నిత ప్రాంతాల్లో నిఘా పెంచినట్లు వెల్లడించారు.కోడి పందేలు, పేకాట చట్టరీత్యా నేరమని, వీటిలో పాల్గొన్న వారితో పాటు ఈ కార్యక్రమాలకు స్థలాలు కల్పించిన వారు, నిర్వహించిన వారు, ప్రోత్సహించిన వారిపై కూడా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. జూదం వంటి అక్రమ కార్యకలాపాలు యువతను తప్పుదారి పట్టించి కుటుంబ వ్యవస్థను దెబ్బతీస్తాయని, ఆర్థిక నష్టాలతో పాటు సామాజిక సమస్యలకు దారితీస్తాయని తెలిపారు. సంక్రాంతి పండుగ సంప్రదాయాలను కాపాడుకుంటూ చట్టాన్ని గౌరవిస్తూ పండుగను జరుపుకోవాలని ప్రజలను కోరారు. తమ పరిసర ప్రాంతాల్లో ఎక్కడైనా కోడి పందేలు లేదా జూదం జరుగుతున్నట్లు గమనించినట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 / 112 కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు.

## రాబోయే ఎన్నికల్లో ఆర్ఎల్డి సత్తా చాటుతుంది

– కొత్తగూడెంలో ఆర్ఎల్డి బైక్ ర్యాలీ – ఆర్ఎల్డి భద్రాద్రి జిల్లా విస్తృత స్థాయి సమావేశం
– పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు కపిలవాయి దిలీప్ కుమార్
– జిల్లా అధ్యక్షులు కట్ట సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం





కొత్తగూడెం, జనవరి 4 (ప్రజాజ్యోతి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్.ఎల్.డి విస్తృత స్థాయి సమావేశాన్ని కొత్తగూడెంలోని పి ఆర్ ఫంక్షన్ హాల్లో ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ కు జిల్లా అధ్యక్షులు కట్ట సతీష్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై కార్యకర్తలు బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్సి, ఎస్టీ, మైనారిటీ నాయకులకు కపిలవాయి దిలీప్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం విలేకరుల సమావేశంలో కపిలవాయి మాట్లాడుతూ..రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలలో ఆర్.ఎల్.డి పోటీ అభ్యర్థుల పోటీ చేస్తారని తెలిపారు. మరి కొద్ది రోజులలో యువతకు రిటైర్డ్ ఆర్మీ అధికారులతో, శిక్షణ ఇచ్చి, లక్ష్యం కోసం లక్ష సైన్యం అనే కార్యక్రమంతో ఆర్ఎల్డి యువతని శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారు చేస్తామన్నారు. రెడ్డిల, రావుల పరిపాలనలో బీసీలకు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అన్యాయం జరిగిందని, రాష్ట్రయ లోక్ దళ్ తో సంపూర్ణ న్యాయం చేకూరుతుందని అన్నారు. ఇప్పుడున్న యువతకు మరిన్ని అవకాశాలు రావాలంటే ఆర్ఎల్డి అధికారాన్ని చేపట్టాలన్నారు. రాబోయే ఎన్నికలలో పోటీకి ముందుకు వచ్చిన అభ్యర్థిలకు ఆర్ఎల్డీ పార్టీ సంపూర్ణ మద్దతుతో ఎన్నికలకు కావాల్సిన మెటీరియల్, ప్రచారం నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బీసి జెఏసి తెలంగాణ చైర్మన్ నారగోని, బీసీ చైర్మన్ ప్రసాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీఆర్ఎల్డీ అధ్యక్షులు కట్టా సతీష్, యాదాద్రి భువనగిరి ఆర్ఎల్డీ అధ్యక్షులు బీరప్ప, ఖమ్మం ఆర్ఎల్డి ఆధ్యకులు జానీ, మహబూబాబాద్ ఆర్ఎల్డీ అధ్యకులు డివై గిరి, టీఆర్ఎల్డీ ప్రధాన కార్యదర్శులు మడకం ప్రసాద్, నరసింహారావు, జి. వెంకటేశ్వర్లు, జి. వెంకటస్వామి, సుధాకర్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం

– ఆర్టీసీ ఉద్యోగులకు కంటి పరీక్షలు





కొత్తగూడెం, జనవరి 4 (ప్రజాజ్యోతి): కొత్తగూడెం ఆర్టీసీ ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిస్పెన్సరీలో ఆర్టీసీ ఉద్యోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్ఎఫ్ డి. వెంకటేశ్వర్లు, ఏఎంవిఐలు రాకేష్, శ్వేత, అశోక్, డాక్టర్లు తిరుమలరావు, శ్రీనివాస్ రెడ్డి,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మ, సూపర్వైజర్ వై నాగేష్, ఎస్ఎం కేఎం రావు, శేషుబాబు, వైఎన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# భారత గడ్డపై సీపీఐ నూరేళ్ల చరిత్ర

– 18న ఖమ్మంలో జరిగే సభను జయప్రదం చేయండి: సీతామహాలక్ష్మ
– శతాబ్ద కాలపు పోరాటాల జ్ఞాపకాలతో శత జయంతి ఉత్సవాలు: సింగు నరసింహారావు





పాలేరు ఆర్.సి.జనవరి04 ప్రజా జ్యోతి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పుట్టి భారత గడ్డపై నూరేళు పూర్తి చేసుకున్న సందర్భంగా.. పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగ్ నరసింహారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. సీతామహాలక్ష్మ నేత్రుత్వంలో సత్తుపల్లి లో ప్రారంభమైన సీపీఐ జిల్లా ప్రచార జాతా ఆదివారం కూసుమంచి మండలానికి చేరింది. ఈ సందర్భంగా కూసుమంచి మండల కార్యదర్శి భూక్య నరసింహ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. అనంతరం సెంటర్ లో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీత మహాలక్ష్మ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ నూరేళ్ల చరిత్రలో అలుపెరగని పోరాటాలు చేసి అను నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. అనేక రాష్ట్రాల్లో సాయుధ పోరాటాలు, దేశ వ్యాప్తంగా సమరశీల పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐకి ఉందన్నారు. కమ్యూనిస్టులపై మతోన్మాద దాడులు పెరిగిపోయాయని, ఈ క్రమంలో ప్రజలు చైతన్యవంతులై ఈ మతోన్మాద ప్రభుత్వానికి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు. అనంతరం ప్రచార జాత మండలంలోని గైగోళ్లపల్లి, లాల్ సింగ్ సింగ్ తండా, సంధ్య తాండ మీదుగా తిరుమలయపాలెం మండలానికి చేరుకుంది. గైగోళ్ళపల్లి లో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగ్నరసింహారావు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లాకు ఒక సుదీర్ఘమైన చరిత్ర ఉందని, గైగోళ్ళపల్లి గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ సంగబత్తుల వెంకటరెడ్డి పేద ప్రజల సమస్యలపై అనేక పోరాటాలు చేసి భూమి లేని నిరుపేదలకు వందల ఎకరాల భూమిని పంచి ఇచ్చిన ఘనత ఉందన్నారు. పోరాటాల ఖిల్లాగా పేరుపొందిన ఖమ్మం గడ్డపై దేశవ్యాప్త భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ద కాలపు పోరాటాల జ్ఞాపకాలతో శత జయంతి ఉత్సవాల ముగింపు సభ జరుగుతుందని, ఈ సభకు వేలాదిగా గ్రామ, గ్రామాన సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కత్రోజు పాండు రంగాచారి, సీపీఐ జిల్లా సమితి సభ్యులు గుండెపొంగు మల్లేష్, మండల కార్యదర్శి భూక్యా నరసింహ, సహాయ కార్యదర్శి జిల్లా లింగయ్య, లాల్ సింగ్ తండా శాఖ కార్యదర్శి భూక్యా శ్రీకాంత్, గిరిజన సమాఖ్య మండల అధ్యక్షులు వీరన్న నాయక్, నాయకులు జిల్లా నాగరాజు, చెరుకుపల్లి మల్సూరు, గుండెపంగు మధు, జిల్లా రంగమ్మ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జర్నలిస్టుల ఐక్యతకు మరింత బలం

– టిడబ్ల్యూజెఎఫ్ (హెచ్– 2843) నగర కమిటీ సమావేశంలో కీలక నిర్ణయాలు
– యూనియన్ కార్యాచరణపై విస్తృత చర్చ – ఏకగ్రీవంగా కొత్త బాధ్యతల ఎంపిక












ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ( టిడబ్ల్యూజేఎఫ్ ) హెచ్ 2843 ఖమ్మం నగర కమిటీ సమావేశం, జిల్లా అధ్యక్షులు టి.సంతోష్ చక్రవర్తి ఆధ్వర్యంలో, స్థానిక బైపాస్ రోడ్ కార్యాలయం లో నిర్వహించబడింది. ఈ సమావేశంలో యూనియన్ కార్యాచరణ, సభ్యుల సమస్యలు,జర్నలిస్టుల హక్కులు,భవిష్యత్ ఉద్యమ కార్యాచరణపై సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. సంస్థను మరింత బలోపేతం చేసే దిశగా పలు కీలక తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. పలు కమిటీలకు ఏకగ్రీవ ఎన్నిక సమావేశానంతరం వివిధ విభాగాలకు సంబంధించిన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా వీడియో గ్రాఫర్ అధ్యక్షులుగా అమరబోయిన ఉపేందర్, ఖమ్మం నగర కమిటీ అధ్యక్షులుగా గంటెల కుమార్, టీబీజేఏ నగర అధ్యక్షునిగా వెంకట్, ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షుడిగా ఆంతోటి శ్రీనివాస్ ను సభ్యులు ఎన్నుకున్నారు.త్వరలో పూర్తిస్థాయి కమిటీల ప్రకటన త్వరలోనే అన్ని విభాగాలకు సంబంధించిన పూర్తిస్థాయి కమిటీలను ప్రకటించనున్నట్లు యూనియన్ నాయకత్వం వెల్లడించింది. కొత్త కమిటీలతో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మరింత దూకుడుగా పనిచేస్తామని స్పష్టం చేశారు.కొత్త నాయకత్వానికి శుభాకాంక్షలు బాధ్యతలు స్వీకరించిన నాయకులకు సభ్యులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టుల సంక్షమం, హక్కుల సాధన కోసం సమిష్టిగా, ఐక్యంగా ముందుకు సాగాలని ఈ సమావేశం పిలుపునిచ్చింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్, టిబిజేఏ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, కాసోజు శ్రీధర్, సుధాగాని కరుణాకర్, కప్పల మధు గౌడ్, కందరపోయిన నాగకృష్ణ, వంగ పుంగమ గౌడ్, కొండల్, వెలుగోటి వెంకట్, కరాటే వేణు, నాయిని స్వాతి, రాంబాబు, తుమ్మలపల్లి శ్రీనివాస్, షేక్ సోందుమియా, మల్లెల శిల్ప,కుంభం రవికుమార్, గౌరవరపు జగదీష్, దుంపటి సందీప్, రమేష్, మందాడపు మనోహర్, సంతోష్, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో మానవత్వం

– దారి తప్పిన వయోవృద్ధుడికి ఆపద్బాంధవుడిగా మారిన డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్
– 75 ఏళ్ల వయోవృద్ధుడికి అప్పనహస్తం తక్షణ స్పందనతో ప్రాణాలు కాపాడిన జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఖమ్మం జిల్లా విధి నిర్వహణలో ఉన్నా మానవత్వాన్ని మరువని వ్యక్తిగా జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. వైరా అయ్యప్ప స్వామి గుడి ప్రాంతంలో దారి తప్పి రెండు మూడు రోజులుగా తిరుగుతున్న సుమారు 75 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధుడిని గమనించి, అతడికి తక్షణ వైద్యం అందించి ప్రాణాపాయం నుంచి కాపాడారు.టీ కొట్టు మహిళ సమాచారరో వెంటనే స్పందన వైరా వెళ్తున్న సమయంలో అక్కడి కిరాణా షాపు నిర్వాహకులు దారి తప్పి తిరుగుతున్న వయోవృద్ధుడి పరిస్థితిని డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. సమాచారం అందగానే ఆలస్యం చేయకుండా వయోవృద్ధుడి వద్దకు స్వయంగా వెళ్లి పరిస్థితిని పరిశీలించారు.ఆ వయోవృద్ధుడు కనీసం మాట్లాడలేని స్థితిలో, తీవ్ర నీరసంతో ఉన్నట్లు గమనించిన డాక్టర్ రాజశేఖర్ గౌడ్, పరిస్థితి విషమంగా ఉందని అర్థం చేసుకుని వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు.108 సిబ్బంది అనూహ్య స్పందన సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది అతి వేగంగా సంఘటన స్థలానికి చేరుకున్నారు.అంబులెన్స్ వచ్చేలోపు, అలాగే అంబులెన్స్‌లో కూడా డాక్టర్ రాజశేఖర్ గౌడ్ స్వయంగా ఫస్ట్ ఎయిడ్ చికిత్స అందించడం విశేషం.గవర్నమెంట్ హాస్పిటల్‌కు తరలింపు వయోవృద్ధుడిని తక్షణమే ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ గౌడ్, గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్ కి ఫోన్ ద్వారా పూర్తి ఆరోగ్య వివరాలు తెలియజేశారు.సూపరింటెండెంట్ అలర్ట్ మెరుగైన వైద్యం డాక్టర్ నరేందర్ గారు వెంటనే స్పందించి ఆస్పత్రి సిబ్బందిని అలర్ట్ చేశారు. వారి టీమ్ డాక్టర్లతో సమన్వయం చేసుకుని వయోవృద్ధుడికి తక్షణం మెరుగైన వైద్యం అందించారు.ప్రస్తుతం ఆ వ్యక్తి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు.పోలీస్ శాఖకు సమాచారరో వివరాల సేకరణ వయోవృద్ధుడు ఎక్కడి నుంచి వచ్చాడు, కుటుంబ సభ్యులు ఎవరు అనే విషయాలపై తెలుసుకునేందుకు పోలీస్ డిపార్ట్మెంట్‌కు సమాచారం ఇచ్చి,ఆస్పత్రి సిబ్బందితో కలిసి వివరాలు సేకరించే ప్రయత్నం కొనసాగిస్తున్నారు.ప్రజల ప్రశంసలు గతంలో కూడా మార్గమధ్యలో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు గాని ,ఆయా సందర్భాల్లో అనారోగ్య కారణాలవల్ల ఇబ్బంది పడుతున్న వారికి గాని , తన వంతుగా సాధ్యమైనంత వరకు సహాయ సహకారాలు అందించేవారు. ఇలా విధి నిర్వహణతో పాటు మానవత్వాన్ని చాటుకున్న డాక్టర్ కేశగాని రాజశేఖర్ గౌడ్ చర్యపై ప్రజలు, వైద్య వర్గాలు ప్రశంసలు కురిపిస్తున్నాయి.ఇలాంటి అధికారులే సమాజానికి ఆదర్శం అంటూ పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## గరుడ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి



సత్తుపల్లి జనవరి04(ప్రజా జ్యోతి) పట్టణంలోని జీవి మాల్ పక్కన ఏర్పాటు చేసిన గరుడ ఫ్యామిలీ రెస్టారెంట్ ను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదివారం ప్రారంభించినారు. ఈ సందర్భంగా యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సత్తుపల్లి రోజురోజుకు అభివృద్ధి చెందుతుందంటే చాలా సంతోషంగా ఉందని, వ్యాపార విషయంలో సత్తుపల్లి ముందు ఉంటుందని,దీని ద్వారా కొంత మేరకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆనందం వ్యక్తం చేశారు. వినియోగదారులకు క్వాలిటీ గల ఆహారం అందించి, మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. అదేవిధంగా స్థానిక క్యాంప్ కార్యాలయం పక్కన ప్రముఖ న్యాయవాది కురిసెట్టి శ్రీధర్ వారి నివాసంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ పూజ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు కొందరు ప్రముఖులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# నాగోబా జాతర ఆదివాసీల ఆధ్యాత్మిక, సాంస్కృతిక గుర్తింపుకు ప్రతీక

### గంగాజలం తెచ్చేందుకు బయలు దేరిన మెస్రం వంశస్తులతో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క బేటీ

ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 4, (ప్రజా జ్యోతి)
ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ నాగోభ మహా పూజల సందర్భంగా గంగాజలం తెచ్చేందుకు కాలినడకన బయలుదేరిన మెస్రం వంశస్తులను కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం రాత్రి జైనూర్ మండలం దబోలి గ్రామంలో బస చేసిన మెస్రం వంశస్తుల పెద్దలతో ఆదివారం ఉదయం ప్రత్యేకంగా బేటీ అయిన సుగుణక్క జాతర ఏర్పాట్లు, కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం








మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమేత విశ్వనాథ్ తో కలిసి కలశం, పూజా సామగ్రికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ, కేస్లాపూర్ నాగోబా జాతర ఆదివాసీల ఆధ్యాత్మిక, సాంస్కృతిక గుర్తింపుకు ప్రతీక అని పేర్కొన్నారు. ఈ నెల 18న అర్ధరాత్రి నాగోబాకు అభిషేకం చేయనున్నట్లు గుర్తు చేస్తూ, ఈ పవిత్ర ఘట్టానికి రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు, ముఖ్యంగా ఆదివాసీ గిరిజనులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న నాగోబా జాతరను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని, శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో పాల్గొని ఆదివాసీ సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటాలని సుగుణక్క కోరారు. నాగోబా దీవెనలతో జిల్లా ప్రజలందరికీ శుభం, శాంతి, సమృద్ధి కలగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఉయిక చందన్ షా, పెందోర్ అర్జున్, రాథోడ్ రాందాస్, తొడసం రాజేందర్, దుర్వ నాగేష్, మెస్రం నాగేష్, వెడ్మ జంగు బాయి, మండలం అధ్యక్షులు షేక్ ము ఖీబ్, ఆత్మ చైర్మన్ రమేష్, నాయకులు మెస్రం అంబాజీ రావ్, అజ్జు లాల, రమేష్, గంగారాం, దత్తు, ఆదివాసీ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గజగజా వణుకుతున్న

# జనం

మొదటిపేజీ తరువాయి..

ఆగ్నేయ దిశ నుండి వీస్తున్నవి.. వీటి ప్రభావంతో రాగల 3 రోజులకు వాతావరణ సూచనలు ఈ కింది విధంగా ఉన్నాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకారం.. ఆదివారం, సోమవారం, మంగళవారం రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. రాబోయే రెండు రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో అక్కడక్కడ కొన్ని ప్రాంతాల్లో పొగమంచు వచ్చే అవకాశం ఉంది.



అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. దిగువ ట్రోపో ఆవరణములో కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, రాయలసీమలో ఈశాన్య, తూర్పు దిశగా గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఈ కింది విధంగా ఉన్నాయి..
అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీలో చలి తీవ్రత పెరిగింది. పొగమంచు దట్టంగా అలుముకుంది. ఉష్ణోగ్రతలు క్రమంగా పడిపోతున్నాయి. మినుములూరు, అరకులో 8 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండగాపాడేరు, చింతపల్లిలో తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం 10 గంటలైనా మంచుతెరలు తొలగడం లేదు. తెలంగాణలోని ఆదిలాబాద్, పటాన్ చెరువు, రామగుండం, నిజామాబాద్, రాజేంద్రనగర్, హనుమకొండ, నల్గొండ, హైదరాబాద్, హయత్ నగర్, భద్రాచలం, దుండిగల్, హకీంపేట్, మహబూబ్ నగర్, ఖమ్మం ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ జిల్లాలలో అక్కడక్కడా శీతల గాలులు వీచే అవకాశం ఉంది. రానున్న రెండు రోజుల్లో చలితీవ్రత కాస్త తగ్గనుంది. సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది.

# సోమనాథ్ ఆత్మగౌరవ పర్వం – సహస్రాబ్ద అఖండ విశ్వాసం (1026-2026)

హైదరాబాద్(ప్రజాజ్యోతి):
సోమనాథ్... ఈ పదం చెవినబడగానే మన హృదయాంతరాళం పులకాంకితమై, మదిలో సగర్వ భావన మెదలుతుంది. ఇది భారతీయాత్మ అనంత స్పందన. ఈ అద్భుత ఆలయం పశ్చిమ భారత తీరంలోని గుజరాత్ రాష్ట్రం ప్రభాస్ పటాన్ అనే ప్రదేశాన్ని పావనం చేస్తోంది. దేశంలోని 12 జ్యోతిర్లింగాల ప్రాశస్త్యాన్ని 'ద్వాదశ జ్యోతిర్లింగ' స్తోత్రం ప్రస్తుతిస్తుంది. "సౌరాష్ట్రే సోమనాథం చ..." అంటూ ఆరంభమయ్యే ఈ స్తోత్రం, తొలి జ్యోతిర్లింగ నెలవుగా సోమనాథ్ నాగరికత, ఆధ్యాత్మిక ప్రాధాన్యాన్ని ప్రతిబింబిస్తుంది. అంతేకాకుండా... ఈ శ్లోకం జ్యోతిర్లింగ మహత్తును ఇలా చాటిచెబుతుంది.
సోమలింగం నరో దృష్ట్వా సర్వపాపైః ప్రముచ్యతే।
లభతే ఫలం మనోవాంఛితం మృతః స్వర్గం సమాశ్రయేత్॥
అంటే– "సోమనాథ్ శివలింగ దర్శన మాత్రాన జీవుడు పాప విముక్తుడై సదాశయాలను నెరవేర్చి, మరణానంతరం స్వర్గ ప్రాప్తినొందుతాడు" అని అర్థం.
కానీ, లక్షలాది భక్తజనం భక్తిప్రపత్తులతో నీరాజనాలు అర్పించిన ఈ సోమనాథ్‌పై దురదృష్టవశాత్తూ విధ్వంసమే ఏకైక ధ్యేయంగా విదేశీ దురాక్రమణదారులు దండయాత్రలు చేశారు.
ఈ నేపథ్యంలో సోమనాథ ఆలయానికి 2026 సంవత్సరం ప్రత్యేకమైనది. ఈ ఐతిహాసిక పుణ్యక్షేత్రంపై తొలి దాడికి ఈ ఏడాదిలో వెయ్యేళ్లు పూర్తవుతున్నాయి. గజనీ మహమ్మద్ 1026 జనవరిలో క్రూర, హింసాత్మక దండయాత్రలో భాగంగా ఈ ఆలయంపై దాడి చేశాడు. ప్రజల భక్తివిశ్వాసాలకు, నాగరికతకు సుసంపన్న ప్రతీక అయిన ఈ ఆలయాన్ని ధ్వంసం చేయజూశాడు.
అయితే, సోమనాథ్‌కు పూర్వ వైభవం దిశగా ఏళ్లపాటు సాగిన అవిరళ కృషి ఫలితంగా వెయ్యేళ్ల తర్వాత కూడా ఈ ఆలయ దివ్య దీప్తి ప్రపంచవ్యాప్తంగా ప్రకాశిస్తోంది. ఇటువంటి ప్రయత్నాల్లో ఒక ఘట్టానికి 2026లో 75 సంవత్సరాలు పూర్తవుతాయి. ఈ మేరకు ఆలయ పునరుద్ధరణ అనంతరం 1951 మే 11వ తేదీన అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ సమక్షాన నిర్వహించిన కార్యక్రమంలో భక్తులకు జ్యోతిర్లింగ భాగ్యం కల్పిస్తూ ఆలయం తలుపులు తెరుచుకున్నాయి.
సోమనాథ్‌పై వెయ్యేళ్ల నాటి తొలి దండయాత్ర, అక్కడి దురాక్రమణదారుల క్రూరత్వం, పుణ్యక్షేత్ర విధ్వంసం వంటి అమానుష ఘట్టాలను వివిధ చారిత్రక గ్రంథాలు సవివరంగా నమోదు చేశాయి. వాటిని చదివే ప్రతి పాఠకుడి గుండె విలవిలలాడుతూ లిప్తపాటు విచలితమవుతుంది. ప్రతి పంక్తిలోనూ బట్టబయలయ్యే హింస, క్రూరత్వం వెయ్యేళ్లు గడిచినా మరపురాని విషాద భారాన్ని మన మనోఫలకంపై మోపుతాయి.
భారత దేశంపైన, ప్రజల మనోధైర్యం మీద అది చూపిన పెను దుష్ప్రభావాన్ని ఒకసారి ఊహించండి. సముద్ర తీరంలోగల సోమనాథ్ ఆలయం అమేయ ఆర్థిక శక్తితో సమాజానికి సాధికారతనిచ్చింది. అన్నింటినీ మించి సోమనాథ్‌కు విశేష ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉంది. నాటి సమాజంలోని సముద్ర వ్యాపారులు, నావికులు సోమనాథ్ వైభవ గాథలను దేశదేశాలకు విస్తృతంగా మోసుకెళ్లారు.
అయినప్పటికీ, తొలి దాడికి సహస్రాబ్ది పూర్తయ్యాక కూడా సోమనాథ్ గాథ విధ్వంస నిర్వచనంగా నిలవకపోవడంపై నిస్సందేహంగా నేనెంతో గర్విస్తున్నాను. ఈ ఆలయం ఈనాడు భరతమాత కోట్లాది బిడ్డల అఖండ ధైర్యానికి నిర్వచనంగా నిలుస్తోంది. ఎన్నడో వెయ్యేళ్ల కిందట 1026లో మొదలైన మధ్యయుగపు అనాగరిక దండయాత్ర, ఇతరులను కూడా సోమనాథ్‌పై పదేపదే దాడులకు 'ప్రేరేపించింది.' దేశ ప్రజలను, సంస్కృతిని దాస్య శృంఖలాల్లో బంధించే ప్రయత్నాలకు నాంది పలికింది. కానీ, ఆలయంపై దాడి జరిగిన ప్రతి సందర్భంలోనూ రక్షణ కుడ్యంలా నిలిచి, ఆత్మార్పణకూ వెరవని వీరపుత్రులు, పుత్రికలు ఎందరో ఉన్నారు. దాడి జరిగిన ప్రతిసారి మనదైన గొప్ప నాగరికతకు వారసులుగా వారు పుంజుకుంటూ తరతరాలుగా ఆలయ పునర్నిర్మాణం, పునరుజ్జీవనానికి పాటుపడుతూనే వచ్చారు. ఇటువంటి మహనీయులలో అహల్యాబాయి హోల్కర్ ప్రముఖులు. సోమ్‌నాథ్‌లో భక్తులు ప్రార్థనలు చేసుకునేలా ఆమె అందించిన అవిరళ కృషి వెలకట్టలేనిది. అటువంటి మహానుభావులు జీవించిన నేలపై నడయాడగలగటం నిజంగా మన అదృష్టం. స్వామి వివేకానంద 1890 దశకంలో సోమనాథ్‌ను సందర్శించినపుడు అనిర్వచనీయ అనుభూతికి లోనయ్యారు. నాటి తన అనుభవాన్ని 1897లో చెన్నై నగరంలో ఓ కార్యక్రమం సందర్భంగా– "దక్షిణ భారతంలోని ప్రాచీన ఆలయాలతోపాటు గుజరాత్‌లోని సోమనాథ్ వంటివి మనకు అపార జ్ఞానప్రదాతలు. ఎన్నో పుస్తకాలు వివరించలేని జాతి చరిత్రపై మనకు మరింత లోతైన అవగాహనను అందిస్తాయి. వంద దాడులను భరించిన గుర్తులతోనే కాకుండా వంద పునరుజ్జీవనం చిహ్నాలతో ఈ ఆలయాలు ఎంత వైభవంగా నిలిచాయో గమనించండి. నిరంతర విధ్వంసం, శిథిలాల నుంచి నిరంతర పునరుజ్జీవనంతో మునుపటి రీతిలో ఎంత శక్తిమంతంగా విలసిల్లుతున్నాయో చూడండి! అదే జాతీయ మనోభావం... జాతీయ జీవన ప్రవంతి. అనుసరిస్తే అది అమేయ యశస్సు వైపు మనల్ని నడిపిస్తుంది. ఆ జీవన ప్రవంతిని వీడితే ఫలితం మరణమే! ఆ మార్గం వదిలిపెడితే ప్రభావం ఆత్మనాశనం, వినాశమే!"
స్వాతంత్ర్యానంతరం సమున్నతమైన ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సోమనాథ ఆలయ పునర్నిర్మాణ పవిత్ర బాధ్యతను స్వీకరించారు. 1947లో దీపావళి వేళ ఆ ప్రాంతంలో ఆయన పర్యటించారు. అక్కడి పరిస్థితులను చూసి చలించిపోయిన సర్దార్ పటేల్.. అక్కడే ఆలయాన్ని పునర్నిర్మిస్తామని ప్రకటించారు. చివరికి 1951 మే 11న సోమనాథ్‌లో భవ్యమైన ఆలయ ద్వారాలు భక్తుల కోసం తెరుచుకున్నాయి. డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఆ వేడుకకు హాజరయ్యారు. ఈ చారిత్రక ఘట్టాన్ని వీక్షించాలని కలలుగన్న యోధుడు సర్దార్ సాహెబ్ ఆ సమయానికి భౌతికంగా ఈ లోకంలో లేరు. కానీ, ఆయన స్వప్నం సాకారమై దేశం ఎదుట సగర్వంగా నిలిచింది. నాటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఈ పరిణామం పట్ల అంతగా ఉత్సాహం చూపలేదు. ఎంతో విశిష్టమైన ఈ కార్యక్రమంలో గౌరవ రాష్ట్రపతి, మంత్రులు పాల్గొనడం ఆయనకు ఇష్టం లేదు. ఈ కార్యక్రమం భారత్‌పై ప్రతికూల ముద్ర వేసిందని నెహ్రూ వ్యాఖ్యానించారు. కానీ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ తన నిర్ణయానికి దృఢంగా కట్టుబడి ఉన్నారు. అనంతర పరిణామాలు చరిత్ర పుటల్లో నిలిచే ఉన్నాయి. సర్దార్ పటేల్‌కు ఎంతో అండగా నిలిచిన కె.ఎం. మున్షీని స్మరించుకోకపోతే సోమనాథ్ గాథ అసంపూర్ణమే అవుతుంది. 'సోమనాథ్: నిత్య క్షేత్రం (సోమనాథ్: ది ష్రైన్ ఎటర్నల్)' గ్రంథంతోపాటు.. సోమనాథ్‌పై ఎన్నో సమాచార రచనలు, విజ్ఞానదాయకమైన రచనలు చేశారు. నిజానికి, మున్షీ తన గ్రంథ శీర్షికలో చెప్పినట్లు.. ఆత్మ నిత్యత్వాన్నీ, ఉన్నత భావాల శాశ్వతత్వాన్నీ బలంగా విశ్వసించే గొప్ప నాగరికత మనది. 'నైనం ఛిందన్తి శస్త్రాణి' అని గీతలో చెప్పినట్టు — అది ధ్వంసం చేయ



శక్యంగాని అజరామరత్వమని మనం బలంగా నమ్ముతాం. మన నాగరికత అజేయ స్ఫూర్తికి సోమనాథ్‌ను మించిన ఉదాహరణ మరొకటి లేదు. ఎన్నో అవరోధాలను, ఆటుపోట్లను ఎదుర్కొని వైభవోపేతంగా నిలిచిన సోమనాథ్ కన్నా మిన్నగా మరేది దీన్ని వివరించగలదు? వందల ఏళ్ల దాడులను, వలసవాద దోపిడీని తట్టుకొని నిలబడి.. నేడు ప్రపంచ వృద్ధిలో అత్యంత ఆశాజనకమైన దేశంగా ఎదిగిన భారత ప్రగతిలోనూ ఇదే స్ఫూర్తి తొణికిసలాడుతోంది. నేడు భారత్ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోందంటే.. మన విలువలు, భారతీయుల దృఢ సంకల్పమే దానికి మూలం. ప్రపంచం ఆశతో, ఆశాభావంతో భారత్‌ను చూస్తోంది. సృజనాత్మకత నిండిన మన యువతపై విశ్వాసంతో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతోంది. మన కళ, సంస్కృతి, సంగీతం, పండుగలు ఇప్పుడు విశ్వవ్యాప్తమవుతున్నాయి. యోగా, ఆయుర్వేదం ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపుతూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తున్నాయి. ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న కొన్ని అత్యంత తీవ్రమైన సవాళ్లకు భారత్ పరిష్కారాలను చూపుతోంది.
అనాది కాలం నుంచి వివిధ వర్గాల ప్రజలను సోమనాథ్ ఏకం చేస్తోంది. శతాబ్దాల కిందటే పూజ్య జైన సన్యాసి కలికాల సర్వజ్ఞ హేమచంద్రాచార్యులు సోమనాథ్‌కు వచ్చారు. అక్కడ ప్రార్థన అనంతరం.. 'భవబీజాంకురజననా రాగాద్యా క్షయముపగతా యస్య' అనే శ్లోకాన్ని ఆయన చెప్పారంటారు. అంటే – "లౌకిక కర్మ బీజాలను నశింపజేసే వాడికీ.. రాగద్వేషాలనూ, సమస్త క్లేశాలను విడిచిపెట్టే వాడికీ వందనాలు" అని అర్థం. నేడు మన మనస్సులోనూ, ఆత్మలోనూ ఒక బలమైన చైతన్యాన్ని రగిలించే అద్భుత శక్తి సోమనాథ్‌కు ఉంది.
1026లో మొదటిసారి దాడి జరిగి వెయ్యేళ్లు గడిచినా.. సోమనాథ్ వద్ద సాగరం నేటికీ అంతే గంభీరంగా గర్జిస్తోంది. సోమనాథ్ తీరాన్ని తాకే అలలు అద్భుతమైన కథను చెబుతున్నాయి. అటుకాలెన్నెదురైనా.. ఆ అలల మాదిరిగానే మళ్లీ సోమనాథ్ అభ్యుదయం తథ్యం.
నాటి దురాక్రమణదారులు నేడు గాలిలో కలిసిన ధూళి కణాలయ్యారు. వారి పేర్లు విధ్వంసానికి పర్యాయపదాలుగా మిగిలాయి. వారంతా చరిత్ర గ్రంథాల్లో పాదసూచికలు మాత్రమే. సోమనాథ్ మాత్రం దిగంతాలకు అతీతంగా దేదీప్యమై వెలుగులు విరజిమ్ముతోంది. 1026 నాటి దాడితో విచ్ఛిన్నమూ చెక్కుచెదరని ఆ అజేయమైన, చిరంతనమైన స్ఫూర్తిని మనకు గుర్తు చేస్తూనే ఉంటుంది. సోమనాథ్ ఒక ఆశా గీతం. ద్వేషం, మతోన్మాదాలకు తాత్కాలికంగా ధ్వంసం చేసే శక్తి ఉండవచ్చు. కానీ సత్యమూ, ధర్మంపై అచంచలమైన విశ్వాసము అపరత్వాన్ని సృజించగల వని సోమనాథ్ చాటుతోంది.
వెయ్యేళ్ల కిందట దాడికి గురై, తర్వాత కూడా నిరంతర దాడులను ఎదుర్కొన్న సోమనాథ ఆలయం మళ్లీ మళ్లీ సగర్వంగా నిలిచినట్లే.. మనం కూడా పరాయి దండయాత్రలకు ముందున్న, వెయ్యేళ్ల కిందటి మన దేశ మహా వైభవాన్ని పునరుద్ధరించుకుని తీరుతాం. శ్రీ సోమనాథ మహాదేవుడి ఆశీస్సులతో, వికసిత భారత నవ సంకల్పంతో మనం ముందుకు సాగుతున్నాం. విశ్వకళ్యాణమే పరమావధిగా.. మన నాగరికతా స్ఫూర్తి దిశానిర్దేశం చేస్తోంది.
జై సోమనాథ్!

# వెనిజులా అధ్యక్షురాలిగా డెల్సీ రోడ్రిగ్జ్

మొదటిపేజీ తరువాయి..

నిర్ధారించడానికి ఈ కేసును కోర్టు పరిశీలిస్తుందని కూడా సుప్రీంకోర్టు తమ ఆదేశాలలో పేర్కొంది. అమెరికా చర్య అంతర్జాతీయ చట్టాన్ని, వెనిజులా సార్వభౌమాధికారాన్ని తీవ్రంగా ఉల్లంఘిస్తోందని వెనిజులా జెండా ముందు నిలబడి రోడ్రిగ్జ్ అన్నారు. వెనిజులా ప్రజలు ఈ చర్యను తిరస్కరించాలని, లాటిన్ అమెరికాలోని అన్ని ప్రభుత్వాలు దీనిని ఖండించాలని ఆమె పిలుపునిచ్చారు. గొప్ప గడ్డమీద ప్రజలు



ఐక్యంగా ఉండాలని ఆమె సూచించారు. ఎందుకంటే వెనెజులాతో ఏమి జరిగిందో ఇతర దేశాలతోనూ అదే జరగవచ్చు అన్నారు. ప్రజల సంకల్పాన్ని నాశనం చేయడానికి, ఇతర దేశాల అధినేతలపై అమెరికా బలప్రయోగం చేసే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. వెనెజులాలో అమెరికా సైనిక చర్యతో రాజకీయ సంక్షోభం తలెత్తింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అయితే తామే కొంతకాలం పాటు వెనెజులా పరిపాలనా బాధ్యతలు చూస్తామని, ఆ తరువాతే అధికార మార్పిడి చేస్తామని ప్రకటించారు. అధ్యక్షుడు నికోలస్ మదురో అరెస్ట్ అయిన తర్వాత, దేశ కమాండ్ కార్యనిర్వాహక ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ అధికారం చేపట్టనున్నారు. అధ్యక్షుడి గైర్హాజరీ విషయంలో వైస్ ప్రెసిడెంట్ బాధ్యతలు చేపట్టాలని వెనెజులా రాజ్యాంగంలో ఇదే నిబంధన పొందుపరిచారు. ఆర్టికల్ 233, ఆర్టికల్ 234 ప్రకారం, అధ్యక్షుడి గైర్హాజరీ తాత్కాలికమైనా లేదా శాశ్వతమైనా, ఉపాధ్యక్షుడే బాధ్యతలు చేపట్టాలి. డెల్సీ రోడ్రిగ్జ్ వెనెజులా ఆర్థిక, చమురు శాఖల మంత్రిగా కొనసాగుతున్నారని తెలిసింది. మదురో, అతని భార్య సిలియా ఫ్లోర్స్ అరెస్ట్ అయిన కొన్ని గంటల తర్వాత, ఆమె తోటి మంత్రులు, సీనియర్ అధికారులతో కలిసి జాతీయ రక్షణ మండలి సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమయంలో డెల్సీ అమెరికా సైనిక చర్యను తీవ్రంగా ఖండించారు. తమ అధ్యక్షుడు మదురోతో పాటు అతని భార్యను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అమెరికా చర్యలను చైనా, రష్యా సహా పలు దేశాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఇతర దేశాల సార్వభౌమాధికారాన్ని అమెరికా ధిక్కరించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. వెనెజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను బంధించిన అమెరికా సైన్యం, న్యూయార్క్ నగరంలోని డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కేంద్రానికి (డీఈఏ) మదురోను తరలించారు. మదురో చేతులకు సంకెళ్లతో ఉన్న దృశ్యాలను అమెరికా విడుదల చేసింది. అందులో మదురోను ఇద్దరు అధికారులు డీఈఏ తరలిస్తున్నట్లుగా ఉంది. అయితే ఈ క్రమంలోనే తనతో ఉన్న ఆ అధికారులకు మదురో మాట్లాడారు. వారికి గుడ్‌నైట్‌తో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు కూడా తెలిపారు. ప్రస్తుతం ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## ఈ పరిస్థితుల్లో వెనిజులాకు వెళ్లవద్దు

వెనిజులాలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా, అక్కడికి అనవసర ప్రయాణాలు చేయవద్దని భారత ప్రభుత్వం శనివారం (3 జనవరి 2026) రాత్రి తన పౌరులకు సూచించింది. వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా అదుపులోకి తీసుకుంది. ఈ సందర్భంగా భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ దేశ పౌరులకు ఈ సలహా జారీ చేసింది. వెనిజులాలో ఉన్న భారతీయులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, తమ కదలికలను పరిమితం చేసుకోవాలని కోరింది. కరాకస్‌లో జరిగిన భారీ అమెరికా దాడుల సమయంలో వెనిజులా అధినేత నికోలస్ మదురోను పట్టుకున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో, "వెనిజులాలో తాజాగా జరిగిన పరిణామాలను దృష్టిలో ఉంచుకుని, భారత పౌరులు అక్కడికి అనవసర ప్రయాణాలను ఖచ్చితంగా వాయిదా వేసుకోవాలి" అని తెలిపింది.

## ప్రపంచంలోనే అతిపెద్ద వరి ఉత్పత్తిదారుగా భారత్

మొదటిపేజీ తరువాయి..

ఉంది. ఇది దేశానికి లభించిన అపూర్వ విజయంగా వ్యవసాయ మంత్రి అభివర్ణించారు. భారత్ ఒకప్పుడు ఆహార కొరత ఉన్న దేశంగా పేరుగాంచిందని, కానీ నేడు అది స్వయం సమృద్ధిగా ఉండటమే కాకుండా ప్రపంచానికి ఆహార ధాన్యాలను కూడా అందిస్తుందని ఆయన అన్నారు. దీంతో భారత్ ప్రపంచానికి అన్నపూర్ణగా మారింది. భారతదేశం ఇప్పుడు పెద్ద మొత్తంలో బియ్యాన్ని ఎగుమతి చేస్తోందని, తగినంత ఆహార ధాన్యాల నిల్వలను కలిగి ఉందని, పూర్తి ఆహార భద్రతను నిర్ధారిస్తుందని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ మంత్రి భారత వ్యవసాయ పరిశోధన మండలి అభివృద్ధి చేసిన 25 పంటలకు సంబంధించిన 184 కొత్త మెరుగైన రకాలను విడుదల చేశారు. ఈ విత్తనాలు అధిక దిగుబడినిచ్చేవి, మెరుగైన నాణ్యత కలిగినవి, వాతావరణానికి అనుగుణంగా ఉంటాయి. రైతులకు వీలైనంత త్వరగా ఈ విత్తనాలు పంపిణీ చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు, తద్వారా వారు నేరుగా ప్రయోజనం పొంది వారి ఆదాయాన్ని పెంచుకోవచ్చు. 1969లో గెజిట్ నోటిఫికేషన్ ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుండి 7,205 పంట రకాలను నోటిఫై చేశామని వ్యవసాయ మంత్రి పేర్కొన్నారు. వీటిలో వరి, గోధుమ, మొక్కజొన్న, జొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు, ఫైబర్ పంటలు ఉన్నాయి. మోడీ ప్రభుత్వ హయాంలో 2014 నుండి 3,236 అధిక దిగుబడినిచ్చే రకాలను ఆమోదించామని, ఇది గత సంవత్సరాలతో పోలిస్తే గణనీయమైన విజయం అని ఆయన పేర్కొన్నారు. కొత్త రకాలు రైతులకు అధిక దిగుబడి, మెరుగైన పంట నాణ్యత, మెరుగైన ఆదాయాన్ని అందిస్తాయి. ఈ విత్తనాలు తెగుళ్లు, వ్యాధులకు ఎక్కువ నిరోధకతను కలిగి ఉంటాయి, క్లిష్ట పరిస్థితుల్లో, పరిమిత నీటితో కూడా మంచి దిగుబడిని ఇవ్వగలవు. కొత్తగా విడుదల చేసిన రకాలను కరువు, నేల లవణీయత, వాతావరణ మార్పు, ఇతర సహజ సవాళ్లను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి చేశారు. ఈ విత్తనాలు సహజ, సేంద్రీయ వ్యవసాయాన్ని కూడా ప్రోత్సహిస్తాయి. తృణధాన్యాల్లో కొత్త 122 రకాలు రైతులకు అందుబాటులోకి రానున్నాయి. వరిలో 60 రకాలు, మొక్కజొన్నలో 50 రకాలు, జొన్నలో నాలుగు రకాలు, సజ్జలు/బజ్రా మిల్లెట్లో ఐదు రకాలు, రాగి, సామలు స్మాల్



మిల్లెట్, వరిగలు (ప్రోసో మిల్లెట్) ఒక్కొక్క రకం రైతులకు అందుబాటులోకి రానుంది.. పప్పుధాన్యాలలో రైతులకు 6 నూతన వెరైటీలు అందుబాటులోకి రానున్నాయి. కందిలో ఒక రకం , పెసరపప్పులో రెండు రకాలు, మినపపప్పులో మూడు రకాలు అందుబాటులోకి రానున్నాయి. నూనెగింజల్లో 13 రకాలు అందుబాటులోకి రానున్నాయి. ఆవాలలో మూడు రకాలు, కుసుమలో నాలుగు రకాలు, నువ్వులు రెండు రకాలు, వేరుశనగ, గోల్ సర్సన్, ఆముదం ఒక్కొక్క రకం రైతులకు అందుబాటులోకి రానున్నాయి. పశుగ్రాస పంటల్లో 11 రకాలు అందుబాటులోకి రానున్నాయి. ఇందులో ఓట్స్ పశుగ్రాస జొన్న రెండు రకాలు, పశుగ్రాస మొక్కజొన్న ఒకరకం, పశుగ్రాస పెర్ల్ మిల్లెట్ 6 రకాలు అందుబాటులోకి రానున్నాయి. చెరకులో 6 కొత్త రకాలు అందుబాటులోకి రానున్నాయి. పత్తిలో 24 కొత్త రకాలు వస్తుండగా వీటిలో 22 బీటీ పత్తి హైబ్రిడ్ రకాలు ఉన్నాయి.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967